APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | గురువారం | 12 - 06- 2025 | సంపుటి : 15 | సంచిక : 306 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



మళ్లీ పెరిగిన పుత్తడి ధరలు

2 లో..



సర్కార్ బడుల్లోనూ కేజీ చదువులు

2 లో..

# కరువును తరిమిన నేత

- తెలంగాణ దాహార్తిని తీర్చిన దార్శనికుడు కేసీఆర్
- ఇరిగేషన్‌పై కెసిఆర్‌కున్న అవగాహన మరెవ్వరికీ లేదు
- తెలంగాణ సాధించిన నేతగా..సస్యశ్యామలం చేసిన నేతగా గుర్తింపు
- చరిత్రలో కెసిఆర్ పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడింది
- కెసిఆర్‌ను దార్శనికతను అర్థం చేసుకోవడం కాంగ్రెస్‌కు అసాధ్యం
- విచారణల పేరుతో రేవంత్ రెడ్డి కెసిఆర్ వెంట్రుక కూడా పీకలేడు
- మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్



**హైదరాబాద్- నీలగిరివార్త :**
కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రం కరువుకు, దాహానికి శాశ్వత పరిష్కారం చూపించారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. కేసీఆర్ బలం, జీవన దృక్కోణాన్ని అర్థం చేసుకోవడానికి జోకర్ కాంగ్రెస్ నాయకులకు జీవితకాలం కూడా చాలదు. అల్ప మనస్తత్వం ఉన్న కాంగ్రెస్ నాయకులు వందజన్మలు ఎత్తినా కూడా కేసీఆర్ సాధించిన విజయాల్లో పదవంతైనా సాధించలేరు అని కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ వెంట్రుకను కూడా పీకలేడని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. కెసిఆర్ కాళేశ్వరం విచారణకు హాజరయిన సందర్భంగా, బీఆర్‌కే భవన్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ అంటే ఒక చరిత్ర.. ఇరిగేషన్ విషయంలో కేసీఆర్‌ను విచారణకు పిలిచారంటే.. హనుమంతుడి ముందు కుప్పిగంతులు లాంటిది. ఇరిగేషన్ మీద కేసీఆర్‌కు ఉన్న అవగాహన బహుషా ఈ దేశంలోని సమకాలీన రాజకీయ నాయకులలో ఎవరికి ఉండదు. చివరకు ధర్మం, న్యాయమే గెలుస్తది. తెలంగాణను సాధించిన నాయకుడిగా, సస్యశ్యామలం చేసిన నాయకుడిగా కేసీఆర్ పేరు చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతది అని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ జీవితం ఒక చరిత్రగా నిలిచిపోతుంది అని కొనియాడారు. గత ప్రభుత్వాలు 60 ఏళ్లలో చేయలేని అనేక కార్యక్రమాలను కేసీఆర్ విజయవంతంగా సాధించారు. ప్రజాస్వామ్య పోరాటంతో, తెలంగాణ ఆర్తితో తెలంగాణ కోసం, కేవలం తెలంగాణ కోసమే కేసీఆర్ పనిచేశారు. ఉద్యమం ద్వారా కోట్లాది మందికి స్వరాష్ట్ర ఆశయాన్ని అందించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని కేటీఆర్ పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి కూలగొట్టడానికి వచ్చాడు తప్ప కట్టడానికి రాలేదు. విధ్వంసకర మైన ఆలోచనలతో పేదల ఇండ్లు కూలగొట్టడం, ప్రాజెక్టులను కూలగొట్టడం.. రాజకీయ వేధింపులు, కక్ష సాధింపులు తప్ప ఈ సన్నాసికి ఏం చేతకాదు అని అర్థమైతుందని ఘాటు విమర్శలు చేశారు. వంద జన్మలు ఎత్తినా రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడికి కేసీఆర్ గొప్పతనం అర్థం కాదు. రేవంత్ రెడ్డి గురువు, ఆయన జేజమ్మతో గొడవ పడి ఇక్కడ నుండి తరిమిన వాడే కేసీఆర్. రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడు ఏం చేసినా, ఆయన ప్రభుత్వం ఏం చేసినా కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేడు. రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం.. కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టేదాకా వెంటాడుతాం అని కేటీఆర్ తేల్చిచెప్పారు. ఈ చిల్లర రాజకీయాలను పట్టించుకోవద్దని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. ఆరు గ్యారెంటీలు, 420 హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే

మిగతా 2వ పేజీలో..

# కేబినేట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం

- వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే నిర్మాణం
- త్వరగా నిర్మించేందుకు కమిషన్ ఏర్పాటు
- వ్యాప్కోస్ సూచన మేరకు స్థల మార్పు
- ప్రాజెక్టుపై అన్ని అంశాలతో కూడిన బుక్ అందచేత
- 50 నిముషాల పాటు కెసిఆర్‌ను విచారించిన కమిషన్
- ఓపెన్ కోర్టు కాకుండా ఇండోర్‌లో విచారణ
- కమిషన్ ముందు సుదీర్ఘంగా వివరణ ఇచ్చిన కెసిఆర్



**హైదరాబాద్- నీలగిరివార్త :**
క్యాబినెట్, ప్రభుత్వ ఆమోదంతోనే కాళేశ్వరం ఆనకట్టల నిర్మాణం జరిగిందని మాజీ కేసీఆర్ జస్టిస్ ఘోష్ కమిషన్ ముందు స్పష్టం చేశారు. వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే స్థల మార్పు చేసి, నిర్మాణం జరిగిందని.. అందుకు అన్ని అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అన్ని అంశాలతో ఉన్న పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. బీఆర్కే భవన్‌లో కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది. ఆయన్ను పీసీ ఘోష్ కమిషన్ సుమారు 50 నిమిషాల పాటు విచారించింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పలు ప్రశ్నలు సంధించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు. విచారణ సందర్భంగా కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ 18 ప్రశ్నలు అడిగింది. ఆనకట్టల నిర్మాణానికి ఎవరు నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించింది. ఈక్రమంలో కాళేశ్వరం రీఇంజినీరింగ్ గురించి కేసీఆర్ వివరించారు. ఆనకట్టల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం ఉందా అని కమిషన్ ప్రశ్నించింది. కాళేశ్వరం కార్పొరేషన్ గురించి కమిషన్

మిగతా 2వ పేజీలో..



2 లో..

## పరిశ్రమలు రాకుండా మోకాలడ్డుతున్న బిఆర్ఎస్

- గద్వాలలో ఇథనాల్ ఫ్యాక్టరీని అడ్డుకోవడం దుర్మార్గం
- అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవు: శ్రీధర్ బాబు



2 లో..

## కాళేశ్వరం నిర్మాణమే బ్లండర్

- దాంతో వరి దిగుబడులు పెరగడం అబద్ధం
- కాళేశ్వరం గొప్పలు చెప్పిన కెసిఆర్ అందుకు బాధ్యులు
- చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శలు

# కాళేశ్వరంపై అసలు విషయాలు బయట పెడతా

- తాను ఉన్నంతవరకు కాంగ్రెస్‌లోకి కెసిఆర్‌ను రానివ్వను
- తెలంగాణకు ప్రథమ శతృవు కెసిఆర్ కుటుంబమే
- తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ప్రధాన అడ్డంకి
- హైదరాబాద్‌కు వచ్చాక మంత్రులకు శాఖల కేటాయింపు
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి



**న్యూఢిల్లీ :**
తాను ఉన్నంత వరకు కాంగ్రెస్‌లోకి మాజీ సీఎం కేసీఆర్ కుటుంబానికి ఎంట్రీ లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రానికి ఆ కుటుంబమే ప్రధాన శత్రువని మండిపడ్డారు. దిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపుపై దిల్లీలో ఎలాంటి చర్చ జరగలేదని సీఎం చెప్పారు. హైదరాబాద్ వచ్చాక అందరితో సంప్రదించి శాఖలు నిర్ణయిస్తామని తెలిపారు. కర్ణాటక కులగణనపై మాత్రమే అధిష్ఠానం వద్ద చర్చలు జరిగాయన్నారు. కాళేశ్వరంపై రెండు రోజుల్లో మీడియా సమావేశం నిర్వహిస్తానని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. కాళేశ్వరం డాక్యుమెంట్లు అన్నింటినీ బయటపెడతానన్నారు. తెలంగాణకు సంబంధించి కేంద్రంలో అన్నింటికీ అడ్డుపడుతోంది కిషన్‌రెడ్డేనని ఆరోపించారు. రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రాజెక్టుకూ ఆయన నిధులు సాధించలేదని విమర్శించారు. కొత్త మంత్రులపై శాఖల కేటాయింపుపై సీఎం స్పష్టత ఇచ్చారు. తన దగ్గర ఉన్న శాఖలను కొత్త మంత్రులకు ఇస్తానని చెప్పారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో కొన్ని నెలల వరకు మంత్రి పదవులు ఇవ్వలేదని, ఇచ్చినప్పటికీ శాఖలను కేటాయించలేద న్నారు. తాను మాత్రం రెండు మూడు రోజులకే శాఖలను కేటాయించినట్లు చెప్పారు. అలాగే కేసీఆర్ కుటుంబంపై సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు కేసీఆర్ కుటుంబ సభ్యులే శత్రువులని, తాను ఉన్నంత వరకు కేసీఆర్ ఫ్యామిలీకి కాంగ్రెస్‌లోకి ఎంట్రీ లేదని స్పష్టం చేశారు. కులగణన సమయంలో కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్, కిషన్ రెడ్డి అందరి

మిగతా 2వ పేజీలో..

## మంగ్లీ బర్త్‌డే పార్టీలో విదేశీ మద్యం, గంజాయి

- రిసార్టులో పార్టీపై
- ఎస్‌వోటి పోలీసుల దాడి గాయని మంగ్లీపై కేసు నమోదు



2 లో..

## మెత్తబడ్డ మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

- పార్టీ బుజ్జగింపులతో అలకకు బైబై!
- నూతన మంత్రులను అభినందిస్తూ సందేశం



2 లో..



# బడిబాటలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**
ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థుల భవిష్యత్ ఉందని, ప్రైవేట్ పాఠశాలలు వద్దని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణ అన్నారు. జైనూర్ మండలంలోని మార్లవాయి గ్రామంలో బుధవారం నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులతో కలిసి పాల్గొన్న సుగుణ విద్యార్థులకు విద్య సామాగ్రితో పాటుగా పండ్లు తిను బండారాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆత్రం సుగుణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన ఉంటుందని స్పష్టం చేశారు. విశాలమైన తరగతి గదులు, మైదానాలు, తెలుగు, ఆంగ్లంలోనూ విద్యాబోధన అందజేయడం జరిగిందనీ అందుకు ప్రత్యక్ష సాక్షి తనే అని మాజీ ఉపాధ్యాయురాలుగా అనుభవాలను గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అన్ని వసతి గృహాలలో విద్యార్థులందరికీ కామన్ డైట్ మెనూను అమలు చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రెసిడెన్షియల్ స్కూళ్లు, కళాశాలలకు వసతి సౌకర్యం, భవన నిర్మాణాలు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారు అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు షేక్ ముఖీద్, మాజీ సర్పంచ్ కనక ప్రతిభ, విద్యార్థుల తల్లిదండ్రులు, నాయకులు మండడి లింగు, కనక గంగారాం, ప్రకాష్, అజ్జు లాల, గోపీచంద్, దౌలత్ రావ్, సిదేశ్వర్, ఉపాధ్యాయులు కనక సోనేరావ్, మండడి సోనేరావ్, ఆడ సెద్మా రావ్, కనక వెంకటేశ్వర్ రావ్, ఆత్రం మాణిక్ రావ్, పటేల్ భగవంత్ రావ్, దేవారి కనక కొద్దు, హైమన్ డార్ఫ్ యూత్ సభ్యులు జుగ్నక్ ధర్మేందర్, విఅకోష్ తదితరులు పాల్గొన్నారు.

# బీమా భద్రతలో సింగరేణి నెంబర్ వన్ - ఎన్.బలరామ్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి:**
హైదరాబాద్ సింగరేణి భవన్ వేదికగా బుధవారం జరిగిన సమావేశంలో విప్లవాత్మకమైన ఒప్పందాలకు కేంద్రం అయింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచనల మేరకు కార్మిక సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా సింగరేణిలో కోటి రూపాయలు ప్రమాద బీమా పథకం అమలు చేస్తున్నప్పటికీ, పంజాబ్ నేషనల్ బ్యాంక్ ద్వారా సింగరేణి సంస్థ బుధవారం నాడు కుదుర్చుకున్న కోటి 25 లక్షల రూపాయల ప్రమాద బీమా పథకం ఒక చారిత్రక ఘట్టమని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. పంజాబ్ నేషనల్ బ్యాంకుతో సింగరేణి కార్మికుల కుటుంబాలకు భద్రత భరోసా కల్పించే విప్లవాత్మకమైన ఒప్పందం సింగరేణి సంస్థ కుదిరించుకుంది. ప్రమాదవశాత్తు కార్మికులు మృతి చెందినప్పుడు కంపెనీ ఇస్తున్న సహాయం కొంత ఉన్నప్పటికీ వారి కుటుంబాలకు మరింత ఆర్థిక భరోసా కల్పించాలన్న ఉద్దేశంతో బ్యాంకులతో మాట్లాడి ఈ తరహా ప్రమాద బీమా పథకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే అమలవుతున్న పథకాల వల్ల కార్మికుల కుటుంబాలకు గట్టి



ఆర్థిక భరోసా లభించిందని అన్నారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారు కూడా మిగిలిన బ్యాంకుల అన్నిటికన్నా ఎక్కువగా కోటి 25 లక్షల రూపాయల బీమా పథకాన్ని అమలు చేయడానికి ముందుకు రావడం, అలాగే సాధారణ మరణం సంభవించిన వారికి 10 లక్షల రూపాయల టర్మ్ ఇన్సూరెన్స్ ను కూడా పంజాబ్ నేషనల్ బ్యాంక్ అమలు చేయడం ఎంతో సంతోషకరమన్నారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ ద్వారా సింగరేణి పొరుగు సేవల ఉద్యోగుల కోసం 40 లక్షల రూపాయల ప్రమాద బీమా ఒప్పందాన్ని కూడా అమలు చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యలను పెద్ద ఎత్తున చేపడుతోందని సోలార్ విద్యుత్తు, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎలక్ట్రిసిటీ తదితర రంగాలలోకి ప్రవేశిస్తుందనీ తెలిపారు. ఈ నేపథ్యంలో బ్యాంకులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ముందుకు పోతుందని పేర్కొన్నారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ సీఈవో అండ్ ఎండీ అశోక్ చంద్ర మాట్లాడుతూ సింగరేణి సంస్థతో తాము కుదుర్చుకున్న ఈ ఒప్పందం ఇతరులకు కూడా ఆదర్శప్రాయమని అన్నారు. ఈ పథకం నేటి నుండి సింగరేణి ఉద్యోగులకు అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ తరహా ఒప్పందాలను ఇతర శాఖలకు కూడా విస్తరించనున్నమని తెలియజేశారు. సింగరేణి వ్యాపార విస్తరణ ప్రాజెక్ట్ లకు తమ తరఫున పూర్తి సహకారం అందిస్తామని, సింగరేణితో కలిసి ముందడుగు వేయడం ఎంతో సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగరేణి సంస్థ తరఫున ఇంకా డైరెక్టర్ ఆపరేషన్ ఎల్.వి సూర్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభాని, జనరల్ మేనేజర్ మార్కెటింగ్ ఎన్.వి.రాజశేఖర్ రావు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ హైదరాబాద్ రీజినల్ చీఫ్ జనరల్ మేనేజర్ సునీల్ కుమార్ చుగ్ ఇంకా ఇతర అధికారులు పాల్గొన్నారు.



2 లో..

## నిద్రవస్థలో తెలంగాణ విద్యా కమిషన్ : పి.బల్మూరి వెంకట్ రావు

- ప్రభుత్వ పాఠశాలల్లో కొరవడిన మౌలిక వసతులు
- కార్పొరేట్ విద్యలో ఫీజుల నియంత్రణలో సర్కారు విఫలం
- విద్యతోను వ్యాపారం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలి

# మెత్తబడ్డ మునుగోడు ఎమ్మెల్యే

**పార్టీ బుజ్జగింపులతో అలకకు బైబై! .. నూతన మంత్రులను అభినందిస్తూ సందేశం**



**ప్రత్యేక ప్రతినిధి - నీలగిరివార్త :** మంత్రి పదవి ఆశించి అలకబూనిన మునుగోడు ఎమ్మెల్యే కోమటరెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్టీ నాయకత్వం వరుస బుజ్జగింపులతో కాస్తా మెత్తపడ్డారు. తెలంగాణ కేబినెట్‌లో నూతనంగా నియమితులైన మంత్రులను హృదయపూర్వకంగా అభినందిస్తు న్నానని ప్రజలకు సేవ చేయడంలో వారికి సంపూర్ణ విజయం చేకూరాలంటూ తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. నాకు రాజకీయాలు అంటే పదవులు గానీ, అధికారాలు గానీ కాదు.ప్రజల పట్ల నా నిబద్ధత, తెలంగాణ పునర్నిర్మాణం పట్ల నా కలలే నాకు ప్రేరణగా నిలిచాయని అదే కారణంగా నేనే తిరిగి కాంగ్రెస్ పార్టీకి వచ్చానని పేర్కొన్నారు. ఈరోజు నేను మంత్రిగా లేకపోయినా, పార్టీని బలపరిచే ప్రయత్నాల్లో, ప్రజల మద్దతుతో ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలు వినడంలో, వారి హక్కుల కోసం పోరాడడంలో, వారి గొంతుకను ప్రభుత్వం వరకు తీసుకెళ్లడంలో నేను ఎప్పటికీ ముందుంటానన్నారు. నా రాజకీయ ప్రయాణం ఇక్కడితో ఆగదని కొన్నిసార్లు,పదవిలేకుండానే ప్రజల మధ్య పనిచేసే అవకాశం ఎంతో శక్తివంతంగా మారుతుందని అదే మార్గాన్ని నేనుఎంచుకున్నానని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

# టెట్ హాల్‌టిక్కెట్లు విడుదల

**హైదరాబాద్ :** తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. జూన్ 18 నుంచి 30వ తేదీ వరకు జరగనున్న ఈ పరీక్షల హాల్‌టికెట్లను పాఠశాల విద్యాశాఖ అధికారులు బుధవారం సాయంత్రం వెబ్‌సైట్‌లో అందుబాటు-లో ఉంచారు. అభ్యర్థులు జర్నల్ నంబర్, పుట్టిన తేదీని ఎంటర్ చేసి హాల్‌టికెట్లు- డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. నిర్ణీత తేదీల్లో ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు సెషన్- 1; మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4.30గంటల వరకు రెండో సెషన్ పరీక్షలు జరుగుతాయి. జూన్ 18, 19, 24 (మొదటి షిఫ్టు), 28, 29, 30 తేదీల్లో పేపర్ -2 పరీక్షలు జరగనుండగా.. జూన్ 20, 23, 24 (రెండో షిఫ్టు), 27 తేదీల్లో పేపర్ -1 పరీక్షలు నిర్వహిస్తారు. ఏప్రిల్ 15 నుంచి 30 తేదీ వరకు -టె-ట్‌కు దరఖాస్తులు ఆహ్వానించగా 1.83లక్షల దరఖాస్తులు వచ్చాయి. పేపర్ 1కు 63,261మంది, పేపర్-2కు 1,20,392మంది దరఖాస్తు చేసుకోగా.. రెండు పేపర్లకు దరఖాస్తు చేసినవారు 15వేల మంది వరకు ఉన్నట్లు- అధికారులు పేర్కొన్నారు.

# అక్రమ మైనింగ్ కేసులో గాలికి ఊరట

**నాంపల్లికోర్టు తీర్పును సస్పెండ్ చేసిన హైకోర్టు.. బెయిల్ మంజూరు**

**హైదరాబాద్ :** ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో నలుగురు దోషులకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. గాలి జనార్దనరెడ్డితో పాటు,ఆయన పీఏ అలీఖాన్, బీవీ శ్రీనివాస్‌రెడ్డి, రాజగోపాల్‌కు బెయిల్ ఇచ్చింది. ఈ నలుగురికి నాంపల్లి సీబీఐ కోర్టు విధించిన ఏడేళ్ల జైలు శిక్షను సస్పెండ్ చేసింది. దేశం విడిచి వెళ్లరాదని, రూ.10 లక్షలు సొంత పూచీకత్తు సమర్పించాలని షరతు విధించింది. పదిహేనేళ్ల పాటు సుదీర్ఘంగా సాగిన ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో మే 6న నాంపల్లి సీబీఐ కోర్టు తీర్పు వెలువరించింది. ప్రధాన నిందితులైన బి.వి.శ్రీనివాసరెడ్డి, గాలి జనార్దనరెడ్డి, వి.డి.రాజగోపాల్, మెఫజ్ అలీఖాన్‌లకు ఒక్కొక్కరికి ఏడేళ్ల జైలు శిక్ష, రూ.20 వేల చొప్పున జరిమానా విధించింది. ప్రభుత్వ ఉద్యోగి అయిన రాజగోపాల్‌కు అదనంగా 4 ఏళ్ల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధించారు. ఈ తీర్పును వీరు మైకోర్టులో సవాల్ చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణ హైకోర్టు తాజా తీర్పుతో వీరికి ఊరట లభించింది. ఓఎంసీ కేసులో నిందితురాలైన ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మి పిటిషన్‌పై విచారణను హైకోర్టు 19వ తేదీకి వాయిదా వేసింది. కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐకి నోటీసులు జారీ చేసింది.

# సర్కార్ బడుల్లోనూ కేజీ చదువులు

**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

**హైదరాబాద్ :** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లోనూ ప్రైవేట్ తరహాలో ఎల్‌కేజి చదువులు అందుబాటులోకి రానున్నాయి. వాటికి దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే క్రమంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం సర్కారు బడుల్లో ఒకటో తరగతి నుంచి చదువుకునే అవకాశం ఉండగా... ప్రైవేట్ పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు నడుస్తున్నాయి. పిల్లలకు మూడేళ్లు నిండగానే తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారు. దానివల్ల ప్రభుత్వ పాఠశాలల్లో ఏటేటా విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని భావిస్తున్న ప్రభుత్వం.. శిశు విద్యను ప్రారంభించాలని నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా 210 పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతులు నిర్వహించాలని ఆదేశాలిచ్చింది. 2025-26 విద్యా సంవత్సరానికి నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతుల్లో విద్యార్థులను చేర్చుకోవాలని డీఈవోలకు సూచించింది. దీంతో ఎంపికచేసిన పలు పాఠశాలల్లో ఈ తరగతులు వెంటనే అమల్లోకి రానున్నాయి. దీంతో తల్లిదండ్రులకు కూడా భరోసా ఏర్పడనుంది.

# మళ్లీ పెరిగిన పుత్తడి ధరలు

**న్యూఢిల్లీ :** వరుసగా మూడు రోజుల పాటు తగ్గుతూ వచ్చిన బంగారం ధరలు బుధవారం తిరిగి భారీగా పెరిగాయి. ప్రస్తుతం అమెరికాలో కొనసాగుతున్న ఆందోళలతో పాటు- ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రపంచ వాణిజ్య పరిస్థితులు బంగారం, వెండి వంటి లోహాల ధరలపై భారీగా ప్రభావితం చేస్తోంది. ఈ నేపథ్యంలో నేడు హైదరాబాద్ లో బంగారం ధరల విషయానికి వస్తే.. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములు రూ. 820 పెరిగి 10 గ్రాములకు ధర రూ. 98,400 వద్ద ట్రేడ్ అవుతుంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.750 పెరిగి 10 గ్రాములకు ధర రూ. 90,200గా, 18 క్యారెట్ల బంగారం (10 గ్రాములు) రూ.610 పెరిగి రూ. 73,190 వద్ద ట్రేడ్ అవుతుంది. ఇది ఇలా ఉండగా బంగారం ధరలు భారీగా పెరిగిన వెండి ధరలలో మాత్రం ఎటువంటి మార్పు లేకపోవడం సంతోషకరమైన విషయం. హైదరాబాద్ లో కేజీ వెండి ధర నిన్నటి ధరలో ఎటు-వంటి తేడా లేకుండా రూ. 1,19,000 వద్ద ట్రేడ్ అవుతోంది.

# గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తేయండి

**హైకోర్టును ఆశ్రయించిన నలుగురు అభ్యర్థులు**

**హైదరాబాద్ :** తెలంగాణలో గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తివేయాలని కోరుతూ హైకోర్టును పలువురు ఆశ్రయించారు. ఈ మేరకు నాలుగు పిటిషన్లు దాఖలయ్యాయి. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షా కేంద్రాల కేటాయింపు, మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని పలువురు అభ్యర్థులు గతంలో హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. గత నెలలోనే ఈ పిటిషన్లపై వాదనలు జరిగాయి. పునర్‌మూల్యాంకనం చేయాలని లేదా మరోసారి మెయిన్స్ నిర్వహించాలని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోరారు. అభ్యర్థులు కేవలం అపోహపడుతున్నారని, నిపుణులతో మెయిన్స్ పత్రాల మూల్యాంకనం చేయించామని టీ-జీపీఎస్సీ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గ్రూప్-1 నియామకాలు ఆలస్యమైతే ఎంపి-కై-న అభ్యర్థులు నష్టపోతారని పేర్కొన్నారు. వాదనలు విన్న న్యాయస్థానం గ్రూప్-1 నియామకాలపై స్టే విధించింది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేయొచ్చని ఆదేశించింది. గ్రూప్-1 నియామకాలపై విధించిన స్టేను ఎత్తివేయాలని కోరుతూ గ్రూప్-1కు ఎంపికైన నలుగురు అభ్యర్థులు ఉన్నత న్యాయస్థానంలో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. బుధవారం విచారణ సందర్భంగా స్టే వెకెట్ పిటిషన్లపై వాదనలు జరిగాయి. కౌంటరు దాఖలు చేయడానికి టీజీపీఎస్సీ, ఇతర న్యాయవాదులు సమయం కోరారు. విచారణను ఆలస్యం చేయొద్దని, దీని వల్ల ఎంపి-కై-న అభ్యర్థులకు ఇబ్బందులు ఉంటాయని హైకోర్టు తెలిపింది. వినిపించిన వాదనలే మళ్లీ వినిపించొద్దని, ఈనెల 30న పూర్తి స్థాయి వాదనలు వింటామని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

# మంత్రుల పనితీరుపై గ్రేడ్ వార్!

- అధిష్ఠానమే ఇచ్చిందన్న సీఎం రేవంత్
- మంత్రుల పని తీరుపై ఇద్దరికి డీ, మరొకరికి సీ-గ్రేడ్
- పార్టీకి ఒనగూరిన లాభ నష్టాలు తదితర అంశాలపై ఏ,బీ,సీ,డీ గ్రేడ్లు?
- రేవంత్‌రెడ్డి గ్రేడింగ్ పై అమాత్యుల ఆగ్రహం?
- ఎమ్మెల్యేల మద్దతు తగ్గుతున్న మీకు అధిష్ఠానం ఎలాంటి గ్రేడింగ్?
- ఇంతకూ మీకు ఏ గ్రేడ్ ఇచ్చిందంటూ సీఎంకు ఎదురు ప్రశ్న!
- సీఎం గ్రేడ్‌ను కూడా బయటపెట్టాలని డిమాండ్!
- మంత్రివర్గ సమావేశంలో మాటల యుద్ధం జరిగిందా?
- ముఖ్యనేత పైన సొంతవర్గం ఎమ్మెల్యేలకే నమ్మకంలేదని బాంబ్ పేల్చారా?
- ధాన్యం కొనుగోళ్లు పక్కన పెట్టి అందాల పోటీలకు నిధుల అవసరమా

**చెన్నూరి అన్వేషి - (ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త) :**

ముఖ్యనేత పైన సొంతవర్గం ఎమ్మెల్యే మంత్రివర్గమే బాంబ్ పేల్చిందని విశ్వసనీయవర్గాల ద్వారా తెల్సింది. ఆయన ఏ నిర్ణయం తీసుకున్నా సంపూర్ణంగా మద్దతు తెలిపేఎ మ్మెల్యేల సంఖ్యా బలం రోజురోజుకు తగ్గిపోతున్నదా? కాంగ్రెస్ పార్టీ అండ లేకుంటే 12 మంది ఎమ్మెల్యేలు కూడా ముఖ్య నాయకుడి చేతిలో ఉండరా? అంటే గాంధీభవన్ వర్గాలు ఔననే అంటున్నాయి. ఇటీవల కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రుల సమావేశం జరిగింది. మంత్రి సీతక్క మినహా మిగిలిన మంత్రివర్గమంతా ఈ సమావేశానికి హాజరైంది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణ ఎజెండాగా అత్యవసర సమావేశం ఏర్పాటు చేసిన సీఎం తీరా అక్కడికి వెళ్లాక అధిష్ఠానం రూపొందించిన నివేదిక అంటూ కొన్ని ప్రతులను మంత్రుల ముందు పెట్టినట్టు విశ్వసనీయంగా తెలిసింది. దీన్ని అధిష్ఠానం ప్రగతి నివేదికగా పేర్కొన్నదని, ఇప్పటి వరకు ఆయా శాఖల్లోమంత్రుల పనితీరు,ప్రజలతో మమేకమైన తీరు,అంతిమంగా వారి వలన పార్టీకి ఒనగూరిన లాభం, జరిగిన నష్టం తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని ఏ,బీ,సీ,డీ గ్రేడ్లు ఇచ్చినట్టు మంత్రులకు సీఎం వివరించినట్టు తెలిసింది. ఉత్తర తెలంగాణకు చెందిన ఒక మంత్రికి, దక్షిణ తెలంగాణకు చెందిన మరో మంత్రికి డీ గ్రేడ్లు,దక్షిణ తెలంగాణ జిల్లాకే చెందిన మరో మంత్రికి సీ గ్రేడ్ వచ్చిందని ఫలితాలను మంత్రుల ముందు పెట్టినట్టు సమాచారం. సీఎంకు కొంత సమీపంగా ఉండే ఇద్దరు మంత్రులకు మినహా మిగిలిన మంత్రి వర్గం అంతా బీ,సీ,డీ గ్రేడ్లలోనే ఉన్నట్టుతెలిసింది. మంత్రుల పనితీరుపై అధిష్ఠానం దృష్టిసారించిందని సీఎం వారికి చెప్పినట్టు తెలిసింది.

**గ్రేడింగ్‌లపై భగ్గుమన్న మంత్రులు?**

గ్రేడింగ్‌లపై మంత్రులు ఒక్కసారిగా భగ్గుమన్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. సీ గ్రేడ్ వచ్చిన దక్షిణ తెలంగాణ జిల్లాకు చెందిన మంత్రిని సీఎంను లక్ష్యంగా చేసుకొని తీవ్రమైన వ్యాఖ్యలు చేసినట్టు తెలిసింది. కాగా, అధిష్ఠానం మంత్రులకు మాత్రమే గ్రేడింగ్ ఇచ్చిందా? మీకు ఇవ్వలేదా అని మంత్రులు నిలదీసినట్టు సమాచారం. రోజు రోజుకు ఎమ్మెల్యేల మద్దతు తగ్గుతున్న మీకు అధిష్ఠానం ఎలాంటి గ్రేడింగ్ ఇచ్చిందని వ్యంగ్యాస్త్రం సంధించినట్టు తెలిసింది. మొదట్లో మీరు ఎటువంటి నిర్ణయం తీసుకున్నా సంపూర్ణంగా మద్దతు ఇచ్చే 19 మంది ఎమ్మెల్యేల సంఖ్య ఇప్పుడు15కు పడిపోయిందని అంటున్నారని, అధిష్ఠానం మీ పనితనం కూడా పరిగణలోకి తీసుకుని ఉంటుంది గదా? మీ రిపోర్టు కూడా ఇక్కడ పెట్టండని గట్టిగా నిలదీసినట్టు సమాచారం. సదరు మంత్రి వ్యాఖ్యలకు మద్దతుగా మిగిలిన మంత్రులు గ్రేడింగ్‌పై గట్టిగానే ప్రశ్నించినట్టు తెలిసింది. ఏ పథకం సక్కగ అమలు చేశామని ప్రజలకు చెప్పుకుంటూ తిరగాలని మంత్రులు ఎదురు తిరిగినట్టు తెలిసింది. మనం ఇచ్చిన ఎన్నికల హామీలో భాగంగా యువత కోసం పథకం తీసుకొస్తే, దాన్ని కనీసం పట్టించుకునే పరిస్థితి లేదని మంత్రి ఒకరు నిలదీసినట్టు తెలిసింది. యువతకు ఉపాధి చూపించకుండా స్థానిక ఎన్నికలకు ఎలా వెళ్లగలమని నిలదీసినట్టు సమాచారం. డీ గ్రేడ్ వచ్చిన మంత్రి సభలోనే కన్నీళ్లు పెట్టినట్టు తెలిసింది. ఈ 17 నెలల కాలం నుంచి తనను సుఖంగా ఉండనియ్యలేదని, ఏదో ఒక ఆరోపణతో తనను పలుచన చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేసినట్టు సమాచారం.

**ధాన్యం కొనుగోళ్లు పక్కన పెట్టి ..**

అరకొర రుణమాఫీ, ఆగిన రైతుభరోసా పెట్టుబడి సాయం, ఎక్కడి ధాన్యం అక్కడే, మళ్లీ ఎరువుల కొరత, విత్తనాల కొరత ఇలా ప్రతి అంశంలోనూ రైతులు మళ్లీ గోస పడుతున్నారు. దీనికి మనమే కారణమనే అభిప్రాయంతో రైతులు ఉన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో జనం వద్దకు పోయి ఏం చెప్పమంటారు? అని సీనియర్ మంత్రి ఒకరు నిలదీసినట్టు తెలిసింది. రైతుభరోసా పథకాన్ని మూడు ఎకరాల వరకు ఇచ్చి పథకాన్ని అర్ధాంతరంగా నిలిపివేశామని, ఈ పథకం కింద యాసంగి సీజన్‌కు రూ. 9,300 కోట్లు ఇవ్వాల్సి ఉండగా రూ. 5 వేల కోట్లు కూడా పంచలేకపోయామని సదరు మంత్రి ఆవేదన వ్యక్తం చేసినట్టు తెలిసింది. రైతుబీమా, విత్తనాలకు సంబంధించి ఆర్థిక శాఖ నుంచి నిధులు విడుదల కాలేదని లెక్కలు చెప్పినట్టు సమాచారం. రైతు పథకాలకు నిధులు ఎందుకు ఇవ్వడం లేదని సీఎంను గట్టిగానే నిలదీసినట్టు తెలిసింది.

**సీఎం ముక్తాయింపు**

మెరుగైన ఫలితాలు సాధించని మంత్రులను ఆయా శాఖల నుంచి తప్పించి వారికి వేరే శాఖలు కేటాయించే అవకాశం ఉన్నదని సీఎం రేవంత్ తేల్చి చెప్పినట్టు తెలిసింది. స్థానిక ఎన్నికల్లో వందకు వంద శాతం ఫలితాలు సాధించిన వారికి శాఖల పునర్వ్యవస్థీ కరణలో ప్రాముఖ్యత ఉంటుందని అధిష్ఠానం చెప్పమన్నట్టు సీఎం ముక్తాయింపు ఇచ్చినట్టు తెలిసింది.

# నిద్రవస్థలో తెలంగాణ విద్యా కమిషన్ : పి.బల్వంత్ రావు

- ప్రభుత్వ పాఠశాలల్లో కొరవడిన మౌలిక వసతులు
- కార్పొరేట్ విద్యలో ఫీజుల నియంత్రణలో సర్కారు విఫలం
- విద్యతోను వ్యాపారం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలి

**బ్యూరో : నీలగిరి వార్త :**



తెలంగాణలో రాష్ట్రంలో విద్యవ్యవస్థలో ప్రీప్రైమరీ విద్య నుండి ఉన్నత విద్య వరకు ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య బోధన, నైపుణ్యమైన శిక్షణ, ఉపాధి కల్పన కోసం అందరికీ జీవితకాల అభ్యాసానాన్ని ప్రోత్సహించి, విద్యలో నూతన సంస్కరణలు తీసుకోరావడానికి తెలంగాణ ప్రభుత్వం కొత్త విద్యా కమిషన్ ఏర్పాటు చేయడం జరిగినది..ఈ నేపథ్యంలో గడిచిన ఏడాది కాలంగా తెలంగాణ రాష్ట్రంలో విద్యను వ్యాపార కేంద్రంగా మార్చుకొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ నిరుపేద విద్యార్థులకు అందని ద్రాక్ష పండు వలె ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యకు క్రమంగా దూరం చేస్తున్న వైనం పై బుధవారం నాడు జై భీమ్ సేన,ఫైట్ ఫర్ రైట్స్ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల వ్యవస్థాపకులు,అధ్యక్షులు పి.బల్వంత్ రావు రేవంత్ రెడ్డి సర్కార్ పై తీవ్రంగా మండిపడ్డారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యా కమీషన్ జాడ ఎక్కడ..?లేదన్ని,అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బడులలో నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య స్పష్టంగా ఏర్పడిందంటూ, ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నట్లుగా మధ్యాహ్న భోజన ప్రక్రియ సక్రమంగా లేదన్ని,ఉచిత యూనిఫాంల కొలతల కొరత పై, విద్యార్థినులకు సరిపడా టాయిలెట్స్ లేకపోవడం పై,విద్యార్థులకు పాఠాలు నేర్పించాల్సిన హెడ్మాస్టర్. టీచర్లు బాల కార్మికులుగా,వెట్టి చేయిస్తూ,మేస్త్రి పనులు చేయిస్తున్నారు..ప్రభుత్వ గాంట్స్,ప్రవేట్ గ్రాంట్స్ దుర్వినియోగం అవుతున్నప్పటికీ,అసాంఘిక కార్యకలాపాలకు లైంగిక వేధింపులకు అడ్డాగా మారుతున్నాయని పత్రికల్లో కథనలు వచ్చిన విద్య కమీషన్ జాడ లేదంటూ..కార్పొరేట్ విద్యా సంస్థలలో బాలల హక్కుల చట్టం 2009 విద్యా హక్కు చట్టం విద్యా సంస్థలో 25%రిజర్వేషన్ బడుగుబలహీన వర్గాలకు,వెనుకబడిన వర్గాల పిల్లలకు 25% రిజర్వేషన్ సీట్లు ఊసేలేదన్ని ఆయన రేవంత్ రెడ్డి సర్కారు పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ విషయాల పై తానే నేరుగా తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ కు ఫిర్యాదు చేసినప్పటికీ విద్యావ్యవస్థలో ఆవగింజంతైన మార్పు కూడా రాకపోవడంతో ఎందుకు రేవంత్ రెడ్డి సర్కార్ విద్య కమిషన్ను ఏర్పాటు చేసిందో తక్షణమే సమాధానం చెప్పాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆయన డిమాండ్ చేశారు. రానున్న విద్య సంవత్సరంలో ప్రభుత్వ విద్యాలయాలలో ఏర్పడిన వసతుల కొరత పై కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలను జారీ చేయాలంటూ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

# కేబినేట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం

మొదటిపేజీ తరువాయి..

ఆరా తీసింది. కొత్త రాష్ట్రంలో నిధులను దృష్టిలో ఉంచుకొని కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు- కేసీఆర్ తెలిపారు. ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు- వివరించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ గురించి కేసీఆర్‌ను కమిషన్ అడిగింది. ఎంత నీరు నిల్వ చేయాలన్నది ఇంజినీర్లు చూసుకుంటారని కేసీఆర్ చెప్పారు. బ్యారేజీల నిర్మాణ స్థలం ఎంపిక, మార్పు సాంకేతికపరమైన అంశమన్నారు. నీటి లభ్యత దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. జీవో నంబర్ 45ను, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ బుక్‌ను కమిషన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కమిషన్‌కు కేసీఆర్ పలు డాక్యుమెంట్లను అందించారు. మొదట దైవసాక్షిగా వాస్తవాలు చెబుతానని కేసీఆర్ చేత ప్రమాణం చేయించిన కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్. మొత్తం 18 ప్రశ్నలను ఘోష్ అడిగారు. రీ ఇంజనీరింగ్, కార్పొరేషన్ ఏర్పాటు-, కేబినెట్ ఆమోదంపై కమిషన్ ప్రశ్నలు వేసింది. రీ ఇంజనీరింగ్ చేయడానికి ప్రధాన కారణాలను కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. ప్రతిదీ కేబినెట్ ఆమోదంతో జరిగిందని కేసీఆర్ వివరణ ఇచ్చారు. కేబినెట్ ఆమోదంతోనే ప్రభుత్వం అన్ని నిర్ణయాలు తీసుకుందన్నారు. స్థల మార్పు నీటి లభ్యత, కాళేశ్వరం నిర్మాణంపై వ్యాప్కోస్ నివేదిక ఇచ్చిందని కమిషన్‌కు చెప్పారు. లైఫ్ లైన్ కాళేశ్వరం పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. అందులో కాళేశ్వరం ఉద్దేశ్యాలను వివరించారు. నిధుల సమీకరణ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని.. బ్యారేజీల్లో నీటి నిలువ అనేది ఇంజనీర్లు తీసుకునే నిర్ణయం తనకు సంబంధం లేదని కేసీఆర్ వెల్లడించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ కోసం మీరేమైనా ఆదేశాలు ఇచ్చారా అని కమిషన్ ప్రశ్నించగా... తాను అలాంటి ఆదేశాలు ఇవ్వలేదని.. బ్యారేజీలు నీటిని ఎత్తిపోయడానికి నిర్మించినవి అని కేసీఆర్ సమాధానమిచ్చారు. ప్రాజెక్ట్ లొకేషన్ మార్పు నిర్ణయం ఎవరిది అంటూ కమిషన్ మరో ప్రశ్న సంధించింది. లొకేషన్ ఎందుకు మార్చాల్సి వచ్చిందో కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. సీడబ్ల్యూసీ తుమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత లేదని చెప్పిందని.. వ్యాప్కోస్ సర్వే చేసి నివేదిక ఇచ్చిందన్నారు. టెక్నికల్ టీమ్ మూడు బ్యారేజీలు నిర్మించాలని చెప్పిందన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్ర అంగీకరించలేదని చెప్పారు. టెక్నికల్ టీమ్ ఇచ్చిన నివేదిక మేరకు లోకేషన్ మార్పు జరిగిందన్నారు. నిర్ణయాలన్నీ కేబినెట్ ఆమోదంతోనే జరిగాయని కేసీఆర్ చెప్పారు. విచారణ ముగిసిన తర్వాత బీఆర్కే భవన్ ముందు కార్యకర్తలకు కెసిఆర్ అభివాదం చేశారు. అనంతరం అక్కడ నుంచి కేసీఆర్ వెళ్లిపోయారు. కాగా.. కాళేశ్వరం విచారణలో భాగంగా బుధవారం సిద్దిపేటలోని ఫాంహౌస్ నుంచి హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌కు కేసీఆర్ చేరుకున్నారు.

విచారణ నిమిత్తం లోపలికి వెళ్లిన కేసీఆర్ తనకు జలుబు ఉందని కమిషన్‌కు చెప్పారు. ఈ క్రమంలో విచారణ విషయంలో కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. కేసీఆర్ ఓపెన్ కోర్టు విచారణను రద్దు చేసింది. కేసీఆర్ అనారోగ్యం కారణంగా బహిరంగ విచారణను రద్దు చేసిన కమిషన్.. ఇండోర్‌లో ముఖాముఖిగా మాజీ సీఎంను విచారించారు. ఇప్పటి వరకు కాళేశ్వరం కమిషన్ 114 మందిని విచారించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.

# పరిశ్రమలు రాకుండా మోకాలడ్డుతున్న బిఆర్ఎస్

- గద్వాలలో ఇథనాల్ ఫ్యాక్టరీని అడ్డుకోవడం దుర్మార్గం
- అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవు: శ్రీధర్ బాబు

**హైదరాబాద్- నీలగిరివార్త :**

తెలంగాణలో పరిశ్రమలు ఏర్పాటు కాకుండా భారాస కుట్రలు చేస్తోందని పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఆరోపించారు. యువతకు ఉపాధి అవకాశాలు దొరక్కుండా చేయాలన్నదే వారి దుర్మార్గపు ఆలోచన అని మండిపడ్డారు. గద్వాలలో ఇథనాల్ కంపెనీని అడ్డుకోవడం వెనక బిఆర్ఎస్ ఉందన్నారు. 2025-26 నాటికి పెట్రోల్‌లో 20శాతం ఇథనాల్ కలపాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. జోగులాంబ గద్వాల్ జిల్లా పెద్ద ధన్వాడలో కేంద్రం నిర్ణయం మేరకే ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటవుతోంది. భూములను పరిశ్రమ యాజమాన్యమే కొనుగోలు చేసింది. నిర్మాణం పూర్తి చేసి ఉత్పత్తి ప్రారంభమైతే యువతకు ఉద్యోగాలు వచ్చి ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. భారాస మాత్రం రాజకీయ ఎజెండాతో ఫ్యాక్టరీ ఏర్పాటును అడ్డుకుంటోంది. గత ఓటమి నుంచి భారాస గుణపాఠం నేర్చుకుని రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని శ్రీధర్‌బాబు అన్నారు. ఇకపోతే ఏడాదిన్నరలో రాష్ట్రానికి రూ. 3లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ప్రైవేటు రంగంలో లక్షన్నర ఉద్యోగాలు కల్పించాం. పరోక్షంగా మరో లక్ష మంది ప్రయోజనం పొందుతున్నారు. పెట్టుబడులన్నీ కార్యరూపం దాలిస్తే తమకు రాజకీయ భవిష్యత్తు ఉండదని భారాస కలవరపడుతోంది. పరిశ్రమల ఏర్పాటు-కు ఆటంకాలు సృష్టిస్తూ భారాస నేతలు రైతులను రెచ్చగొడుతున్నారు. అరాచకం సృష్టించాలని చూస్తే ప్రభుత్వ యంత్రాంగం చూస్తూ ఊరుకోదని మంత్రి శ్రీధర్ బాబు ఘాటుగా హెచ్చరించారు. యువత ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తే వారే తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

# కాళేశ్వరం నిర్మాణమే బ్లండర్

**చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శలు**

**హైదరాబాద్- నీలగిరివార్త :** కాళేశ్వరం పేరుతో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని బీజేపీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం మంచి అయినా, చెడు అయిన బాధ్యుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. ఒకప్పుడు మాజీ సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టుపై గొప్పలు చెప్పుకుని.. ఇప్పుడు తప్పించుకుంటున్నారని విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణలో వరి దాన్యం దిగుబడి పెరగలేదని, ప్రపంచంలో అతి పెద్ద ఇంజనీరింగ్ బ్లండర్ కాళేశ్వరం అని, కాళేశ్వరంలో అవినీతి జరిగినా ప్రాజెక్ట్ కూడా మిగలలేదని ఎద్దేవా చేశారు. తాను బీఆర్ఎస్ పార్టీని వీడేందుకు కాళేశ్వరం కూడా ఓ కారణం అని కొండ విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణలో వరి దాన్యం దిగుబడి పెరగలేదు. కాళేశ్వరం పేరుతో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ డిజైన్ అన్ని విధాలుగా తప్పు. మేడిగడ్డను బ్యారేజ్‌గా కాకుండా.. డ్యాంగా వాడుకోవడం వల్లనే దెబ్బతింది. అప్పుడు కాళేశ్వరంపై గొప్పలు చెప్పుకుని.. ఇప్పుడు కేసీఆర్ తప్పించుకుంటున్నారు.

కాళేశ్వరం ప్రాజెక్ట్ స్వయం ప్రత్యక్షం అయిందా?. గవర్నర్ కేసీఆర్ గారిని కాళేశ్వర్ రావు అని పిలిచారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రతి రైతు ప్రతి ఏడాది 91 వేలు రూపాయలు లబ్ధి పొందుతు న్నారు. బీజేపీ ఎంపీలు వేస్ట్ అని ఆరోపిస్తున్నారు. తెలంగాణను ఆదుకుం టుంది కేంద్రం. నవోదయ స్కూల్స్, టూరిజం నిధులు, పీఎం శ్రీ, పీఎం కుసుమ్ పథకం కింద మిగతా రాష్ట్రాలతో పోల్చుకుంటే.. తెలంగాణకు ఎక్కువ నిధులు వచ్చాయని బీజేపీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. కేబినెట్ అంటే కేసీఆర్.. కేసీఆర్ అంటే కేబినెట్. కమిషన్ అడిగిన దానికి ఈటల రాజేందర్ సమాధానం చెప్పారు. కేసీఆర్ గురించి అడిగి ఉంటే ఈటల చెప్పే వారని అన్నారు. కేసీఆర్ ఆహ్వానం మేరకు కొండ విశ్వేశ్వర్ రెడ్డి 2013లో రాజకీయాల్లోకి వచ్చారు . 2014 సార్వత్రిక ఎన్నికల్లో చేవెళ్ల లోకసభ నియోజకవర్గం నుండి గెలిచారు.

# కరువును తరిమిన నేత

మొదటిపేజీ తరువాయి..

ఉండాలి. రేవంత్ రెడ్డిని ప్రజాక్షేత్రంలో బట్టలిప్పి నిలబెట్టే రోజులు వస్తాయి. రేవంత్ రెడ్డి లాంటి చిల్లర నాయకుడికి కేబినెట్ అంటే అర్థం కాదు.. కేబినెట్ ఎట్ల పని చేస్తదో తెలియదు. రైతుల ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలు ముఖ్యం ఆయనకు. విచారణల పేరిట రేవంత్ రాక్షసానందం పొందుతున్నారు. నిజం నిలకడగా తేలుతుంది. కొన్ని రోజులు కాళేశ్వరం అని, ఫోన్ ట్యాపింగ్ అని, ఈ ఫార్ములా అని డ్రామాలు ఆడుతున్నారు. మంత్రి వర్గ విస్తరణ చేయలేని సీఎం..చివరకు శాఖలు కేటాయించు కోలేని అసమర్థ సీఎం రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణను తెచ్చింది కేసీఆర్ నాయకత్వం.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ పేర్కొన్నారు. కేసీఆర్‌ను కమిషన్ ముందు నుంచో బెడితే నీకు పైశాచిక ఆనందం వస్తుంది కానీ.. ఆయన ఖ్యాతి ఇసుమంత కూడా తగ్గదు అని కేటీఆర్ అన్నారు. ఆయన ఎప్పటికీ తెలంగాణ కోసం ప్రాణాన్ని పణంగా పెట్టిన ధీరుడే.. మీరంతా సూర్యుడిని అరచేత్తో ఆపాలనుకునే మూర్ఖులే! అని మండిపడ్డారు. బ్యాగులు మోసే మీకు భగీరథ ప్రయత్నాలు అర్థం కావడానికి ఎన్ని జన్మలైనా సరిపోవు. తెలంగాణ కన్నీళ్లు తుడిచిన కాళేశ్వరాన్ని అర్థం చేసుకోవడానికి మీ తెలివి సరిపోదు! ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోయే వాస్తవం.. తెలంగాణని తెచ్చింది కేసీఆర్ నాయకత్వం.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం! అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. చివరకు జై కేసీఆర్.. జై తెలంగాణ అని కేటీఆర్ నినదించారు. ఈ సందర్భంగా కెటిఆర్ వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అనేకులు ఉన్నారు.

# కాళేశ్వరంపై అసలు విషయాలు బయట పెడతా

మొదటిపేజీ తరువాయి..

నివాసాలకు ప్రత్యేకంగా వెళ్లి వివరాలు స్వీకరించాలని హైదరాబాద్ కలెక్టర్‌కు ప్రత్యేకంగా సూచించినట్లు- తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, కిషన్ రెడ్డి, హరీష్ రావు సర్వేలో వివరాలు పంచుకోలేదన్నారు. కాళేశ్వరంలో ఏం జరిగింది, కాళేశ్వరంపై తనకు ఉన్న అభిప్రాయాలను రెండు మూడు రోజుల్లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై కూడా ముఖ్యమంత్రి విరుచుకుపడ్డారు. రాష్ట్రానికి అడ్డుపడుతుంది కిషన్ రెడ్డే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు ఒక ప్రాజెక్టు కూడా తీసుకురాలేదని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ముందుకు వస్తే వారితో కలిసి వెళ్లేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డితో సమీక్ష చేసేందుకు రెడీగా ఉన్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఏ రోజైనా తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డి నివేదిక ఇచ్చారా కనీసం తెలంగాణకు ప్రాజెక్టు ఇవ్వాలని డిమాండ్ చేశారా అని ప్రశ్నించారు. కేంద్ర కేబినెట్‌లో తెలంగాణ అంశాలను ఎప్పుడైనా కేంద్ర మంత్రి ప్రస్తావించారా అంటూ నిలదీశారు. నిర్మల సీతారామన్ చెన్నైకు మెట్రో తీసుకువెళ్లారని.. ప్రహ్లాద్ కర్ణాటకకు మెట్రో తీసుకెళ్లారని.. తెలంగాణ నుంచి కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఏమీ తీసుకురాలేదని మండిపడ్డారు. తెలంగాణలో ప్రతీ అభివృద్ధి కార్యక్రమానికి కిషన్ రెడ్డి అడ్డుగా ఉన్నారన్నారు. తెలంగాణ మంత్రివర్గం విస్తరణలో సామాజిక న్యాయం పాటించామని.. 55 శాతం మేరకు ఇప్పటికే పదవులు కేయించామన్నారు. నక్సలిజానికి అంతం ఉండదని.. సామాజిక అసమానతలు ఉన్నంత వరకు నక్సలిజం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# మంగ్లీ బర్త్‌డే పార్టీలో విదేశీ మద్యం, గంజాయి

- రిసార్టులో పార్టీపై ఎస్‌వోటి పోలీసుల దాడి
- గాయని మంగ్లీపై కేసు నమోదు



**రంగారెడ్డి- నీలగిరివార్త :** సింగర్ మంగ్లీ బర్త్‌డే పార్టీలో విదేశీ మద్యం, గంజాయి లభ్యమయ్యాయి. పుట్టినరోజు సందర్భంగా రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఈర్లపల్లి శివారులోని రిసార్టులో స్నేహితులకు మంగళవారం రాత్రి ఆమె పార్టీ ఇచ్చారు. ఈ వేడుకలకు సుమారు 50 మంది వరకు మంగ్లీ కుటుంబ సభ్యులు, స్నేహితులు హాజరయ్యారు. వీరిలో సినీ పరిశ్రమకు చెందిన వారు కూడా ఉన్నట్లు సమాచారం. ఈక్రమంలో రాత్రి 2 గంటల సమయంలో ఎస్‌వోటీ పోలీసులు రిసార్టుపై దాడులు చేశారు. పార్టీకి వచ్చిన వారిలో 48 మందికి గంజాయి పరీక్షలు నిర్వహించగా 9 మందికి పాజిటివ్ వచ్చినట్లు అధికారులు తెలిపారు. దీంతో వారిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ క్రమంలో సింగర్ మంగ్లీపై కేసు నమోదు అయింది. అనుమతి లేకుండా బర్త్‌డే పార్టీ నిర్వహించిన కారణంతో పోలీసులు ఆమెపై కేసు నమోదు చేశారు. మంగ్లీ తన పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం రాత్రి చేవెళ్ల త్రిపుర రిసార్ట్‌లో తన స్నేహితులకు పార్టీ ఇచ్చారు. ఈ పార్టీకి చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు సెలెబ్రిటీలు కూడా వెళ్లారు. దివి, కాసర్ల శ్యామ్, రచ్చ రవి, సింగర్ ఇంద్రావతి పార్టీలో పాల్గొన్నారు. ఈ క్రమంలో పోలీసులు రిసార్ట్‌పై దాడులు నిర్వహించారు. దామోదర్ అనే వ్యక్తి గంజాయి తీసుకుంటూ పట్టుబడ్డాడు. పోలీసులు అతడ్ని అదుపులోకి తీసుకున్నారు. విదేశీ మద్యాన్ని సైతం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనుమతి లేకుండా డీజే ప్లే చేసినందుకు డీజేను సీజ్ చేశారు. అనుమతి లేకుండా బర్త్ డే పార్టీ నిర్వహించినందుకు మంగ్లీపై పోలీసులు కేసు నమోదు చేశారు. మంగ్లీతో పాటు త్రిపుర రిసార్ట్ జీఎం శివరామకృష్ణపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు





# కొట్నపల్లి నల్ల రాయి క్వారీ బాధితులకు న్యాయం చేయాలి

**జిల్లా అధికారులు బాధిత గ్రామాలను సందర్శించాలి.**

**కొట్నపల్లి స్థానిక ఎంపీటీసీ ఎస్ బాలకృష్ణ**



హుకుంపేట నీలగిరి వార్త ప్రతినిధి

అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలంలో కొట్నాపల్లి పంచాయతీ పరిధిలో గల నల్ల రాయి క్వారీ నిలుపుదల చేసి భాధిత గ్రామాల ప్రజలకు అండగా జిల్లా అధికారులు ఉండాలని కూటమి ఎంపీటీసీ ఎస్ బాలకృష్ణ కోరారు. ఈ సందర్భంగా బాలాకృష్ణ మాట్లా డుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా గిరిజనులకు జరిగే అన్యాయాలు, వారికున్న హక్కులకై పనిచేస్తూ ఉంటుందని పేర్కొన్నారు. భాధిత గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం అమాయక గిరిజన ప్రజలకు ఆసరాగా చేసుకొని తప్పు దారిలో అవసరమైన పత్రాలను సృష్టించి క్వారీ తవ్వకాలు నిర్వహించడం, భాదితులను భయభ్రాంతులకు గురి చేసినట్టు స్వయంగా గ్రామస్తులు మీడియా ద్వారా తెలియజేశారు. ఈ మేరకు గ్రామస్తులు జిల్లా అధికారులకు వినతి పత్రాలు కూడా ఎన్నో సార్లు అందించిన ప్రయోజనం లేదని గిరిజన ప్రజలు ఎన్ని ఇబ్బందులు అధికారులకు తెలియజేసిన ప్రయోజనం లేదని ప్రజలకు అండగా వుండాల్సిన అధికారులే గిరిజనేతరుల అయినా క్వారీ యజమానులకు అండగా వున్నారని ఆరోపించారు . జిల్లా అధికారులు భాదితుల గ్రామాలను ఇళ్లను పర్యటించి అమాయక గిరిజన ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని స్థానిక ఎంపీటీసీ ఎస్ బాలక్రిష్ణ వేడుకున్నారు.

# సజ్జలకు మహిళా కమిషన్ నోటీసులు !?



అమరావతి నీలగిరి వార్త ప్రతినిధి

అమరావతి ప్రాంత మహిళలను వేశ్యలుగా పోల్చిన జర్నలిస్ట్ కు మద్దతుగా మాట్లాడటమే కాకుండా, ఆ వ్యాఖ్యలను నిరసిస్తూ ఆందోళన చేపట్టిన మహిళలను రాక్షసులు, పిశాచులు, సంకర తెగ అంటూ దూషించిన సజ్జలకు నోటీసులు పంపిస్తామన్నారు ఏపీ మహిళా కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజ. వ్యక్తిగతంగా కమిషన్ ఎదుట హాజరై సజ్జల వివరణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఏపీ వ్యాప్తంగా సజ్జల వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగుతోంది. ఈ క్రమంలోనే ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళగిరిలోని మహిళా కమిషన్ కార్యాలయంలో రాయపాటి శైలజను కలిశారు రాజధాని ప్రాంత మహిళలు. వైసీపీ నేతలకు మహిళలు అంటే చులకన భావం ఏర్పడిందని, వైసీపీ హయాంలో తమను క్షోభకు గురి చేశారని, ఎన్నికల్లో ఓటమి పాలు కావడంతో కక్షపూరితంగా రాజధాని ప్రాంత మహిళలపై విషం కక్కుతున్నారని వాపోయారు. వైసీపీ 11సీట్లకే పరిమితం కావడానికి రాజధాని ప్రాంత్త మహిళలు కారణమని , అందుకే తమను కించపరిచేలా సజ్జల మాట్లాడారని మహిళా కమిషన్ చైర్మన్ కు కంప్లైంట్ చేశారు. ఈ విషయాన్ని జాతీయ మహిళా కమిషన్ కు కూడా వివరిస్తామని రాయపాటి శైలజ తెలిపారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తులు మహిళల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడటం తగదన్న ఆమె, కమిషన్ ఎదుట హాజరై తన వ్యాఖ్యలపై సజ్జల వివరణ ఇవ్వాల్సి ఉంటుందని తేల్చిచెప్పారు.

# మధ్యాహ్న భోజన పథకం మహిళా కార్మికుల బిల్లులు, వేతనాలు తక్షణమే చెల్లించాలి



చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం (ఎం.డి.ఎం) మహిళా కార్మికులు వేతనాలు, బకాయి బిల్లులు తక్షణమే చెల్లించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గూనూరు వరలక్ష్మి డిమాండ్ చేశారు. నియోజకవర్గ స్థాయి ఎం.డి.ఎం. మహిళా కార్మికులు బుధవారం చోడవరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షురాలు వరలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు సకాలంలో బిల్లులు విడుదల చేయకపోతే విద్యార్థులకు వంట ఎలా చేసి పెట్టాలని ప్రశ్నించారు. స్కూల్ రీ ఓపెనింగ్ రోజుకి కూడా పెండింగు లో ఉన్న బిల్లులు విడుదల చేయకపోతే అప్పులు చేసి పథకాన్ని నిర్వహించలేమని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రతి నెల 20వ తారీకు లోపు బిల్లులు, వేతనాలు ఇచ్చే వారని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి మూడు, నాలుగు నెలలు బిల్లులు రావడం లేదని ఆరోపించారు. అప్పుల ఉబిలో కార్మికులు కూరుకుపోయారని, అరువులు ఇచ్చే దుకాణ దారుల నుండి ఒత్తిడికి గురవుతున్నామని వారు ఆందోళన వ్యక్తం చేశారు. మెనూల్లో మార్పులతో మహిళా కార్మికులపై ఒత్తిడి చేస్తున్న ప్రభుత్వాలకు సకాలంలో బిల్లులు విడుదల చేయాలని కనీస ఆలోచన లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. ప్రభుత్వం తక్షణమే పెండింగ్ వేతనాలు, బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి నాయకులు ఎస్. అమ్మాజీ, బి.ఉమా, కె నాగమణి, ఓ దేవుడమ్మ, ఆర్.బుచ్చి రాజమ్మ, ఎం దేవి, వరలక్ష్మి, రాజులమ్మ, సత్యవతి పాల్గొన్నారు.

# ఏరువాక ప్రారంభించిన ఎమ్మెల్యే రాజు

**కోలాహలంగా మొదలైన ఖరీఫ్ సీజన్**

**లక్ష్మీపురం - బి.ఎన్.రోడ్డుకు ప్రతిపాదనలు**



చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

చోడవరం మండలం లక్ష్మీపురం గ్రామంలో ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఏరువాక కార్యక్రమంను స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు బుధవారం ప్రారంభించారు. రైతన్నలు, మహిళలు వెంటరాగా ముందుగా భూలక్ష్మి కి, పశువులకు శ్రీ సూక్త పూర్వకంగా పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలు జరిపి ఏరు పూసి దుక్కి దున్ని, విత్తనాలు జల్లి 2025-26 ఖరీఫ్ సీజన్ అధికారికంగా ప్రారంభం చేశారు. గ్రామస్తుల వినతుల మేరకు లక్ష్మీపురం హెల్మెట్ స్కూల్ నుండి గొల్లవిల్లి వారు కల్లాల వరకు .ఎన్.రోడ్డు వరకు రహదారి ఏర్పాటు కు ప్రతిపాదనలు తయారు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షుడు, గోవాడ సుగర్స్ మాజీ చైర్మన్ గూనూరు మల్లునాయుడు, జనసేన నేత సిరపురపు రమేష్, టి.డి.పి. మండల పార్టీ అధ్యక్షుడు కనిశెట్టి మత్స్యరాజు, సకురు కోటేశ్వరరావు, చోడవరం వైస్ ఎంపీపీ భూతనాథ్ నానీ కుమార్, పిఎసిఎస్ అధ్యక్షుడు బి. లక్ష్మణరావు, కూటమి నాయకులు, లక్ష్మీపురం గ్రామ నాయకులు మహిళలు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యాభ్యాసం కోసం ప్రాణాలతో చెలగాటం!

**పాఠశాలకు వెళ్లాలంటే 'పడవ పై ఎక్కాల్సిందే!**

**క్షణక్షణం భయం భయం!**

**ప్రమాదం జరిగితే బాధ్యులెవరు..?**





అనంతగిరి నీలగిరి వార్త ప్రతినిధి

గిరిజన చిన్నారులకు విద్యా అందించేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్న అధికారుల నిర్లక్ష్యమో లేక పాలకుల వైఫల్యమో కానీ కొన్ని గ్రామాల్లో గిరిజన చిన్నారులు విద్యాబోధన కోసం ప్రాణాలు పణంగా పెట్టాల్సిన దయనీయ పరిస్థితులు నేడు కనిపిస్తున్నాయి. గిరిజన సంక్షేమమే ధ్యేయం అంటూ ప్రభుత్వం బాకాలు ఊదుతున్న క్షేత్రస్థాయిలో మాత్రం సంక్షేమం కాకడపెట్టి వెతికిన కనిపించడం లేదనేది జగమెరిగిన సత్యం. గిరిజన చిన్నారులు విద్యాభ్యాసం చేసి తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకునేందుకు తమ గ్రామంలో పాఠశాల లేకపోవడంతో జలాశయం ఆవలి వైపు ఉన్న పాఠశాలకు నిత్యం పడవపై ప్రయాణం చేయాల్సిన దుస్థితి కొనసాగుతుంది. పడవ పై ప్రయాణం చేసే సమయంలో ఏమైనా ప్రమాదం జరిగితే బాధ్యులెవరో అంతుచిక్కని దుస్థితి నెలకొంది. అల్లూరి జిల్లా సరిహద్దుల్లో అనకాపల్లి జిల్లాకు సుమారు 25 కిలోమీటర్ల దూరంలో చోటు చేసుకున్న సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. అనకాపల్లి జిల్లాలోని దేవరాపల్లి మండల సమీపానగల రైయివాడ జలసాయం ఆవలి వైపు ఉన్న అనంతగిరి మండలంలో గల గిరిజన గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలలేక విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చెయ్యాలని విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యానికి విజ్ఞప్తి చేస్తున్నా ఫలితం కనిపించలేదు. దీంతో తన చిన్నారుల భవిష్యత్తు తీర్చిదిద్దేందుకు అల్లూరి జిల్లా సరిహద్దు దాటి అనకాపల్లి జిల్లాలో గల పాఠశాలకు 6 కిలోమీటర్ల మేర ప్రయాణం చేయాల్సిన దుస్థితి నెలకొంది. అల్లూరి జిల్లా, అనంతగిరి మండలం గుమ్మ పంచాయతీ కడరేవు, కళ్యాణగుమ్మి, మదసగరువు గ్రామాలు అనంతగిరి మండలంలో కలవు. పినకోట పంచాయతి సాలుబొంగు గ్రామంలో ప్రాథమిక పాఠశాలలేక సుమారు 12 మంది విద్యార్థులు రైవాడ జలాశయం మీదుగా అనకాపల్లి జిల్లా, దేవరాపల్లి మండలం, తామరబ్బ ఎంపీపీ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్నారు. భారీ వర్షాలు కురిసిన పాఠశాలకు వెళ్లే అవకాశం లేదు. రైవాడ జల సాయంపై బోటు ప్రయాణం చేసి తామరబ్బ పాఠశాలకు చేరుకోవలసిన పరిస్థితి నెలకొంది. జలాశయంలో నీరు ఎక్కువగా ఉంటే కొండ చుట్టూ కిలోమీటర్లు ప్రయాణించాల్సిందే. కాలినడకన గుమ్మ పంచాయతీ కళ్యాణ్ గుమ్మి, మదనగరువు గ్రామాల్లో 12 మంది విద్యార్థులు, అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలం చింతలపూడి, బోడుగరువు 7 కిలోమీటర్లు పాఠశాలకు ప్రయాణం చేయాలి, కడరేవు, కొట్టెంగోడ, గొప్పుల పాలెం గిరిజన విద్యార్థులు 21 మంది 12 కిలోమీటర్లు ప్రయాణించి బోడిగరువుకు చేరుకుంటున్నారు. 2024 జూలై నెలలో ఆందోళన చేయగా అనంతగిరి ఎంఈఓ గ్రామాలకు సందర్శించారు. అయినా పాఠశాల ఏర్పాటు నేతలు ఇచ్చిన హామీలు అమలు జరగలేదు. పాఠశాల మంజూరు చేయలేదు. నేరెళ్లపూడి నుండి కళ్యాణ గుమ్మి వరకు రోడ్డు ఉపాధి హామీ పథకం నిధులతో 2024 జూలై ఐదున ఒక కోటి రూపాయలు మెటల్ రోడ్డునిధులు మంజూరు చేశారు. అయితే అటవీశాఖ అనుమతులు ఇవ్వలేదనీ నేటికి రహదారి నిర్మాణం జరగలేదు. వీరభద్రపేట నుండి కొత్తబురుగ సోలుబొంగు వలసలగరువు, వీరభద్రపురం రోడ్డు నిర్మాణం చేయకపోవడంతో కళ్యాణిగుమ్మి గ్రామస్తులు రేషన్ బియ్యం తెచ్చుకోవాలంటే అనకాపల్లి.. విజయనగరం, జిల్లాలు దాటుకొని అల్లూరి జిల్లా డమకు, చెరుకుబిడ్డ మీదిగా గుమ్మ పంచాయతీకి చేరుకొని బియ్యం తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రత్యేక రేషన్ డిపో ఏర్పాటు చేయాలని, రహదారి నిర్మాణం పనులు చేపట్టాలని, గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చెయ్యాలని గిరిజనులు అధికారులను కోరుతున్నారు. ప్రభుత్వం స్పందించకపోతే అల్లూరి జిల్లా కేంద్రం, అనంతగిరి మండల కేంద్రం, పంచాయతీ కేంద్రా లలో ధర్నా, నిరసన, ర్యాలీలు, రాస్తారోకోలు అందోళన ఉదృతం చేస్తున్నామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.గోవిందరావు, గిరిజన సంఘం నాయకులు ఆర్.రాజారావు, ఎస్ రాజారావు, గిరిజన గ్రామస్తులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# తృటిలో తప్పిన ఘోర ప్రమాదం

- **లారస్ బస్సు దగ్ధం**
- **ఫిట్ నెస్ లేని ఫార్మా,బ్రాండిక్స్ బస్సులతో కార్మికుల ప్రాణాలకు భద్రత లేకుండా పోతుంది**





అనకాపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

అనకాపల్లి నుంచి చోడవరం వైపు వెళ్తున్న లారెస్ ఫార్మా కంపెనీ బస్సులో బవులువాడ దగ్గర ఆకస్మికంగా మంటలు చెలరేగి పూర్తిగా కాలిపోయింది. బస్సులో కార్మికులు ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. డ్రైవర్ గమనించి బస్సు నుండి బయటకు వచ్చేయడంతో ఎటు వంటి ప్రాణ నష్టం జరగలేదు. బస్సులో చెలరేగిన మంటలకు పైనున్న ఎలక్ట్రికల్ లైన్స్ సైతం కాలితెగిపోయాయి. ఇలాగే కొద్దిరోజుల క్రితం ఎలమంచిలి వద్ద బ్రాండిక్స్ కంపెనీ బస్సు ప్రమాదానికి గురైంది. కార్మికులు పదుల సంఖ్యలో గాయల పాలయ్యారు. అనకాపల్లి జిల్లా తీర ప్రాంతంలో అచ్యుతాపురం, లంకెలపాలెం, నక్కపల్లి, పరవాడ ప్రాంతాల్లో వందలాది బడా ఫార్మా, కెమికల్, గార్మెంట్ కంపెనీల వేలాది మంది కార్మికులు ఇలాంటి బస్సుల్లోనే నిత్యం విధులకు పరిశ్రమల యాజమాన్యాలు కార్మికులను తరలిస్తున్నాయి. ప్రతి ఏడాది ఇలాంటి ప్రమాదాలు ఫార్మా, బ్రాండిక్స్ కంపెనీల బస్సులలో ఏదో ఒకచోట జరుగుతూనే ఉన్నాయి. అయినప్పటికీ యాజమాన్యాలపై బస్సుల కాంట్రాక్టర్లపై ప్రభుత్వ అధికారులు, పరిశ్రమల అధికారులు, రవాణా శాఖ తగిన చర్యలు తీసుకోవట్లేదు. అందువల్లే ప్రమాదాలు పునరావృతం అవుతున్నాయి. కావున తక్షణమే కార్మికులను తరలించే అన్ని కంపెనీల బస్సులకు ఫిట్నెస్, ఇతర భద్రతాపరమైన చర్యలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతు కూలీసంఘం(ఆంధ్రప్రదేశ్) జిల్లా కమిటీ కార్యదర్శి కోన మోహన్ రావు డిమాండ్ చేశారు.

# అన్న క్యాంటీన్,అసంపూర్తి భవనాలకు పునః శంఖు స్థాపనలు చేసిన ఎమ్మెల్యే రాజు



చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

చోడవరంలో .50 లక్షలు వ్యయంతో నిర్మించనున్న అన్న క్యాంటీన్ నూతన భవనానికి, తహశీల్దారు కార్యలయంలో అసంపూర్తి భవనాలు నిర్మాణానికి డి.ఎం.ఎఫ్ నిధులు రూ. 1.60 లక్షలుతో పునః శంఖు స్థాపన లను ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు చేతుల మీదుగా బుధవారం చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయలకు అతీతంగా ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించేందుకు అన్ని చ ర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో అన్న క్యాంటీన్ ఇన్ఛార్జ్ నరసింహా రెడ్డి, తహశీల్దారు పి. రామారావు, ఎం.పి. డి.ఓ పి. ఆంజనేయులు, ఈ.ఓ. నారాయణరావు, గోవాడ సుగర్స్ మాజీ చైర్మన్ గూనూరు మల్లు నాయుడు, జనసేనాని సిరిపురపు రమేష్, టి.డి.పి. మండల అధ్యక్షుడు కనిశెట్టి మత్స్యరాజు, సకురు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# ఉచిత సీట్లు రాష్ట్రవ్యాప్తంగా ఖచ్చితంగా అమలు చేయాలి



అనకాపల్లి నీలగిరి వార్త ప్రతినిధి :

ఈ ఏడాది నుండే ప్రైవేట్ పాఠశాలల్లో 25% ఉచిత సీట్లు అమలు చేయాలని పౌర హక్కుల కోసం పని చేస్తున్న జాతీయ స్థాయి స్వచ్ఛంద సంస్థ కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ (సి సి ఆర్) అనకాపల్లి జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 25% సీట్లు ఆర్థికంగా మరియు సామాజికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు ఉచితంగా ఇవ్వాలని, సెక్షన్ 12(1) (సి) ఖచ్చితంగా అమలు చేయాలని కోరారు. ప్రస్తుతంలో అమలు లోపాలు, రీయింబర్స్‌మెంట్ జాప్యం, సమాచారం లోపం వంటి అంశాలపై సి సి ఆర్ లోతుగా చర్చించింది. సిసిఆర్ ప్రతినిధులు 7 ముఖ్యమైన ప్రతిపాదనలతో కూడిన కార్యాచరణ ప్రణాళికను సమర్పించారు. ఈ చర్యలు విద్యా సమానత్వాన్ని సాధించడంలో కీలకంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ పిటిషన్ కోసం పనిచేసిన సిసిఆర్ వ్యవస్థాపక అధ్యక్షులు అనిల్ కుమార్ మంచికట్ల , సిసిఆర్ మిషన్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ మరియు కేంద్ర కమిటీ సభ్యులు అశోక్ కాకర్ల ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లాకు చెందిన ప్రతినిధులు డివిఆర్ మూర్తి, టీవీఎస్ ప్రకాష్,ఎస్ అప్పారావు, ఎస్ఈశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్తలు, యువనాయకులు పాల్గొని, ఈ ఉద్యమాన్ని గ్రామ గ్రామాన ప్రచారం చేయాలని ప్రతిజ్ఞ చేశారు. పేద విద్యార్థులకు ఇది ఒక ఆశల కిరణంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన అనకాపల్లి జిల్లా సభ్యులు బ్రహ్మేంద్ర విజయనగరం జిల్లా సభ్యులు రాము, శ్రీకాకుళం జిల్లా సభ్యులు జన్నీ లక్ష్మణరావు లకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

# కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పై బైక్ ర్యాలీ

**జనసేన అసెంబ్లీ ఇన్ ఛార్జ్ ఇమ్మడి కాశీనాథ్**

నీలగిరి వార్త జూన్ 11 ప్రతినిధి తిప్పన బోయిన మల్లికార్జున : మార్కాపురం ఏడాది క్రితం జూన్ 12వ తేదీన రాష్ట్రంలో రాక్షస పాలన పోయి ఎన్డీఏ కూటమి నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, కొణిదల పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఉదయం 09:00 గంటలకు భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మార్కాపురం నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ బైక్ ర్యాలీకి జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ఆదేశాల మేరకు మార్కాపురం నియోజకవర్గం నుండి ఎన్డీఏ కూటమిలో భాగంగా జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రతి ఒక్కరూ తమ బైకులతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది.

## మైనారిటీ బాలుర గురుకుల పాఠశాల కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం

నీలగిరి వార్త నారాయణఖేడ్ జూన్ 11 :



నారాయణఖేడ్ పట్టణంలోని బాలుర పాఠశాల,కళాశాలలో ప్రవేశాల కొరకు ఆయా విద్యార్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జి.రాములు ఒక ప్రకటనలో తెలిపారు బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 2025-2026 విద్యా సంవత్సరానికి 5వ మరియు 6,7,8 తరగతిలో మైనారిటీ సీట్లు అందుబాటులో ఉన్నాయని, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎం.ఈ.సి(%వీజుజ%), సి.ఈ.సి (%జజుజ%) గ్రూపులు ఉన్నాయన్నారు. ఫస్ట్ ఇయర్ లో మొత్తం-60 మైనారిటీ సీట్లకు గాను కొన్ని మైనారిటీ సీట్లు మాత్రమే మిగిలి ఉన్నట్లు వాటికి అడ్మిషన్లు తీసుకుంటున్నట్లు చెప్పారు. దరఖాస్తులు వ్యక్తిగత0గా స్కూల్‌కు వచ్చి అప్లై చేసుకోవచ్చున్నారు.

కావాల్సిన పత్రాలు :

1.ఆధార్ నకలు
2.రెండు ఫోటోలు
3.ఫోన్ నెంబర్. మరిన్ని వివరాలకు బాలుర పాఠశాల/కళాశాల: 9676656592/ 7995057963లో సంప్రదించాలని కోరారు.

## చింతకుంటలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం



నీలగిరి వార్త జూన్ 11 ప్రతినిధి తిప్పన బోయిన మల్లికార్జున

మార్కాపురం మండలంలోని చింతకుంట, ఎల్ బి ఎస్ నగర్ గ్రామాల్లో జరిగిన వికసిత్ కృషి సంకల్ప అభియాన్ (ప్రీ ఖరీఫ్ ) కార్యక్రమం కృషి విజ్ఞాన కేంద్రం కే వి కే నోడల్ ఆఫీసర్ కే సందేహాని ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించడం జరిగింది. కే సంధ్యారాణి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భూసార పరీక్షలు, వాటి యాజమాన్య పద్ధతులు, పచ్చి రొట్టె ఎరువులు మరియు ఖరీఫ్ సాగుకు అనువైన పత్తి వంగడాలు మరియు శనగ పంట గురించి రైతులకు వివరించారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల అభ్యున్నతికి చేయూతగా అందించే వివిధ రకాల పథకాలైన పీఎం కిసాన్, ప్రధానమంత్రి ముద్ర యోజన, ప్రధానమంత్రి ఫసల్ యోజన, అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ మొదలైన పథకాల గురించి రైతులకి క్లుప్తంగా వివరించారు. బాపట్ల శాస్త్రవేత్త డాక్టర్.బాల మురళీధర్ నాయక్ మాట్లాడుతూ హైడెన్సిటీ ఆఫ్ కాటన్ మరియు సెనగలో వచ్చే చీడపీడ తెగులు నివారణ గురించి రైతులకు వివరించారు. ఏ డి ఏబాలాజీ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ఈ క్రాప్, సిసిఆర్సి కార్డ్స్ మరియు రైతులుకి అన్ని సబ్సిడీలు గురించి, ఖరీఫ్ లో తీసుకోవాల్సిన మెలకువలు గురించి రైతులకు వివరించారు. ఉద్యాన శాఖధికారి డి రమేష్ మాట్లాడుతూ ఉద్యాన పంటలో రైతులుకి అందించే సబ్సిడీలు, పండ్ల తోట పెంపకాలు వాటిపై అవగాహన మరియు మిరప పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు.ఆర్ రామి రెడ్డి (ఆత్మ) బి టి యం మాట్లాడుతూ కేంద్ర శిక్షణ కార్యక్రమాల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచ్ అభ్యుదయ, రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో అర్హులైన మహిళా విద్యార్థులు జూన్ 23 తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వికారాబాద్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళ డిగ్రీ కళాశాల ప్రవేశాలకు సంబంధించిన గోడ ప్రతిని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... వికారాబాద్ కు సంబంధించిన డిగ్రీ మహిళా కళాశాల మొయినాబాద్ మండలం, తోలు కట్ట సమీపంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. డిగ్రీ కళాశాలలో బీఎస్సీ (ఎంపీసీఎస్, ఎంఎస్సిఎస్, బిజెడ్సి, ఎంజెడ్సి), బీకాం (బిఏ, సిఏ), బిఏ (హెచ్ఈపి) కోర్సుల లో ప్రవేశాలు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు పదవ తరగతి, ఇంటర్మీడియట్ మార్కుల మెమో (అటేస్టెడ్ గెజిటెడ్ అదికారి), కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీ, 5 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో పాటుగా జనవరి- 2025 తర్వాత పొందిన తాజా ఆదాయ ధ్రువీకరణ పత్రం (గ్రామీణ 1,50,000 రూపాయలు, పట్టణ ప్రాంతానికి చెందిన వారు 2 రెండు లక్షల రూపాయలు) ను దరఖాస్తుకు జత చేసి నేరుగా జూన్ 23 లోపు కళాశాలలో అందజేయాలని కలెక్టర్ తెలిపారు. గోడప్రతి ఆవిష్కరణలో అదనపు కలెక్టర్ సుధీర్, డి సి ఓ సాయి లత, కళాశాలల ప్రిన్సిపాల్స్ డాక్టర్ విజయ కోట, అశోక్, డిఇఓ రేణుకా దేవి తదితరులు పాల్గొన్నారు.

## ఫిట్నెస్ లేని బస్సులను సీజ్ చేస్తాం: ఏంవిఐ శ్రీనివాస్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:



కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని రవాణా శాఖ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం కమర్షియల్ వాహన దారులు అందరు కూడా త్రైమాసిక పన్నులు మొత్తం చెల్లించాలని పాఠశాల లకు సంబందించిన బస్సులకు ఫిట్నెస్ సర్టిఫికెట్స్ తీసుకొని ప్రమాదాలు జరగకుండా చూడాలని కోరారు. ఫిట్నెస్ లేని బస్సులు రోడ్డు పై తిరుగుతే సీజ్ చేస్తామని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జె.శ్రీనివాస్ తెలిపారు.పెళ్లిలకు గాని ఇతర అవసరాలకు బస్సులు పంపితే సీజ్ చేయడం జరుగుతుందని, త్రైమాసిక పన్నులు చెల్లించాలని తెలిపారు.ముందు ముందు వెహికల్ చెకింగ్ చేసి పన్నులు కట్టని వాళ్లకు 200 శాతం వరకు జరిమానాలు విధిస్తామని తెలిపారు.

# పక్క దారి పడుతున్న రేషన్ బియ్యం

**స్పందించని యంత్రాంగం**

**అమలు కాని అమాత్యుల ఆదేశాలు.**

**రేషన్ డిపోల నుండే బియ్యం మాయం?**



చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా చూడాలంటూ పౌరసర ఫరాల శాఖ మంత్రి ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో రేషన్ బియ్యం దర్జాగా పక్కదారి పట్టి వ్యాపారులకు మిల్లర్లకు వరంగా మారిందని తప్పదు. కొంతమంది వ్యాపారులు గ్రామ గ్రామాన తిరిగి లబ్ధిదారుల నుండి బియ్యం కొనుగోలు చేస్తుంటే, మరి కొంతమంది రేషన్ డీలర్లను పట్టుకొని వారి వద్దనుండే నేరుగా బియ్యం కొనుగోలు చేస్తున్న సంఘటనలు లేకపోలేదు. రేషన్ బియ్యం కొనుగోలు చేసి పట్ట పగలు దర్జాగా ప్రధాన రహదారిపై వాహనాల ద్వారా తరలించకపోతున్నారు. అయినప్పటికీ అధికారులు కానీ ప్రజాప్రతినిధులు సైతం పట్టించుకోకపోవడం గమనార్హం. బుధవారం చోడవరం మండలం లోని లక్ష్మీపురం నుండి రేషన్ డిపో నుండి రేషన్ బియ్యం చోడవడానికి ఐటి కాలనీకి చెందిన బియ్యం వ్యాపారి రెండు బస్తాలను ప్లాస్టిక్ సంచులలో వేసి టీవీఎస్ వాహనంపై దర్జాగా చోడవరం తరలించకపోతున్నారు. ఈ సంఘటన చూసి విలేకరి ఫోటో తీయగా ఆ బియ్యాన్ని ఇంటి వద్ద విడిచిపెట్టి వచ్చి చోడవరం కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న విలేకరిపై సదరు వ్యాపారి చిందులేయడం చూస్తుంటే బియ్యం వ్యాపారులు ఏ విధంగా రెచ్చిపోతున్నారు ఇట్టే అర్థమవుతుంది. బియ్యం వ్యాపారులు రెండు మూడు మూటల చొప్పున తీసుకువెళ్లి స్టాక్ పెట్టి ఒకేసారి మిల్లర్లకు తమకు అనుకూలంగా ఉన్న వ్యాపారులకు దర్జాగా విక్రయిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. బియ్యం వ్యాపారం ద్వారా అధిక లాభం వస్తుండడంతో అనేకమంది ఈ వ్యాపారాన్ని ఎన్నుకొని గ్రామ గ్రామాన తిరుగుతూ బియ్యం కొనుగోలు చేసి మిల్లర్లకు విక్రయించడం మిల్లర్లు వాటికి పాలిష్ పెట్టి ఫైన్ రైస్ గా మరలా మార్కెట్లకు సరఫరా చేస్తున్నా సంఘటన జగమెరిగిన సత్యం. వీటిని నివారించాల్సిన అధికారులు వ్యాపారులు ఇచ్చే మామూళ్లకు అలవాటు పడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. అవినీతి అక్రమాలను వెలికి తీసి న్యాయాన్ని రక్షించే పాత్రికేయులు సైతం కొంతమంది ఈ అక్రమ బియ్యం వ్యాపారులు ఇచ్చే మామూళ్లకు అలవాటు పడి వారికి మద్దతు ఇస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ బియ్యం వ్యాపారులపై చర్యలు తీసుకుని పౌరసరఫరాల శాఖ మంత్రి ఆదేశాలను అమలు చేసి రేషన్ పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# నిద్రవస్థలో తెలంగాణ విద్యా కమిషన్ : బల్వంత్ రావు

**ప్రభుత్వ పాఠశాలల్లో కొరవడిన మౌలిక వసతులు**

**కార్పొరేట్ విద్యలో ఫీజుల నియంత్రణలో సర్కారు విఫలం**

**విద్యతోను వ్యాపారం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలి.**

బ్యూరో : నీలగిరి వార్త

తెలంగాణలో రాష్ట్రంలో విద్యవ్యవస్థలో ప్రీప్రైమరీ విద్య నుండి ఉన్నతవిద్య వరకు ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యబోధన, నైపుణ్యమైన శిక్షణ, ఉపాధి కల్పన కోసం అందరికీ జీవితకాల అభ్యాసానాన్ని ప్రోత్సహించి, విద్యలో నూతన సంస్కరణలు తీసుకోరావడానికి తెలంగాణ ప్రభుత్వం కొత్త విద్యా కమిషన్ ఏర్పాటు చేయడం జరగినది..ఈ నేపథ్యంలో గడిచిన ఏడాది కాలంగా తెలంగాణ రాష్ట్రంలో విద్యను వ్యాపార కేంద్రంగా మార్చుకొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ నిరుపేద విద్యార్థులకు అందని ద్రాక్ష పండు వలె ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యకు క్రమంగా దూరం చేస్తున్న వైనం పై బుధవారం నాడు జై భీమ్ సేన,ఫైట్ ఫర్ రైట్స్ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల వ్యవస్థాపకులు, అధ్యక్షులు పి.బల్వంత్ రావు రేవంత్ రెడ్డి సర్కార్ పై తీవ్రంగా మండిపడ్డారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యా కమీషన్ జాడ ఎక్కడ..?లేదన్ని,అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బడులలో నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య స్పష్టంగా ఏర్పడిందంటూ, ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నట్లుగా మధ్యాహ్న భోజన ప్రక్రియ సక్రమంగా లేదన్ని,ఉచిత యూనిఫాంల కొలతల కొరత పై, విద్యార్థినులకు సరిపడా టాయిలెట్స్ లేకపోవడం పై,విద్యార్థులకు పాఠాలు నేర్పించాల్సిన హెడ్మాస్టర్. టీచర్లు బాల కార్మికులుగా,వెట్టి చేయిస్తూ, మేస్త్రి పనులు చేయిస్తున్నారు..ప్రభుత్వ గాంట్స్,ప్రవేట్ గ్రాంట్స్ దుర్వినియోగం అవుతున్నప్పటికీ,అసాంఘిక కార్యకలాపాలకు లైంగిక వేధింపులకు అడ్డాగా మారుతున్నాయని పత్రికల్లో కథనలు వచ్చిన విధ్య కమీషన్ జాడ లేదంటూ..కార్పొరేట్ విద్యా సంస్థలలో బాలల హక్కుల చట్టం 2009 విద్యా హక్కు చట్టం %=జు% విద్యా సంస్థలో 25%రిజర్వేషన్ బడుగుబలహీన వర్గాలకు, వెనుకబడిన వర్గాల పిల్లలకు 25% రిజర్వేషన్ సీట్లు ఊసేలేదన్ని ఆయన రేవంత్ రెడ్డి సర్కారు పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ విషయాల పై తానే నేరుగా తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ కు ఫిర్యాదు చేసినప్పటికీ విద్యావ్యవస్థలో ఆవగింజంతైన మార్పు కూడా రాకపోవడంతో ఎందుకు రేవంత్ రెడ్డి సర్కార్ విద్య కమిషన్ను ఏర్పాటు చేసిందో తక్షణమే సమాధానం చెప్పాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆయన



డిమాండ్ చేశారు. రానున్న విద్య సంవత్సరంలో ప్రభుత్వ విద్యాలయాలలో ఏర్పడిన వసతుల కొరత పై కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలను జారీ చేయాలంటూ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

## విద్యాసంస్థలు మరియు బస్సు డ్రైవర్లకు అవగాహన సదస్సు

**ముఖ్య అతిథిగా జిల్లా రవాణా అధికారి కే శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.**

**డ్రైవర్లు నిర్లక్ష్యం చేస్తే బస్సులు సీజ్ చేయడం జరుగుతుంది...**

నీలగిరి వార్త ఉమ్మడి జిల్లా ప్రతినిధి రాజ్





కామారెడ్డి పట్టణ కేంద్రంలో బుధవారం రోజున ఉదయం 11 గంటలకు లిటిల్ స్కాలర్ స్కూల్స్ కామారెడ్డి నందు కార్యక్రమం నిర్వ హించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి కే.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో స్కూల్ బస్సు ప్రమాదాలు జరగకుండా డ్రైవర్లు యాజమా న్యాలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్కూల్ వద్ద పిల్లలు రోడ్డు దాటునప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఫిట్నెస్ లేని బస్సులను పిల్లలను తరలించడానికి ఉపయోగించే రాదని ఫిట్నెస్ లేని బస్సులు రోడ్ ఎక్కితే జప్తు చేసి కేసులు నమోదు చేయడం జరుగు తుందని తెలియజేశారు. జిల్లాలో ఉన్న 256 స్కూల్ బస్సుల లో ఒక 176 బస్సులు ఫిట్నెస్ చెక్ చేయించుకోవడం జరిగిందని, ఇంకా 80 స్కూల్ బస్సులు ఫిట్నెస్ పరీక్షలు చేయించుకోవాలి. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది జె.శ్రీనివాస్, ఆర్.నాగలక్ష్మి, కానిస్టేబుల్స్ హొంగార్డ్స్ మరియు వందమంది స్కూల్ బస్సు డ్రైవర్లు స్కూల్ యాజమాన్యాలు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల,ఉద్యమ కళాకారుల హామీలను తొందరగా పరిష్కరించాలని రాజన్నకు పూజలు



**రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం టీయూఎఫ్ కళాకారుల విభాగం పక్షాన దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసి కోడెమొక్కులను చెల్లించడం జరిగినది తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు డా.చీమ శ్రీనివాసరావు పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఉద్యమకారుల ఉద్యమ కళాకారులకు హామీ ఇచ్చిన అంశాన్ని గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఎ.రేవంత్ రెడ్డి సత్వరమే పరిష్కరణ దిశగా అడుగులు వేయాలని మరియు వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కి మంత్రి పదవి రావాలని కోరుతూ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి మొక్కులు ఉద్యమకారులు చెల్లించనైనదని అన్నారు. కళాకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చి కళాబంధువుగా మారాలని కోరుచున్నామని ఈనెల 14,15 తేదీలలో జరుగు మహా చండీయాగం కరీంనగర్ తపాల



లక్ష్మీనరసింహస్వామి ఆలయమునకు 33 జిల్లాల కళాకారుల ప్రతినిధులందరూ పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుచున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు ఉద్యమ కళాకారుల జిల్లా ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ, డాన్స్ మాస్టర్ గంగ శ్రీకాంత్ కళాకారులు మిద్దె వినీత్ వెదిరె రవి మామిండ్ల సత్తయ్య ఎర్ర రవిరాజు బండ రాయమల్లు వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి యోగా పోటీల్లో విజేతలు





చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

యోగ డేను పురస్కరించుకుని అనకాపల్లిలో బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి యోగా పోటీల్లో చోడవరం పతంజలి యోగశిక్షణా కేంద్రం విద్యార్థులు ప్రథమ ద్వితీయ స్థానాల్లో నిలిచినట్లు యోగా గురువు పుల్లేటి సతీష్ తెలిపారు. యోగ పోటీల్లో ప్రథమ స్థానంలో మళ్ల శ్రీహిత, రెండవ స్థానంలో పందిరి వెన్నెల శ్రీ నిలిచారు. విజేతలను పతంజలి యోగ శిక్షణా కేంద్రం గురువులు, ప్రముఖులు, పలువురు అభినందించారు.

## పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యులుగా నామినేషన్ వేయడం జరిగింది.





నీలగిరి వార్త:-

నిజాంబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘము (ఎలక్షన్స్)అనుబంధ సంస్థ అయిన శ్రీ మాణిక్ భవన్ స్కూళ్లకు కార్యవర్గ సభ్యునిగా ఈరోజు నామినేషన్ వేయడం జరిగింది.

# వరద ముంపు సమస్య నుండి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

డివిజన్ అభివృద్ధిలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు పోతున్నామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. నల్లగండ్ల చెరువు నుండి బిహెచ్ఇఎల్ చౌరస్తా ఇండియన్ గ్యాస్ గోడౌన్ నాలా వరకు ఎస్.ఎన్ డి పి అండర్ %ఎ-జ×ు×% లో భాగంగా రూ. 28 కోట్లు 45 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపడుతున్న ఓపెన్ డ్రైన్ ఆర్సి సి బెడ్, సైడ్ వాల్స్ నిర్మాణం పనులను గౌరవ శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పిఏసీ ఛైర్మెన్ అరెకపూడి గాంధీ తో, సంబంధిత జిహెచ్ఎంసీ అధికారులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాలాల విస్తరణ పనులతో లోతట్టు ముంపు ప్రాంతాలకు శాశ్వత ఉపశమనం అని పేర్కొన్నారు. ఆర్ సి సి బాక్స్ డ్రైన్ పనులు నాణ్యతతో నిర్మించాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో జాప్యం జరగకుండా స్థానికవాసులకు ఇబ్బంది కలగకుండా రాబోయే వర్షాకాలంలోపు పరిసర ప్రాంతవాసులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమలో టౌన్ ప్లానింగ్ డిసీపి తులసి రామ్, ఏసీపి వెంకట రమణ, టీపిఎస్ సంతోష్, ఎస్ఎన్డిపి ఏఈ లు పవన్, యుగేందర్, రామచంద్ర మూర్తి అయ్యగారు, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ మెహన్ గౌడ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కే రాంచందర్, శేరిలింగంపల్లి డెవలప్మెంట్ కమిటి ప్రెసిడెంట్ రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, కొత్త రమేష్, అందేల కిరణ్, సాయి, బ్యాండ్ రమేష్, రాకేష్, హరీష్, శశాంక్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులను పరామర్శించిన మధుయాష్కీ గౌడ్





ఎల్బీనగర్ నీలగిరి వార్త (జూన్ 11):

టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, నమస్తే తెలంగాణ ఎల్బీనగర్ ఇన్చార్జి మేకల సత్యనారాయణ గారికి ఇటీవల హార్ట్ సర్జరీ జరిగి.. ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ గారు ఈ రోజు కొత్తపేట కమర్షియల్ టాక్స్ కాలనీలోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.

నాగోల్ ఈనాడు రిపోర్టర్ మేకల గణేష్ గారి సతీమణి ప్రేమలత ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న మధుయాష్కీ గౌడ్ గారు బుధవారం కొత్తపేట డివిజన్ నాగేశ్వరరావు కాలనీలోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. మరణానికి గల కారణాలను తెలుసుకొని .. గణేష్ కు ధైర్యం చెప్పారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్ గౌడ్ , డివిజన్ అధ్యక్షులు లింగాల కిషోర్ గౌడ్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్ , బుడ్డ సత్యనారాయణ , కృష్ణా రెడ్డి, వరుణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్.కె భవన్ వద్ద కేసీఆర్ మద్దతుగా శేరిలింగంపల్లి బి.ఆర్ఎస్ పార్టీనాయకులు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిది

కాలేశ్వరం కమిషన్ ముందు తన అభిప్రాయం వివరించడానికి వస్తున్న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కి సంఘీభావంగా ట్యాంక్ బండ్ వద్ద గల బి ఆర్ కే భవన్కు చేరుకున్నారు కాళేశ్వరం కమిషన్ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ శ్రేణులు శేరిలింగం పల్లి సీనియర్ నాయకులు గుర్ల తిరుమలేష్, మిద్దెల మల్లారెడ్డి అద్వర్యంలో కెసిఆర్కి మద్దతుగా వేలాది మంది శేరిలింగంపల్లి నియోజకవర్గంనుంచితరలివెళ్లారు. మాట్లాడుతూ 14 సంవత్సరాలు ఉద్యమం చేసి సాధించిన తెలంగాణ మరి తొమ్మిదిన్నర సంవత్సరాలు అభివృద్ధిలో దేశం లోనే తెలంగాణను నెంబర్ వన్గా నిలబెట్టిన మహా నాయకుడు కేసీఆర్ అలాంటి వారిని ఏదో లక్ష కోట్లు అవి నీతి జరిగిందని లేనిపోని సొల్లు మాటలు చెప్పి, బట్ట కాల్చి మీద వేసి దోషిగా నిలబెట్టి విచారణకు పిలవడం చాలా దారుణం ఇలాంటి ఎన్ని కుట్రలు చేసినా కెసిఆర్ కు ప్రజలు మద్దతు ఉన్న గొప్ప నాయకుడు ఆయనని ఎవ్వరూ ఏమి చెయ్యలేరు అనితమఅభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్



పార్టీ పరిపాలించడం చేతకాక. కేసీఆర్ బలపడు తున్నారు బి ఆర్ ఎస్ పార్టీ బలపడి మళ్ళీ అధికారం లో కీ వస్తుందని భయపడి ఇలాంటి కుటిల రాజకీయనీతినీ అనుసరిస్తున్నారు అని ప్రజలు కూడా అన్ని గమనిస్తున్నారు అని కేసీఆర్ పాలనే తెలంగాణ రాష్ట్రం కీ శ్రీరామరక్ష అని తెలిపారు.

# మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులుగా కటకం నర్సింగ్ రావు

### బీసీ లంతా చైతన్యమైతే రాజ్యాధికారం మనదే

### రాష్ట్ర అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు

ఎల్బీనగర్ నీలగిరి వార్త( జూన్ 11):

నాగోల్లోని మన అలోచన సాధన సమితి కార్యాలయం లో బుధవారం నూతన కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో నూతన రాష్ట్ర అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు మాట్లాడుతూ మన ఆలోచన సాధన సమితి గత సంవత్సరం నుండి బీసీ కులాలలో చైతన్యం తీసుకురావడానికి తెలంగాణలోని ఉన్న మేధావులు విద్యావేత్తలు ఉద్యోగస్తులతో బీసీ ఉద్యమకారులతో వివిధ కుల సంఘాల నాయకులతో అనేక చర్చలు సమావేశాలు నిర్వహించినారు. అనంతరం అందరి సూచనల మేరకు మన ఆలోచన సమితి అనే సంస్థ ఏప్రిల్ 15 నాడు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఘనంగా ఆవిర్భావం చేసుకోవడం జరిగింది. గ్రామాలలో ఉన్న బీసీ కులవృత్తులు చేసుకునే వారికి రాజకీయంగా ఆర్థికంగా సామాజికపరంగా చైతన్య పరచటానికి గ్రామ బాట



కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని గ్రామ గ్రామాన మన ఆలోచన సాధన సమితి విస్తరించాలని ఉద్దేశంతో రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. జూన్15 అదివారం నాడు 30 నియోజకవర్గాలు ,108 ప్రాంతాల్లో జెండా ఎగురవేయడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్ర అధ్యక్షులుగా కటకం నర్సింగ్ ఉపాధ్యక్షులు నేరెళ్ల దేవేందర్ ప్రధాన కార్యదర్శి బచ్చన్నబోయిన శ్రీనివాసులు యాదవ్ గోదా మల్లికార్జున్ గౌడ్

గౌరవ అధ్యక్షులు గడ్డం నర్సింగ్ గౌడ్ ,దొంత ఆనందం పూస నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# లియాఫీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

### ఏజెంట్ల సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తాం

### తమకు అవకాశం ఇచ్చిన ఏజెంట్ మిత్రులకు కృతజ్ఞతలు

### సికింద్రాబాద్ డివిజన్లోనే నెంబర్ వన్ స్థానంలో తీసుకెళ్తాం

### సమీక్ష కృషితో లియాఫీని ముందుకు తీసుకెళ్లాలి

### లియాఫీ ఆల్ ఇండియా సెక్రటరీ జనరల్ ఎస్.బి శ్రీనివాసచారి



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ నూతన పి ఎస్ టి ల సర్వసభ్య సమావేశం ప్రమాణ స్వీకారం కార్యక్రమం బుధవారం స్థానిక పిపిఆర్ ఫంక్షన్ హాల్లో జరిగింది. దేవరకొండ



ఎల్ఐసి బ్రాంచ్ లియాఫీ అధ్యక్షులుగా ఎనుగంటి ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా బద్దెల సత్యనారాయణ, కోశాధికారిగా బాలగోని నిరంజన్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొనగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లియాఫీ ఆల్ ఇండియా సెక్రెటరీ జనరల్ ఎస్ బి . శ్రీనివాస చారి, లియాఫీ ఆల్ ఇండియా సెంట్రల్ సెక్రటరీ మెంబర్ గాజుల రాజేష్, లియాఫీ సౌత్ సెంట్రల్ జోనల్ అధ్యక్షులు జంపాల కృష్ణారెడ్డి, లియాఫీ సౌత్ సెంట్రల్ జోనల్ బుడిగ వెంకటయ్య ముదిరాజ్, సికింద్రాబాద్ డివిజన్ అధ్యక్షులు పోతుల రామస్వామి, లియాఫీ సికింద్రాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి దొంతినేని సునీల్ కుమార్ హాజరై ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పి ఎస్ టి లు మాట్లాడుతూ తమపై నమ్మకంతో తమకు బాధ్యతలు అప్పజెప్పిన ఏజెంట్ మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ తెలిపారు. ఏజెంట్ల సమస్యల పరిష్కారం అభివృద్ధి సంక్షేమం కోసం పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో , ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహన్ గులాం అహ్మద్ పాషా, గునేమోని వెంకటేశ్వర్లు, అనుపాటి లక్ష్మయ్య ,గండూరి మార్కండేయ,కాయితి బుచ్చిరెడ్డి, రామలింగం, మల్లేష్ ,మకట్లాల్, దారెడ్డి వెంకట్ రెడ్డి , వనం శ్రీను, కేతావత్ పాండు, పూల్ సింగ్, దేవ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎరువక పండుగ వేడుకలు



తాండూరు / జూన్ 11 :

ఎరువక పండుగ వేడుకలు తాండూరులో ఘనంగా నిర్వహించారు. బుధవారం పట్టణంలోని మల్ రెడ్డి పల్లిలో ఏరువాక పౌర్ణమి సందర్బంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్ ,జిల్లా కార్యదర్శి బంటారం భద్రేశ్వర్ ,పట్టణ ఉపాధ్యక్షులు దోమ కృష్ణ ,చిదిరి ప్రకాష్ ప్రహ్లాద రావు , పట్టణ ప్రధాన కార్యదర్శి మిట్టి శ్రీనివాస్ ,జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ , వడ్డే సాయిలు పాల్గొన్నారు. ముఖ్యంగా రైతు సోదరులకు అందరికీ పాడి పశువులతో పంటలకు శుభారంభం వితనాలు పెట్టు సమయంలో చేసుకునే పండగ అని యు రమేష్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు పట్టణ శాఖ బిజెపి అధ్యక్షుడు నాగారం మల్లేశం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర స్పీకర్ను కలిసిన సీనియర్ నాయకుడు అనిల్ కుమార్ యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి ని నూతనంగా నియమించబడిన మంత్రి వాకిటి శ్రీహరి డిప్యూటీ స్పీకర్ డా రామచంద్ర నాయక్ మర్యాదపూర్వకంగా కలిసినారు. బేటి లో శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకుడు అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# సకాలంలో సదరన్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి



వికారాబాద్ జిల్లాలో యుడిఐడి/ సదరము క్యాంపులకు సకాలంలో హాజరు కావలసినదిగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటన తెలిపారు. ప్రభుత్వ జనరల్ హస్పిటల్ వికారాబాద్ నందు అంగ వైకల్యమునకు సంబంధించి జూన్ 13, 19,24, 25 తేదీల్లో, బుద్ధి మాంద్యం గలవారు జూన్ 17, 18 న, చెవుడు, మూగ వారు జూన్ 26న, అంధులలకు సంబంధించి జూన్ 27న క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం స్లాట్ బుక్ చేసుకున్న వారు మెసేజ్/ఫోన్ ద్వారా పిలువ బడిన వారు మాత్రమే క్యాంపులకు హాజరు కావాలని కలెక్టర్ ఆ ప్రకటన తెలిపారు.

# అర్హులైన దివ్యాంగులకు సహాయ ఉపకరణాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

### వికారాబాద్ జిల్లా వికలాంగుల సంగం అధ్యక్షులు పోతురాజు సుధీర్ ఒక ప్రకటనలో తెలిపారు



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

తెలంగాణ ప్రభుత్వం ద్వారా దివ్యాంగుల సహకార సంస్థ ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరానికి పరికరాలు, లర్నింగ్ మెటీరియల్, ఎంఆర్సీ చప్పల్స్ ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. శారీరక దివ్యాంగులు, అంధులకు, బధిరులకు, మానసిక దివ్యాంగు లకు రెట్రోఫిట్టెడ్ మోటరైజ్డ్ వెహికల్స్, బ్యాటరీ వీల్ చైర్స్, మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రైసైకిల్స్, బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వెహికల్స్, హైబ్రిడ్ వీల్ చైర్ అటాచ్మెంట్, వీల్ చైర్, ల్యాప్టాప్స్, ట్యాబ్స్, 4జీ స్మార్ట్ఫోన్స్, ట్రైసైకిల్స్, క్యాలిపేర్స్, ఆర్టిఫిషల్ లింబ్స్, క్రచెస్, ఇవ్వడం జరుగుతుంది కాబ్బటి వికారాబాద్ జిల్లలో ఉన్న దివ్యంగుల దరఖాస్తు చేసుకోవాలని వారు అన్నారు కార్యక్రమం లో ఊరడి హన్మంత్. బేగరి రాంచేందర్ బైండ్ల రమేష్ పాల్గొన్నారు.

# బండ్లగూడ పాఠశాల దుస్థితిపై చలించిన మధుయాష్కీ గౌడ్



- తనతోపాటు వచ్చిన అందరితో అప్పటికప్పుడు సహాయం చేయించిన మధుయాష్కీ గౌడ్
- పాఠశాలకు మరమ్మత్తులు ప్రారంభం
- జిల్లా మంత్రి కలెక్టర్ తో మాట్లాడి నూతన భవన నిర్మాణానికి చర్యలు చేపడతామని హామీ

ఎల్బీనగర్ నీలగిరి వార్త (జూన్ 11)

మాజీ ఎంపీ. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు. మధుయాష్కి గౌడ్ బుధవారం బండ్లగూడ లోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. పాత గోడలు.. వర్షానికి కురిసే రేకుల షెడ్డు.. నేలపై ఎలుకలు చేసిన రంధ్రాలు చూసి చలించిపోయాడు. వెంటనే తన జేబులో నుంచి డబ్బులు తీశాడు. వచ్చింది ఫోటోలు దిగి షో చేయడానికి కాదు.. మీరు కూడా సహాయం చేయండి అంటూ తన వెంట వచ్చిన నాయకులు, కార్యకర్తలు అందరికీ ఒక హితబోధ చేశాడు. దీంతో తలా రూ.1000 సహాయం చేశారు. అందరి సహాయంతో పోగుపడిన డబ్బులతో.. ఆ పాఠశాల రేకుల షెడ్డు వర్షానికి కురవకుండా చేయడంతో పాటు వెనువెంటనే మరమ్మత్తుల పనులు ప్రారంభింప చేశారు. నాయకులు జనాల్లోకి వచ్చినప్పుడు పై పైన షో చేస్తుంటారు. ఇది చేస్తాం అది చేస్తామంటూ చెప్పి వెళ్తారు. కానీ అందుకు భిన్నంగా టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ వ్యవహరిస్తూ తనదైన శైలిని చాటుకున్నారు. పర్యటనలో భాగంగా నాగోల్ డివిజన్ బండ్లగూడ స్కూల్ ను బుధవారం పరిశీలించారు. 100 మంది విద్యార్థులు ఉన్న ఆ పాఠశాలను చూసి తక్షణం పై విధంగా స్పందించారు. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేసి ఆ పనులు అయ్యేంతవరకు విద్యార్థులు ఎలా ఉండగలరని ఆలోచించారు. తక్షణం సహాయం చేయడం ఒక నాయకుడి విధిగా భావించి పాఠశాల భవనానికి మరమ్మత్తులు ప్రారంభించారు. అంతే కాకుండా కుర్చీలు, టేబుల్స్ను తాను పంపిస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి నూతన పాఠశాల భవనం నిర్మాణంపై డీఈఓ తో పాటు ఇతర ఉన్నతాధికాలతో మాట్లాడారు. పాఠశాల నిర్మించే కొంత మేర స్థలానికి సంబంధించి కోర్ట్ కేసు ఉన్నందున .. మిగతా స్థలంలో పాఠశాల నిర్మాణం చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా మంత్రి శ్రీధర్ బాబు గారు, కలెక్టర్ తో మాట్లాడి పాఠశాల భవన నిర్మాణం చేయిస్తామని స్థానికులతో ఆయన పేర్కొన్నారు.

బండ్లగూడ పాత గ్రామంలో అడ్డగోలుగా తోవ్వేసిన రోడ్లను పరిశీలించారు. జిహెచ్ఎంసి అధికారులతో ఫోన్లో మాట్లాడిన ఆయన.. తవ్వేసిన తర్వాత వెంటనే కొత్తగా రోడ్డు ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. వెంటనే రోడ్డు నిర్మించే చర్యలు ప్రారంభించాలని సూచించారు. బండ్లగూడ లోని మహిళా భవనాన్ని సందర్శించారు. ఆ భవన ప్రాంగణంలోని స్థలంలో



ఓపెన్ జిమ్ తో కూడిన పార్కును అభివృద్ధి చేయిస్తామని స్థానికులతో పేర్కొన్నారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వాజీ ప్రకాష్ గౌడ్, బండ్లగూడ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు చెరుకు భవాని శంకర్ గౌడ్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్ , బుడ్డ సత్యనారాయణ, బీమిడి రామకృష్ణారెడ్డి , చెరుకు జంగయ్య గౌడ్, సహదేవ్ గౌడ్, పంగా గౌతం, తూర్పాటి జగదీష్, నూనెమూతల లక్ష్మయ్య, టి నారాయణ, కే రాఘవేందర్ గౌడ్, తూర్పాటి సతీష్, ఎన్ రాఘవేందర్ గౌడ్, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గోగువారిగూడెం అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం

### మూడు నుంచి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి స్కూల్ లో చేర్పించాలి : సూపర్వైజర్ ఆర్ వాణి



నీలగిరివార్త / జూన్ 11/ నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్

మిర్యాలగూడ ప్రాజెక్టు చిల్లాపురం సెక్టార్ పరిధిలోని గోగు వారి గూడెం 1%ఊ%2 అంగన్వాడి కేంద్రాల్లో సిడిపిఓ రేఖల మమత ఆదేశానుసారం అమ్మ మాట అంగన్వాడి బాట ర్యాలీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఆర్ వాణి మాట్లాడుతూ మూడు నుంచి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని బడిబాట కార్యక్రమంలో భాగంగా గృహ సందర్శనాలు చేసి పిల్లలను అంగన్వాడీలో నమోదు చేసుకోవాలని తల్లులకు టీచర్లకు తెలియడం జరిగింది. పిల్లలకు ఆటపాటలు ద్వారా విద్య నేర్పించి ఎల్కేజీ యూకేజీ పాటలను పిల్లలకు నేర్పించి పౌష్టికాహారం పిల్లలకు గర్భిణీ బాలింతలకు ఇస్తారని తల్లులకు తెలియడం జరిగింది. అలాగే అంగన్వాడి కేంద్రంలో ఎగ్ బిర్యానీ ప్రోగ్రామ్ లాంచ్ చేయడం జరిగింది. పిల్లలకు తలులకు ఎగ్ బిర్యానీ పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ ఝాన్సీ రాణి,మల్లేశ్వరి, ఆశా వర్కర్ శకుంతల,యశోద,స్వాతి, మణెమ్మ,ఆయాలు, తల్లులు,పిల్లలు, గర్భిణీలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నా ప్రయాణం ఇక్కడితో ఆగదు

### నేను మంత్రిగా లేకపోయినా ప్రజలతో ముందుకు సాగుతా... ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, జూన్ 11:



తెలంగాణ కేబినెట్లో నూతనంగా నియమితులైన మంత్రులను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ప్రజలకు సేవ చేయడంలో వారికి సంపూర్ణ విజయం కోరుకుంటున్నాను అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బుధవారం ఉదయం ఎవరు ఊహించని విధంగా అనూహ్య పోస్ట్ పెట్టారు. నాకు రాజకీయాలు అంటే పదవులు గానీ, అధికారాలు గానీ కాదు. ప్రజల పట్ల నా నిబద్ధత, తెలంగాణ పునర్నిర్మాణం పట్ల నా కలలే నాకు ప్రేరణగా నిలిచాయి. అదే కారణంగా నేనే తిరిగి కాంగ్రెస్ పార్టీకి వచ్చాను. ఈరోజు నేను మంత్రిగా లేకపోయినా, పార్టీని బలపరిచే ప్రయత్నాల్లో, ప్రజల మద్దతుతో ముందుకు సాగుతాను. ప్రజల సమస్యలు వినడంలో, వారి హక్కుల కోసం పోరాడడంలో, వారి గొంతుకను ప్రభుత్వం వరకు తీసుకెళ్లడంలో నేను ఎప్పటికీ ముందుంటాను. నా రాజకీయ ప్రయాణం ఇక్కడితో ఆగదు. కొన్నిసార్లు, పదవి లేకుండానే ప్రజల మధ్య పనిచేసే అవకాశం ఎంతో శక్తివంతంగా మారుతుంది. అదే మార్గాన్ని నేను ఎంచుకున్నాను అని వెల్లడించారు.

# కెసిఆర్‌కు నోటీసులు కాంగ్రెస్ పార్టీ రాజకీయ కుట్రే

### బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు

దేవరకొండ నీలగిరి వార్త



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేకనే ఎలాంటి లోపాలు లేని కాళేశ్వరం ప్రాజెక్టుపై విషంకక్కుతూ ఆయనకు నోటీసులు జారీ చేయడం కాంగ్రెస్ పార్టీ రాజకీయ కుట్రలో భాగమేనని బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేములరాజు ఆరోపించారు.. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ అన్నారం ,సుందిళ్ల బరాజ్ విచారణకు ఏర్పాటైన కమిషన్ ముందుకు బిఆర్ఎస్ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు గారు హాజరైన నేపథ్యంలో స్థానికంగా అయినా విలేకరులతో మాట్లాడుతూ కెసిఆర్ ని విచారణ పిలవడానికి యావత్ తెలంగాణ ప్రజలందరూ కూడా బ్లాక్ డే గా పరిగణిస్తున్నారని కేసులు విచారణకు భయపడలేదు అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తొలి రోజు నుంచే కక్ష సాధింపుల పరువానికి తెరలేపిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రజా కోర్టులో శిక్ష తప్పదని అన్నారు. సబ్బండ వర్గాలను కలుపుకొని సుదీర్ఘ పోరాటం చేసి తెలంగాణ తెచ్చి దేశంలోనే అగ్రగామిగా నిలపడానికి నిరంతరం శ్రమించి తెలంగాణ బాగును ఆశించిన కేసీఆర్ ని విచారణ పేరిట వేధింపులకు గురిచేయలని కాంగ్రెస్ చూస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు విషయంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వైఫల్యం చెంది బి ఆర్ ఎస్ పార్టీ నాయకులను కక్షసాధింపు చర్యలతో ఇబ్బంది పెట్టలని చూస్తుందని 18 నెలలకే కాంగ్రెస్ పరిపాలన తెలంగాణకు శాపంగా మారిందని ప్రజలందరూ అనుకుంటున్నారని ఆయన అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్ర పాలకుల కుట్రలకు సమాధానంగా కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ నిర్వహించారని పేర్కొన్నారు.

# పాఠశాలల పునః ప్రారంభోత్సవం పండగ వాతావరణంలాగ జరగాలి

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి




బుధవారం కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి బడి బాట, ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ, పాఠశాలల పునః ప్రారంభోత్సవ సందర్భంగా చేపట్టాల్సిన అంశాలపై మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో జూమ్ ద్వారా పాఠశాలల్లోని ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య నోటు పుస్తకాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాల ఆవరణలో, గదుల పైన నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో బియ్యాన్ని పరిశీలించి నాణ్యతతో కూడిన బియ్యాన్ని మాత్రమే వాడుకోవాలని అధికారులకు సూచించారు. బియ్యంలో ఏదైనా లోపం ఉంటే తిరిగి ఇచ్చేసి మంచి బియ్యంను తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

బడి ఈడు పిల్లలందరూ బడుల్లోనే ఉండాలి: జిల్లా కలెక్టర్

బడి ఈడు పిల్లలందరిని పాఠశాలల్లో చేర్పించే విధంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఆరు సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులను అంగన్వాడిలో చేర్చుకోవాలని అదేవిధంగా ఆరు సంవత్సరాలు దాటిన పిల్లలను పాఠశాలలో చేర్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. మండల విద్యాధికారులు పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచే విధంగా దానికి అనుగుణంగా విద్యా బోధన సాగే విధంగా, ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా పాఠశాలలను సందర్శించి తనిఖీల నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు . ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం.సుధీర్, విద్యాశాఖ అధికారి రేణుకా దేవి, డిఆర్డిఓ శ్రీనివాస్, ఇంచార్జ్ డిడబ్ల్యూఓ జయసుధ, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రీస్కూల్ విద్యను పిల్లలు సద్వినియోగం చేసుకోవాలి



సిడిపిఓ రేఖల మమత



నీలగిరివార్త / జూన్ 11/ నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్

ఐసిడిఎస్ మిర్యాలగూడ(%ఖ%) ప్రాజెక్ట్ పరిధిలో తేది : 10-06-2025 నుండి తేది :17-06-2025 వరకు నిర్వహించబడే " అమ్మ మాట - అంగన్వాడీ బాట" కార్యక్రమంలో భాగంగా, సీడీపీఓ రేఖలమమత ఆధ్వర్యంలో గాంధీనగర్ సెక్టార్, పాపోసుల దిబ్బ-3 అంగన్వాడి కేంద్రంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సీడీపీఓ మమత మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించబడే ప్రీ స్కూల్ విద్యను పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని ,తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలను చక్కగా మామిడి తోరణాలతో ,పువ్వులతో అలంకరించబడి, అదేవిధంగా స్కూల్ ఓపెనింగ్ కార్యక్రమాన్ని" బడి గంట" ద్వారా ప్రారంభించి, పిల్లలను పుష్ప గుచ్చాల ద్వారా, పండుగ వాతావరణం లో సంతోషకారంగా ఆహ్వానించడం జరిగింది. అదేవిధంగా బడిబాటకు సంబంధించిన స్లొగన్స్ తో "అమ్మ మాట- అంగన్వాడీ బాట"ర్యాలీ ను నిర్వహించడం జరిగింది. అర్హులైన లబ్ధిదారులను అంగన్వాడీ కేంద్రాలకు ఆహ్వానించడం జరిగింది. తదనంతరం పిల్లలు తల్లిదండ్రులు తదితరులతో సెల్ఫీ ఫోటో దిగి పిల్లలను సంతోషపర్చడం జరిగింది. అదేవిధంగా సీడీపీఓ పిల్లలకు ఎగ్ బిర్యానీ భోజనం ను పిల్లలకు వడ్డించడం జరిగింది. ఈ విధంగా అందరికీ ప్రీ స్కూల్ పిల్లల యొక్క నమోదు మరియు పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యత ను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ సెక్టార్ సూపర్వైజర్ %వీణ%. నజీమా బేగం మొహ్మద్, బీసీ కవిత, అంగన్వాడీ టీచర్స్ అరుణ, ధనలక్ష్మి, ఉమారాణి, నాగమణి, నిర్మల, ప్రమీల, ఆశ రజిత, హెల్పర్ లక్ష్మికాంతం, లబ్ధిదారులు తల్లిదండ్రులు పిల్లలు పాల్గొన్నారు.

# వేసవి కరాటే శిక్షణ సర్టిఫికెట్లు ప్రధానం

### జిల్లా యువజన క్రీడా శాఖ నల్గొండ ఆధ్వర్యంలో ముగిసిన వేసవి కరాటే శిక్షణ శిబిరం

### వేసవి కరాటే శిక్షణ శిబిరంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు సర్టిఫికెట్లు సద్వినియోగం చేసుకోవాలి






దేవరకొండ నీలగిరి వార్త

జిల్లా యువజన క్రీడా శాఖ నల్గొండ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ నల్గొండ ఆధ్వర్యంలో వేసవి కరాటే శిక్షణ శిబిరం ముగిసిందని కరాటే మాస్టర్ శ్రీనివాస్ తెలిపారు. జిల్లా యువజన క్రీడా శాఖ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ నుండి అందించిన సర్టిఫికెట్లను బుధవారం విద్యార్థులకు ఆర్కే సేవా ఫౌండేషన్ చైర్మన్ పున్న రామకృష్ణ సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ నెల రోజులుగా వేసవి కరాటే శిక్షణ శిబిరం నిర్వహించామని కిక్ బాక్సింగ్, కరాటే , యోగ , క్లాసులను నిర్వహించామని పెద్ద ఎత్తున పాల్గొన్న విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ దేవరకొండ లాంటి ప్రాంతంలో ఇలాంటి వేసవి కరాటే శిక్షణ శిబిరాలు జిల్లా యువజన క్రీడా శాఖ నల్గొండ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ నల్గొండ నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. తమకు సహకరించిన దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్విటీ కి జిల్లా యువజన క్రీడా శాఖ, స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ నల్గొండ, వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సేవ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు విజయ్, అన్వర్, ప్రేమ్ కుమార్ ఎండి మక్బూల్ డాన్స్ మాస్టర్ జగన్, జంగయ్య, శ్రీను, ప్రతాప్ ,గుండాల వెంకటేష్ యాదవ్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన డ్యాన్స్ శిక్షణ తరగతులు

### జెడిఎస్ జగన్ డాన్స్ స్టూడియో నెలరోజుల పాటు శిక్షణ


### విద్యార్థులకు జ్ఞాపికలు అందించిన ఆర్కే సేవా ఫౌండేషన్ చైర్మన్ పున్న రామకృష్ణ



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణానికి చెందిన ప్రముఖ డ్యాన్స్ మాస్టర్ (జెడిఎస్ జగన్ డాన్స్ స్టూడియో) నిర్వహించిన వేసవి శిక్షణ తరగతులు బుధవారం ముగిసాయి. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు నేర్చుకున్న డాన్స్ ప్రదర్శనను డ్యాన్స్ స్టూడియోలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్కే సేవా ఫౌండేషన్ చైర్మన్ పున్న రామకృష్ణ హాజరై విద్యార్థినీ విద్యార్థులకు జ్ఞాపికలను అందించారు. ఈ సందర్భంగా డాన్స్ మాస్టర్ జగన్ మాట్లాడుతూ నెల రోజులపాటు వేసవి సెలవులలో చిన్నారులకు తమ జెడిఎస్ డ్యాన్స్ స్టూడియో ద్వారా శిక్షణ ఇప్పించామని విద్యార్థులు ఎంతో సహకరించి డాన్స్ ను నేర్చుకున్నారని తెలిపారు. అందుకు తల్లిదండ్రులకు తాను హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఆర్కే సేవ ఫౌండేషన్ చైర్మన్ పున్న రామకృష్ణ మాట్లాడుతూ జగన్ మాస్టర్ మొట్టమొదటిసారిగా వేసవి డ్యాన్స్ శిక్షణా తరగతులను విజయవంతంగా పూర్తి చేశారని తెలిపారు. ఈ సందర్భంగా అతనికి తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్కే సేవా ఫౌండేషన్ ఉపాధ్యక్షులు విజయ్, ఎండి అన్వర్, కరాటే డాన్స్ మాస్టర్ శ్రీనివాస్, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రిసెప్షన్ ఆదర్శ దంపతులను ఆశీర్వదించిన మాల మహానాడు నాయకులు



దేవరకొండ నీలగిరి వార్త

నల్లగొండ పట్టణంలో ఏచూరి గార్డెన్లో జరిగిన యేకుల ప్రజ్ఞసాధన- రవళి రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న మలమహానాడు డివిజన్ అధ్యక్షులు యే కుల సురేష్ దేవరకొండ నియోజకవర్గం మాల మహానాడు అధ్యక్షులు బోయిని చంద్రమౌళి మాల మహానాడు దేవరకొండ ఉపాధ్యక్షులు చలి చీమల పర్వతాలు మాలమహానాడు దేవరకొండ మండల అధ్యక్షులు బత్తుల దినాకర్ మాల మహానాడు డిండి మండలం అధ్యక్షులు నారమల్ల మల్లేష్ బయ్య శ్రీను చేపూరి మురళి పాల్గొని ఇటీవల దేవరకొండ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌతమ బుద్ధుని ఆశయాల సాధకుడు జ్యోతిరావు పూలే అనుచరుడు బహుజన మేధావి అంబేద్కర్ రిస్ట్ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ యేకుల రాజారావు- ఇన్యాసమ్మ ఆదర్శ దంపతుల కుమారుడు డాక్టర్ (మెడికల్ ఆఫీసర్ ) ప్రజ్ఞాసాధన - రవళి (పంచాయతీరాజ్ ఏఈ) వివాహం దేవరకొండ పట్టణంలోని సాయి రమ్య ఫంక్షన్ హాల్ లో బౌద్దిస్ట్ ప్రముఖ అంబేద్కర్ వాది బహుజన మేధావి రేంజర్ల రాజేష్ చే బౌద్దిస్ట్ మ్యారేజి ఆదివారం నిర్వహించడం జరిగింది. బుధవారం నల్లగొండ పట్టణంలోని ఏచూరి గార్డెన్‌లో ఆ ఆదర్శ దంపతుల రిసెప్షన్ వేడుకల్లో దేవరకొండ నియోజకవర్గం మాల మహానాడు నాయకులు పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మేధావులు బహుజన సంఘ నాయకులు , తదితరులు పాల్గొన్నారు

# హలం పట్టి.. పొలం దున్నిన మార్కెట్ చైర్మన్ వేణారెడ్డి



నీలగిరి వార్త, సూర్యాపేట:-

కష్టాన్ని నమ్ముకున్న కర్షకుల పండుగ ఏరువాక పౌర్ణమని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. వ్యవసాయ పనులను ప్రారంభించి, ప్రకృతిని దైవంగా భావిస్తూ, భూమిని పూజించే సంప్రదాయం మన సంస్కృతిలో ప్రత్యేకమైనదని ఆయన అన్నారు. తొలకరి చినుకులు పడుతుండటంతో సూర్యాపేట జిల్లాలో రైతులు ఉత్సాహంగా ఏరువాక పౌర్ణమి పండుగను జరుపుకున్నారు. సూర్యాపేట నియోజకవర్గంలోని ఆత్మకూర్ (ఎస్) మండలంలోని నెమ్మికల్‌లో నిర్వహించిన ఏరువాక పౌర్ణమి పూజల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పాల్గొని పాడికి పూజలు చేశారు. అనంతరం నాగలి పట్టి పొలం దున్నారు. విస్తారమైన వర్షాలతో నదులన్నీ నిండి పంట భూముల్లో సిరుల పంటలు పండాలని, రైతన్నల ఇంట పండుగ వాతావరణం వెల్లివిరవాలని ఆకాంక్షిస్తూ రైతులందరికీ ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

# రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాల్సిందే...

### ట్యాంక్ ఎక్కిన యువకులు



చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, జూన్ 11:

మా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మొదటి నుండి మంత్రి పదవి ఇస్తామని చెప్పుకుంటూ వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాల్సిందేనంటూ ఇద్దరు యువకులు ఖలీల్, పాండు బుధవారం చండూరు మున్సిపాలిటీలో వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తో మంత్రి పదవి ఇవ్వకుంటే దూకేస్తామంటూ ఆత్మహత్యాయత్నం చేశారు. యువకుల వీరంగం చూసిన స్థానికులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వారిని సముదాయించి కిందికి దింపారు. మంత్రి పదవి వచ్చేవరకు తమ పోరాటం ఆగదని అన్నారు.

# ఆర్టీసీ బస్సులో పోగొట్టుకున్న బంగారం అందజేసిన కండక్టర్ డ్రైవర్





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఆర్టీసీ కండక్టర్ దార యాదయ్య, డ్రైవర్ నజీరుద్దీన్ బస్సులో దొరికిన బంగారం, కొంత నగదు ఉన్న బాక్స్ ను డిపో అధికారులకు అందజేసి నిజాయితీ చాటుకున్నారు. దేవరకొండ-హైదరాబాద్ రూట్ లో నడుస్తున్న బస్సులో బుధవారం ఓ మహిళా ప్రయాణికురాలు చింతపల్లి నుంచి సంతోష్ నగర్ కు ప్రయాణిస్తూ.. బంగారి చెవి రింగులు(అర్థ తులం), రూ.650 ఉన్న బాక్స్ ను మర్చిపోయినట్లు తెలిపారు. కండక్టర్ యాదయ్య, డ్రైవర్ నజీరుద్దీన్ గమనించి భద్రంగా దేవరకొండలో అందజేశారు. ఆర్టీసీ ఏడీసీ ఉపేందర్, సెక్యూరిటీ సిబ్బంది సమక్షంలో విచారణ చేసి పోగొట్టుకున్న కుటుంబ సభ్యులకు అందజేశారు. నిజాయితీ చాటుకున్న సిబ్బందిని ఆర్టీసీ నాకు అధికారులు అభినందనలు తెలిపారు. బాధిత కుటుంబం వారు కృతజ్ఞతలు తెలిపారు.

## కరీమాబాద్ సెక్టార్ అమ్మబాట అంగన్వాడి పాట ప్రోగ్రాం



వరంగల్ సిటీ నీలగిరి వార్త.
గురువారం రామేశ్వర్ టెంపుల్ అంగన్వాడి సెంటర్లో అమ్మ బాట నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూపర్వైజర్ మాధవి గవర్నమెంట్ స్కూల్ చైర్మన్ అక్తర్ ముఖ్య అతిథు తో పాటు అంగన్వాడి టీచర్ అంజలి, మాధవి, జీనత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాధవి మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్ లో బోధించే ప్రీ స్కూల్ విద్యకు రెండున్నర సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాలు పిల్లలకు ఆట పాట మాట కథలు ద్వారా విద్య బోధన పిల్లల మీద వికాసం అభివృద్ధి జరుగుతుందని తల్లులకు వివరించారు. అక్తర్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాల కన్నా అంగన్వాడి విద్యనే మేలు అని పిల్లల్ని తప్ప కుండా అంగన్వాడికేంద్రాల్లో చేర్పించాలని కోరారు.

## పీవీ విజ్ఞాన కేంద్రం పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

### పీవీ విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.



హనుమకొండ నీలగిరి వార్త.
హనుమకొండ పీవీ విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తిచేయాలని సంబంధిత శాఖ అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. బుధవారం మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్వగ్రామమైన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలో నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనులు తుది దశకు చేరుకోగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనుల గురించి పర్యాటక శాఖ డిఈఈ ధన్ రాజ్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెయింటింగ్, ప్లంబింగ్, డోర్స్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. విజ్ఞాన కేంద్రంలో ఆహ్లాదాన్ని పరిచే విధంగా మొక్కలు నాటాలన్నారు. గ్యాలరీలో ఫర్నిచర్, ఫోటోలు, జ్ఞాపికలను ఏర్పాటు చేయాలన్నారు. పీవీ విజ్ఞాన కేంద్రం సమగ్ర వివరాలను తెలిపే విధంగా బ్రోచర్లను సిద్ధం చేయాలన్నారు. పీవీ విజ్ఞాన కేంద్రం తుది దశ నిర్మాణ పనులు రెండు వారాల్లో పూర్తిచేసి సిద్ధంగా ఉంచాలన్నారు. అదేవిధంగా విజ్ఞాన కేంద్రం ప్రాంగణంలో ఏర్పాటు చేసే ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వహణకు సంబంధించి మహిళా సంఘం సభ్యులకు వారం రోజుల్లో శిక్షణ ఇవ్వాలన్నారు. ఏర్పాటు చేసే క్యాంటీన్ లో ఏ ఏ ఆహార పదార్థాలు ఉండాలి, నిర్వహణ ఏ విధంగా చేయాలనే అంశాలను మహిళా సంఘం సభ్యులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, ఏఈ జీవన్ రెడ్డి, స్థానిక తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## డ్రైన్స్‌లలో బ్లాకేజ్ ప్రాంతాల్లో మెష్‌ల ఏర్పాటు చేయండి

### నగర మేయర్ గుండు సుధారాణి

### ఇంజనీరింగ్ అధికారులతో డివిజన్ల వారి అభివృద్ధి పనుల పురోగతి పై సమీక్ష



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
డ్రైన్స్ లలో నీటి బ్లాకేజ్ ప్రాంతాల్లో మెష్ ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో ఇంజనీరింగ్ అధికారులతో వివిధ అభివృద్ధి పనుల పురోగతి పై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశం లో మేయర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ వర్షా కాలం నేపథ్యంలో డివిజన్ లలో డ్రైన్ లలో బ్లాకేజ్ ఏరియాలను గుర్తించి మెష్ లు ఏర్పాటు చేయాలని, 66 డివిజన్ లకు ఎన్ని మెష్ లు అవసరమో నివేదిక సమర్పించాలని మేయర్ అధికారులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ ఈ శ్రీనివాస్ ఈ ఈ లు రవికుమార్ సంతోష్ బాబు మహేందర్ మాధవి లత డి ఈ లు రాజ్ కుమార్ సారంగం కార్తీక్ రెడ్డి రోజా రాణి రవి కిరణ్ రంగారావు ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన పోలీస్ కుటుంబానికి భద్రత చెక్‌ను అందజేసిన సిపి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ కంట్రోల్ రూంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాలతో హాస్పటల్ లో చికిత్స పొందుతూ ఈ ఏడాది జనవరి 28వ తేదీన మరణించిన కానిస్టేబుల్ వెంకటరమణ కుటుంబానికి పోలీస్ భద్రత విభాగం మంజూరు చేసిన 7లక్షల72వేల637రూపాయల చెక్కును వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా చెక్కును మరణించిన కానిస్టేబుల్ భార్య వాణి అందజేశారు. ప్రస్తుతం మరణించిన కానిస్టేబుల్ కుటుంబ స్థితిగతులపై పోలీస్ కమిషనర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమం అదనపు డీసీపీ రవి, సూపరింటెండెంట్ రామాదేవి పాల్గొన్నారు.

## అంగన్వాడి బడి - అభివృద్ధిలో ఒడి

వరంగల్ సిటీ నీలగిరి వార్త.
ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు ఉర్సు సెక్టార్ 32 డివిజన్ కమ్యూనిటీ హాల్ నందు అమ్మ మాట – అంగన్వాడి బాట కార్యక్రమము సూపర్వైజర్ బత్తిని రమాదేవి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ పల్లం పద్మ రవి గారు హాజరై తల్లి పిల్లల సంక్షేమం కోసం ప్రభుత్వము ఎంతో ఖర్చు చేస్తుందని అంగన్వాడీ టీచర్లు ఆట పాటల విద్య తో పాటు పౌష్టికాహారం కూడా పిల్లలకు అందిస్తారు మూడు నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరినీ అంగన్వాడికి పంపించవలసిందిగా తల్లిదండ్రులను కోరారు.
సూపర్వైజర్ శ్రీమతి బత్తిని రమాదేవి పిల్లలలో సమగ్ర అభివృద్ధి సాధించట మే లక్ష్యంగా అంగన్వాడీ టీచర్లు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఏం సుజాత పిల్లలకు పలకలు డొనేట్ చేశారు. అనంతరం పిల్లలచే ఆటపాటలు పాడించి ర్యాలీ నిర్వహించి పిల్లలకు ఎగ్గు బిర్యానీ భోజనము



పెట్టడం జరిగింది. కార్పొరేటర్ సమక్షంలో మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లల గృహాలు సందర్శించి అంగన్వాడి ప్రాముఖ్యతను వివరించడం జరిగింది ఈ కార్యక్రమ భాగంలో మొక్కను నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏ ఎల్ ఎం సి సభ్యులు అంగన్వాడి టీచర్లు శ్రీలత సరిత విజయలక్ష్మి స్వరూప కళ్యాణి ఆయాలు రజిని పద్మ కవిత సునీత తల్లులు పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇదేళ్లలోపు ఉన్న చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలి

### అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు చదువుతో పాటు పోషణ



హనుమకొండ నీలగిరి వార్త.
హనుమకొండ జిల్లా ములుకనూరులో అమ్మ మాట–అంగన్వాడీ బాట కార్యక్రమ ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య హనుమకొండ ఇదేళ్లలోపు ఉన్న చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూర్ లోని ఐదో అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో అమ్మ మాట –అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. అంగన్వాడీ కేంద్రంలో చదువుతున్న చిన్నారుల తల్లులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. చిన్నారులు పాటలు, నేర్చుకున్న పాఠ్యాంశాలను చెప్పారు. అంగన్వాడీ టీచర్ శోభారాణి అంగన్వాడీ పాఠశాలలో చేపట్టిన వివిధ కార్యక్రమాలను కలెక్టర్‌కు వివరించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేందుకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారుల నమోదు శాతాన్ని పెంచేందుకు అమ్మ మాట–అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 0–5 సంవత్సరాల చిన్నారులు అంగన్వాడి కేంద్రాలలో చేర్పించాలని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో చదివే చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు చదువుతో పాటు సరైన పోషణ ఆహారాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. పాఠ్య పుస్తకాలు ప్రభుత్వం పంపిణీ చేస్తున్నామన్నారు. చిన్నారులు ఇష్టపడే పౌష్టికాహారాన్ని అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడి టీచర్లకు వివిధ అంశాల్లో శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. చిన్నారుల అసలైన బరువును అంగన్వాడీ టీచర్లు తెలియజేయాలన్నారు. అసలైన బరువు తెలిస్తే వాళ్లకు పౌష్టికాహారం ఎంత అందించవచ్చు అనేది తెలుస్తుందన్నారు. పిల్లల బరువు, ఎత్తు గురించి అంగన్వాడి టీచర్లు, చిన్నారుల తల్లిదండ్రులు దృష్టి పెట్టాలన్నారు. సమావేశం అనంతరం అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులతో కలిసి జిల్లా కలెక్టర్ భోజనం చేశారు. అంగన్వాడి కేంద్రం ఆవరణలో కలెక్టర్ మొక్క నాటి నీళ్లు పోశారు. ఇదే ప్రాంగణంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు స్కూల్ యూనిఫామ్స్ కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, స్థానిక తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఇతర అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

## విద్యాలయాల్లో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసి ఉంచాలి: జిల్లా కలెక్టర్

హనుమకొండ నీలగిరి వార్త.
విద్యాలయాలలో ఏర్పాట్లపై సాంఘిక సంక్షేమ గురుకుల ప్రిన్సిపాల్స్‌తో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ హనుమకొండ: 2025–26 విద్యా సంవత్సరం గురువారం నుండి ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యాలయాల్లో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసి ఉంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లాలోని బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ గురుకుల విద్యాలయాల ప్రిన్సిపాల్స్ జిల్లా కలెక్టర్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గురుకుల డిగ్రీ కళాశాలల్లోని వివిధ కోర్సులు, ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్లు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. గురుకుల డిగ్రీ కళాశాలలో అందిస్తున్న కోర్సులలో విద్యార్థులు చేరే విధంగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. గురుకుల విద్యాలయాల్లో ప్రభుత్వం నాణ్యమైన విద్యా బోధనతోపాటు కల్పిస్తున్న వసతులు, అత్యున్నత ప్రమాణాలు కలిగిన అధ్యాపకులతో విద్యా బోధన, క్రీడలు, కెరీర్ గైడెన్స్, ప్రాంగణ ఎంపికలతో పాటు జాతీయ, అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో అనుసంధానం ఉన్న వివరాలను తెలియజేస్తూ గురుకులాల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు కృషి చేయాలన్నారు. గురుకులాల్లో వసతులను కల్పించేందుకు ప్రతిపాదనలు పంపించాలని సూచించారు.



మడికొండ విద్యార్థినికి ఐఐటీ ఎంట్రన్స్‌లో అత్యుత్తమ ర్యాంక్ మడికొండలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల విద్యార్థిని జి. సింధుజ జేఈఈ అడ్వాన్స్ లో అత్యుత్తమ ర్యాంకును సాధించినట్లు ప్రిన్సిపల్, జిల్లా సమన్వయ అధికారిణి ఉమామహేశ్వరి జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఐఐటీలో ప్రవేశాలకు సంబంధించి 336వ ర్యాంకును సింధుజ సాధించినట్లు తెలిపారు. విద్యార్థిని సాధించిన ప్రతిభను తెలియజేస్తూ రూపొందించిన గోడపత్రికను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. పేద కుటుంబానికి చెందిన విద్యార్థినికి ఐఐటి ప్రవేశాలలో 336వ ర్యాంకు సాధించి స్ఫూర్తిగా నిలవడం పట్ల కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ గురుకుల విద్యాలయాల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభోత్సవం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఎమ్మెల్యే దొంతు మాధవరెడ్డి.

నర్సంపేట నీలగిరి వార్త.
ఆయిల్ పామ్ కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలసి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సంపేట డివిజన్ పరిధిలో ఆయిల్ ఫాం సాగు చేసిన రైతుల కాపుదశకు వచ్చిన వాటి నుండి సేకరించిన గెలలను రైతులు విక్రయించడం కొరకు ఆయిల్ఫాం కంపెనీ తరపున కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట డివిజన్లో ప్రారంభించు కోవడం జరిగిందని, ఇప్పటివరకు సాగు చేసినటువంటి ఆయిల్ ఫామ్ యొక్క సాగు 6000 ఎకరాల వరకు ఉందని, ఇంకా రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలని కోరారు. మార్కెట్ సమస్య, దళారుల సమస్య, కోతుల సమస్య, ధరల సమస్య లేనటువంటి పంట ఆయిల్ పామ్ దీనికి రాష్ట్ర ప్రభుత్వం రాయితీలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పెద్ద రైతులు ఎత్తున సాగు చేయాలని కోరారు.
జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రతి ఏడాది



స్థిరమైన ఆదాయం వచ్చే విధంగా రైతులు ప్రత్నామయ పంటలపై దృష్టి సారించాలన్నారు. ఆయిల్ ఫామ్ పండించి తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందిన రైతులను ఆదర్శంగా తీసుకొని రైతులు ముందుకు వచ్చి ఆయిల్ ఫామ్ సాగు చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ రామ్ చరణ్, ఆయిల్ ఇండస్ట్రీస్ జీఎం నారాయణ, డిహెచ్ఎస్ వో జి అనసూయ, ఉద్యాన అధికారులు జ్యోతి తిరుపతి రాకేష్ రైతులు పాల్గొన్నారు. అనంతరం గెలలు కొనుగోలు చేసిన తర్వాత రైతుకు చెక్కు రూపంలో ప్రభుత్వ నిర్ణయించిన ధర ప్రకారం డబ్బులు చెల్లించడం జరిగింది.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం సామాజిక బాధ్యత

### బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే 58,59 డివిజన్ లలో వంద రోజుల కార్యాచరణ ప్రోగ్రాం లో పాల్గొన్న కమిషనర్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం సామాజిక బాధ్యత అని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అభిప్రాయపడ్డారు. వంద రోజుల కార్యాచరణ ప్రోగ్రాం లో భాగంగా బుధవారం హనుమకొండ పరిధి 58,59 డివిజన్‌లలో గల ఇందిరానగర్ ఎన్జీవోస్ కాలనీ భవాని నగర్ ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన డెసిల్టేషన్ ప్రక్రియ తడి పొడి చెత్తను వేరు చేసి స్వచ్ఛ ఆటో లకు అందించడం సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా దోమలను అరికట్టడానికి చేపట్టే ఆంటీ లార్వా ఆక్టివిటీస్ ట్రేడ్ లైసెన్స్ వసూళ్ల తీరును కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.



అంతకుముందు నిర్వహించిన అవగాహన ర్యాలీ తో పాటు కరపత్రాల పంపిణీ గృహాలకు స్టికర్ అతికించిన విధానాన్ని కమిషనర్ పరిశీలించి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను విడనాడాలని ప్లాస్టిక్ ను అంతమొందించాలంటే ప్రత్యామ్నాయ అవకాశాల పై దృష్టి సారించి బట్ట సంచులు జూట్ బ్యాగులను వినియోగించాలని స్థానికుల కు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుజ్జుల వసంత ఇమ్మడి లోహిత రాజు సి ఎం హెచ్ ఓ డా. రాజారెడ్డి డి ఈ సారంగం సానిటరీ ఇన్స్పెక్టర్ భాషా నాయక్ హెల్త్ ఇన్స్పెక్టర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## 23వ డివిజన్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



వరంగల్ సిటీ నీలగిరి వార్త.
వరంగల్ నగర పరిధి లోని 23 వ డివిజన్ పరిధి లో బల్దియా సాధారణ నిధులు రూ.45 లక్షల అంచనా వ్యయం తో ఫకీర్ వాడలో చేపట్టనున్న సి సి రోడ్డు డ్రైన్ నిర్మాణ పనులకు, 13 వ డివిజన్ లోని వీవర్స్ కాలనీ లో బల్దియా ప్రత్యేక నిధులు (ఎస్ డి ఎఫ్) రూ. 10 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న కమ్యూనిటీ హాల్ బ్యాలెన్స్ పనులు, ఏం ఎస్ నగర్ లో బల్దియా ప్రత్యేక నిధులు (ఎస్ డి ఎఫ్) రూ.7 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న సీ బాట్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు, దేశాయిపేట లోని పాత పోచమ్మ ఆలయం వద్ద బల్దియా సాధారణ నిధులు రూ.18 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న సి సి రోడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు మాజీ శాసన మండలి సభ్యులు కొండా మురళీధర్ రావుతో కలిసి శంకుస్థాపనలు నిర్వహించిన నగర మేయర్ గుండు సుధారాణిఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సురేష్ జోషి ఆడెపు స్వప్న బస్వరాజు కుమారస్వామి వస్కుల బాబు తదితరులు పాల్గొన్నారు.

## మేయర్‌ను కలిసిన అకౌంట్స్ ఆఫీసర్



వరంగల్ సిటీ నీలగిరి వార్త.
ఇటీవల నూతనంగా బల్దియా అకౌంట్స్ అధికారిగా (ఏ ఓ)గా బాధ్యతలు చేపట్టిన శివ లింగం బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో నగర మేయర్ గుండు సుధారాణిను మర్యాద పూర్వకం గా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భం గా మేయర్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఖమ్మం నగర పాలక సంస్థ లో అకౌంట్స్ అధికారి గా విధులు నిర్వహించి బదిలీ పై జీ డబ్ల్యూ ఏం సి లో అకౌంట్స్ అధికారిగా శివ లింగం నియమితులయ్యారు.

## వంగర పోలీసులను అభినందిస్తూ ట్విట్టర్లో పోస్ట్ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి

జనగామ నీలగిరి వార్త.
విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా వంగర పోలీస్ స్టేషన్ ఎస్ఐ దివ్య ఆధ్వర్యంలో పోలీసులు నిన్నటి రోజు సైకిల్ పై గ్రామ సందర్శన సంబంధించి వివిధ పత్రికలో వచ్చిన కథనాలపై స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాంఘిక దురాచారాలపై ప్రజలకు చైతన్యం కలిగిస్తూ ఇతర పోలీసులకు ఆదర్శంగా నిలిచిన వంగర పోలీసులను అభినందనలు తెలుపుతూ పోస్ట్ చేయడం జరిగింది.

## లైసెన్స్ లేకుండా, డ్రంక్ డ్రైవ్ కేసుల్లో 23 మందికి జరిమానా

వరంగల్ సిటీ నీలగిరి వార్త.
వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో లైసెన్స్ లేకుండా వాహనం నడిపి పట్టుబడ్డ 07 మంది వాహనదారులకు వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ అబ్బోజు వెంకటేశం 3500/–రూపాయలు జరిమాన విధించినారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 16 మందికి 19,000/–రూపాయల జరిమాన విధించినట్లు ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే. రామకృష్ణ తెలిపారు.

## వైభవంగా శ్రీ గోవిందరాజుల స్వామి గిరిప్రదక్షిణ కార్యక్రమం



వరంగల్ సిటీ నీలగిరి వార్త.
వరంగల్ మహా నగర ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ గోవిందరాజస్వామి దేవాలయంలో జేష్ఠ మాసం గిరి పూర్ణిమ పురస్కరించుకొని అంగరంగ వైభవంగా గిరి ప్రదక్షణ కార్యక్రమము స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో అశేషమైన భక్తుల, అనువంశిక అర్చకులు, పాలకమండలి, ముదిరాజ్ నాయకుల సన్నిధానంలో పురవీధుల్లో ఊరేగింపు కొనసాగిస్తూ గోవిందరాజ స్వామి అనుగ్రహాన్ని ఆశేష జనావాహిని పొందుతూన్నారు, ఈ కార్యక్రమంలో ముదిరాజ్ పెద్దలు చింతాకుల సునీల్ , మీసాల ప్రకాష్ ,జారతి శ్రీనివాస్ ,పర్స శ్రీను , గోవిందాద్రి సేవాదళ్ సభ్యులు, అడీక రంజిత్ ,యాట ప్రతాప్, సాయి ,అరుణ్ స్వామి, పాల్గొన్నారు.

## సైకాలజీలో కె.రాధకు డాక్టరేట్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్లోని లాల్ బహదూర్ బీ.ఈ.డి. కళాశాలకు చెందిన సీనియర్ అధ్యాపకురాలు కె. రాధకు మధ్యప్రదేశ్ భోపాల్ కు చెందిన మానస సరోవర్ గ్లోబల్ యూనివర్సిటీ సైకాలజీ విభాగంలో డాక్టరేట్ ప్రధానం చేసింది. డాక్టర్ కె. రాధ 2021లో ప్రవేశ పరీక్ష ద్వారా పీ.హెచ్. డి .లో ప్రవేశం పొందారు. అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ .పి. రంజిత్ కుమార్ పర్యవేక్షణలో "ఎఫికసి ఆఫ్ కౌన్సిలింగ్ ఇంటర్వెన్షన్ ఫర్ రెడ్యూసింగ్ సైకో సోషల్ ఇష్యూస్ విత్ స్పెషల్ రెఫరెన్స్ టు టీనేజర్స్"అనే అంశంపై పరిశోధనాత్మక గ్రంధాన్ని సమర్పించారు. తన పరిశోధనలో టీనేజర్స్ ఎదుర్కొనే సమస్యలు, వారి సామాజిక, మానసిక సర్దుబాటు ను గూర్చి వివరించారు.ఈ సందర్భంగా డాక్టర్ రాధ మాట్లాడుతూ నేటితరం యువతకు కౌన్సిలింగ్ అత్యంత ముఖ్యమని, వారి మానసిక ఎదుగుదలకు, ఒత్తిడి నియంత్రణకు పాఠశాల స్థాయి నుండే కౌన్సిలింగ్ అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకోసం లాభాపేక్ష లేకుండా తన వంతు కృషి చేస్తానని డాక్టర్. రాధ పేర్కొన్నారు.ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ .వి. రామచంద్ర%శీ %వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ గోపాలచార్యులు సెక్రటరీ బి. ఎన్. రాజేశ్వర్ కళాశాల చైర్మన్. బి. శ్యాంసుందర్ ,సెక్రటరీ ప్రేమ్ కుమార్ రెడ్డి , ట్రెజరర్. డాక్టర్ .సూర్య కుమార్ ,ఓ .జి ఏ. మెంబర్ ఓయూ ప్రొఫెసర్ డాక్టర్ బి. రాజ్ కుమార్ ,ప్రముఖ జ్యోతిష్య పండితులు డాక్టర్. కాళేశ్వరం సుమన్ శర్మ గారు,తోటి సిబ్బంది, బంధుమిత్రులు అభినందనలు తెలిపారు.

## రుద్రంగి 2 అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి బాట కార్యక్రమం



నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రుద్రంగి సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా రుద్రంగి గ్రామ పరిధిలో భాగంగా రుద్రంగి 2 అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత మాట్లాడుతూ మూడు నుంచి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని తెలియజేశారు అంగన్వాడి యొక్క సేవలను ఉపయోగించుకోవాలని అదేవిధంగా పిల్లల యొక్క ఐదు రకాల అభివృద్ధిలు అనగా శారీరక మానసిక సామాజిక భావోద్వేగా సృజనాత్మకత మరియు భాషా భివృద్ధులు జరుగుతాయని తెలియజేశారు. అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించే కార్యక్రమాల ద్వారా ప్రత్యక్ష అనుభవాల ద్వారా పిల్లలు నేర్చుకుంటారు అని తెలియజేశారు. అదేవిధంగా పిల్లలకు పోషకాహారంతో కూడిన భోజనం మరియు ఫ్రీ స్కూల్ బుక్స్ ఉచితంగా ఇవ్వబడతాయి మరియు యూనిఫామ్స్ కూడా ఇవ్వబడుతాయని తెలియజేయడం జరిగింది. ఇటి కార్యక్రమంలో భాగంగా పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం జరిగింది మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది. రుద్రంగి మండలంలోని వివిధ గ్రామాల్లో కూడా అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ మంజుల జ్యోతి శారద అనసూయ కవిత సరిత పద్మ నీలా అరుణ అంజలీదేవి రజిత సువర్ణ నీలిమ వసంత సుమిత మరియు ప్రైమరీ స్కూల్ టీచర్స్ శ్యామల భార్గవి మరియు పిల్లల తల్లులు పాల్గొనడం జరిగింది.

## అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని అంగన్వాడీ కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ప్రారంభం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్క ఆదేశాల మేరకు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని కామారెడ్డి జిల్లాలో దోమకొండ ప్రాజెక్ట్ మాచరెడ్డి మండలం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకి ఎగ్ బిర్యానీ వండి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందించడం జరిగింది. కిచెన్ గార్డెనింగ్ లో భాగంగా బీర సొర కాకర వంటి తీగజాతి మొక్కలను జిల్లా కలెక్టర్ నాటారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అంగన్వాడి సెంటర్లో న్యూట్రి గార్డెన్ మరియు కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని, పిల్లల పౌష్టికాహారం ఉద్దేశించి పోషణ అభియాన్ లో సరైన డేటా ఇవ్వాలని బాలింతలు, గర్భవతులు పౌష్టికాహారాన్ని విధిగా స్వీకరించాలని దీనికి తగిన ఏర్పాట్లు అంగన్వాడి అధికారులు టీచర్లు సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రతి అంగన్వాడీ సెంటర్లో ఎలక్ట్రిసిటీ, డ్రింకింగ్ వాటర్ మరియు టాయిలెట్ ఫెసిలిటీ ఉండాలని ఇందుకుగాను సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రీ స్కూల్ పిల్లలు 100% అటెండ్ అయ్యేలా చూడాలని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిల్లలతొ ఏబీసీడీ చెప్పించారు. పిల్లలతో సెల్ఫి విత్ అంగన్వాడీ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ఎంపీడీవో, ఎంఈఓ తదితరులు పాల్గొన్నారు.

## మహోద్యమంలా వనమహోత్సవం!

**రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణతో పాటు వన మహోత్సవం 2025 పోస్టరు ఆవిష్కరించిన మంత్రి**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టదలిచిన వనమహోత్సవం కార్యక్రమాన్ని ఫారెస్టు డిపార్టుమెంటు అధికారులు మహోద్యమంలా తీసుకొని ముందుకు వెళ్ళాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ చెప్పారు. వృక్షో రక్షిత రక్షితః నినాదాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన అవసరం ఉందని ఆమె పునరుద్ఘాటించారు. వన మహోత్సవం-2025 పోస్టరు బుధవారం జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో ఆవిష్కరించారు. పోస్టరు ఆవిష్కరణలో తెలంగాణ అటవీ ప్రధాన సంరక్షిణాధికారిణి (%ూజజఖీ ఎశీటట%) డాక్టర్ సువర్ణ, సీసీఎఫ్ ప్రియాంక వర్గీస్, సోషల్ ఫారెస్టు రామలింగం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ... ఈ ఏడాది తలపెట్టబోయే వనమహోత్సవ కార్యక్రమం వంద శాతం విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. అన్నివర్గాల వారు ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. నాటిన ప్రతీ మొక్కను బతికించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. నాటిన మొక్కలకు నీటి సదుపాయం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పండ్ల మొక్కలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. జిల్లాల్లో జూన్, జూలై, ఆగస్టు మాసాల్లో మొక్కలు నాటేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్ళాలని సూచించారు. 2024 సంవత్సరం డిపార్టుమెంటు వారీగా, డిస్టిక్ వారీగా రాష్ట్రవ్యాప్తంగా 20.02 కోట్ల మొక్కలు నాటాలని ప్రణాళికలు వేసుకోగా... 19.04 కోట్లు నాటినట్టు మంత్రి సురేఖ గుర్తు చేశారు. 95 శాతం మేరకు అంచనాలు రీచ్ అయినట్టు వెల్లడించారు. ఈ సారి 100 శాతం మనం పెట్టుకున్న టార్గెట్ రీచ్ కావాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి గ్రామంలో వన నర్సరీల ద్వారా మొక్కలు పెంచి అదే గ్రామంలో నాటించడానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. గతంలో ఎదురైన అనుభవాలు, తప్పిదాలు పునరావృత్తం కాకుండా అవసరమైన జాగ్రత్తలను అధికారులు తీసుకోవాలన్నారు. ప్రతీ ఇంటికి మొక్కలు ఇచ్చి నాటేందుకు ప్రోత్సహించాలని చెప్పారు. ప్రజలు అడిగిన మొక్కలను అందజేయడానికి అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ఇండ్లలో ప్రధానంగా పెంచే గులాబీ, మందార, సీతాఫలం, జామ, ఉసిరి, అల్ల నేరేడు, మునగ, కానుగ, తులసి, ఈత మొక్కలతో పాటు పలు ఔషద మొక్కలు, పూల మొక్కలను సిద్ధం చేయాలని ఆదేశించారు. పూల మొక్కలను ప్రభుత్వ స్థలాలు, రహదారులకు ఇరువైపులా, పొలం, చెరువు గట్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, కమ్యూనిటీ కేంద్రాలు, వైద్య శాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ఆవరణల్లో నాటేందుకు ప్రణాళిక రూపొందించాలని మంత్రి సురేఖ ఆదేశించారు. గతం కంటే ఈసారి మాన్ సూన్ ముందే వచ్చిందని... ఈ నేపథ్యంలో అందరూ సన్నద్ధంగా ఉండాలన్నారు. ఏ ఏరియాలో ఎటువంటి చెట్లు నాటాలో గుర్తించి ఆ విధంగా ముందుకు వెళ్ళాలని మంత్రి సూచించారు. ఈ దఫా వనమహోత్సవంలో ఈత, తాటి, వేప, చింత, కుంకుడు మొక్కలు నాటించాలన్నారు. పెద్ద ఎత్తున మొక్కలు నాటిన వారికి గుర్తించి ప్రోత్సాహకాలు ఇవ్వాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. మొక్కల పెంపకంలో ప్రత్యేకంగా కృషి చేసిన వారికి పలు విధాలుగా గుర్తింపు ఇవ్వాలని అటవీ శాఖ ఉన్నతాధికారులకు చెప్పారు.

## ప్రజా ప్రభుత్వంలోనే ప్రజల సమస్యలు పరిష్కారం

**గాంధీ భవన్‌లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ.**

**తమపై ఉన్న నమ్మకం వల్లే ఈ కార్యక్రమానికి విశేష స్పందన అంటూ ఉద్ఘాటన.**





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రజా ప్రభుత్వంలోనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ హాజరయ్యారు. సామాన్య ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరై మంత్రి సురేఖకి పలు సమస్యలపై దరఖాస్తులు, ఫిర్యాదులు అందజేశారు. దాదాపు 110 సమస్యలు మంత్రి దృష్టికి వచ్చాయి. వాటిని ఆమె అక్కడికక్కడే పరిష్కరించారు. అనంతరం ఆమె మీడియా మాట్లాడుతూ తమపై, తమ ప్రభుత్వంపై ఉన్న నమ్మకం వల్లే ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని మంత్రి సురేఖ ఉద్ఘాటించారు. ప్రధానంగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఫించన్లు, రాజీవ్ యువ వికాసం, రెవెన్యూ, తదితర సమస్యలపై ప్రజలు దరఖాస్తులు వచ్చినట్టు చెప్పారు. దరఖాస్తులకు స్వీకరించినప్పుడు మంత్రి సురేఖ ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరంగల్, సిద్దిపేట, సంగారెడ్డి, హైదరాబాద్ అధికారులతో పాటు ఇతర పోలీసు అధికారులకు వెంటనే ఫోన్ చేసి వాటిని పరిష్కరించాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. మొత్తం 110 దరఖాస్తులను మంత్రి ప్రజల నుంచి స్వీకరించగా, అందులో దాదాపు అన్ని సమస్యలు మంత్రి పరిష్కరించారు. ప్రజా ప్రభుత్వం ప్రజల కోసమే ఉన్నదని మంత్రి సురేఖ వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం... ప్రజల ఆకాంక్షల మేరకు నడుచుకుంటుందన్నారు. రాష్ట్ర ప్రజలిచ్చిన ఈ అవకాశాన్ని తాము సద్వినియోగం చేసుకుంటున్నామని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ అందరి సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు పోతున్నారని. తాము గత పాలకుల్లా నిరంకుశంతో ఉండబోమని చెప్పారు. తమ ప్రభుత్వం ప్రజాస్వామ్యయుతంగా వ్యవరిస్తుందని, మహాత్మా జ్యోతిబాపూలే భవన్ తో పాటు జిల్లాల్లో ప్రజా వాణి ద్వారా ప్రజల వినతిపత్రాలను స్వీకరించి వారి సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించిట్టు చెప్పారు.

## జాతీయ రహదారి 163ని ప్రమాద రహితంగా మార్చాలన్నదే నా ముఖ్య ఉద్దేశ్యం



**గత పాలకుల నిర్లక్ష్యం వల్లే ప్రజలు ప్రమాదాల బారినపడ్డారు.**

**వాటిని సరిచేసేందుకు చర్యలు తీసుకుంటున్న.**



స్టేషన్ ఘనపూర్ నీలగిరి వార్త.

జాతీయ రహదారి పై ప్రమాదాల నివారణతో పాటు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తెలిపారు.జాతీయ రహదారి 163పై స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని 5గ్రామాలలో ( నిడిగొండ, చాగల్, ఘనపూర్, చిన్నపెండ్యాల, కరుణాపురం) మంజూరు అయిన 5 ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ల నిర్మాణానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు, నేషనల్ హైవే అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలోపర్యటించి స్థల పరిశీలన చేశారు. అలాగే చిన్నపెండ్యాల గ్రామంలో జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ జాతీయ రహదారి 163 హైదరాబాద్ నుండి భూపాలపట్నం రోడ్డుపైన జనగామ నుండి కరుణాపురం వరకు సరైన రోడ్ సేఫ్టీ చర్యలు తీసుకోకపోవడం వలన అనేక ప్రమాదాలు జరిగాయన్నారు. జాతీయ రహదారి 163 పైన ప్రమాదాలు జరిగే స్థలాలను గుర్తించి సేఫ్టీ మేజర్స్ తీసుకోవాలని అధికారులను కోరడం జరిగిందని తెలియజేసారు. అందులో భాగంగా సెంట్రల్ లైటింగ్ గ్రామాల వద్ద ఫుటోవర్ బ్రిడ్జిలు మరియు జనగామ నుండి కరుణాపురం వరకు రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్డు పూర్తి చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గట్కరి గారి కి మరియు నేషనల్ హైవే అధికారులను కోరడం జరిగిందన్నారు. తన విజ్ఞప్తు ల పట్ల స్పందించిన అధికారులు నెల వ్యవధిలోనే చిన్న పెండ్యాల వద్ద సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి పనులు పూర్తి చేశారన్నారు. నిడిగొండ, చాగల్, ఘనపూర్, చిన్నపెండ్యాల, కరుణాపురం గ్రామాల వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను 5కోట్ల 29లక్షలతో మంజూరు చేసి పనులు ప్రారంభించబోతున్నామని పేర్కొన్నారు. ఆ పనులను ప్రారంభించడానికి స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి నేషనల్ హైవే అధికారులతో కలిసి స్థల పరిశీలన చేయడం జరిగిందన్నారు. చాగల్ నుండి కరుణాపురం వరకు రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్డు వేయడానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. సర్వీస్ రోడ్డు నిర్మాణానికి 71కోట్ల 60లక్షలతో మంజూరు వచ్చిందని త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయాని తెలిపారు. రెండవ దశలో చాగల్ నుండి జనగామ వరకు సర్వీస్ రోడ్డు ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు పంపించి అతి త్వరలో మంజూరు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. జాతీయ రహదారి 163 పైన ప్రమాదాలను అరికట్టాలని ప్రజలకు మెరుగైన సేవలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్ భాను ప్రసాద్, టెక్నికల్ ఆఫీసర్ లింగయ్య, ఆర్ అండ్ బి ఈ ఈ శ్రీధర్ రెడ్డి, డిఈ సతీష్ కుమార్ ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్లాను పరామర్శించిన ఎంపీ రవిచంద్ర



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రమాదవశాత్తు గాయపడి ఆస్పత్రిలో చేరిన ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డిని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు పరామర్శించారు. ప్రమాదవశాత్తు కాలుకు గాయమై సోమాజీగూడ యశోదా ఆస్పత్రిలో చేరిన పల్లాను బుధవారం మధ్యాహ్నం కేసీఆర్ పరామర్శించి, మరింత మెరుగైన వైద్య సేవలు అందించాల్సిందిగా వైద్యులకు కోరారు.ఈ సందర్భంగా కేసీఆర్ వెంట మాజీ మంత్రులు హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, ఎంపీ రవిచంద్ర, మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్ కుమార్,జోగినపల్లి సంతోష్ కుమార్ తదితర ప్రముఖులు ఉన్నారు.

## ఎంపీ వద్దిరాజు కేసీఆర్‌తో



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పినాకి చంద్రఘోస్ ముందు హాజరయ్యేందుకు బయలుదేరిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు..ఎర్రవెల్లి నివాసం నుంచి బయలుదేరిన ఆయన వెంట బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ తదితర ప్రముఖులు ఉన్నారు.

## 257 మంది మిత్ర వాలంటీర్స్‌కు ప్రాక్టికల్స్‌తో అవగాహన కార్యక్రమం




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గురువారం హనుమకొండ జిల్లాలో శిక్షణ పొందుతున్న సుమారు 257 మంది ఆపద మిత్ర వాలంటీర్స్‌కు వరదల సమయం లో చిక్కున్న వారికి బోటు సహాయం తో ఏవిధంగా సహాయ పడతామో ప్రాక్టికల్ గా చూపిస్తూ వారికి అవగాహన తో పాటు వారిని కూడా ఇన్వాల్వ్ చేసి వారితో చేయించడం జరిగినది.ఈ కార్యక్రమం హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరుగుతుంది.రేపటితో ముగుస్తుందనీ తెలిపారు.

## జస్టిస్ పీసీ ఘోష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ నీలగిరి వార్త.

హనుమకొండ సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ హనుమకొండలోని హరిత కాకతీయ హొటల్ కు బుధవారం చేరుకోగా హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జస్టిస్ పిసి ఘోష్ ను కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా మాదిగ సేవా సమితి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

గర్గుల గ్రామానికి చెందిన నిమ్మ నరసయ్య పక్షపాతంతో బాధపడుతూ గత కొద్దిరోజుల క్రితం చనిపోవడం జరిగింది . అతని కుటుంబానికి అండగా మేమున్నామంటూ కామారెడ్డి జిల్లా మాదిగ సేవా సమితి సభ్యులు తమకు తోచినంత సహాయం చేయగా 3000 రూపాయలు అతని కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాదిగ సేవా సమితి సభ్యులు కామారెడ్డి మరిపల్లి అరుణ్, మరియు గర్గుల్ గ్రామానికి చెందిన చిట్టపురం శంకర్, సింగరాయపల్లి శివోల మల్లేష్, గర్గుల్ గ్రామానికి చెందిన మాదిగ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.



## టాస్క్ ఫోర్స్ అధికారుల తనిఖీలు

### భయంతో ఫర్టిలైజర్ దుకాణాల మూసివేత



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

జిల్లా కేంద్రంలో టాస్క్ ఫోర్స్ అధికారుల బృందం తనిఖీలు నిర్వహిస్తుందన్న సమాచారం మేరకు ఫర్టిలైజర్స్ దుకాణాల యజమానులు తమ దుకాణాలను మూసివేశారు. అసలే కరెక్ట్ సీజన్ ప్రారంభం కావడంతో విత్తనాలు, ఎరువుల కోసం వచ్చిన రైతులు దుకాణాలు మూసి ఉ ండడంతో సాయంత్రం వరకు దుకాణాల ఎదుటే వేచి ఉన్నారు. సాయంత్రం నాలుగు గంటల వరకు కూడా దుకాణాలు తెరుచుకోకపోవడంతో విసిగిపోయిన రైతులు ఆందోళన నిర్వహించారు. దీంతో సమాచారం అందుకున్న దుకాణాల యజమానులు హుటాహుటిన చేరుకుని తమ దుకాణాలను తెరిచారు. తప్పులు బయటపడతాయనేనా... జిల్లాలో నకిలీ విత్తనాల విక్రయాలు జరుగుతున్నాయనే ప్రచారం నేపథ్యంలో ఫర్టిలైజర్ దుకాణాలు మూసివేయడం తీవ్ర చర్చకు దారితీసింది. నకిలీ విత్తనాల విక్రయాలు జరగకుంటే వ్యాపారులు అధికారులను చూసి భయపడాల్సిన అవసరమేముందని రైతులు ప్రశ్నిస్తున్నారు. నకిలీ విత్తనాలు అమ్ముతున్నారా లేక కాలం చెల్లిన విత్తనాలు అమ్ముతున్నారా ఇతర మరేవైనా కారణాలు ఉన్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయమై వ్యవసాయ అధికారులను వివరణ కోరగా దుకాణాలు మూసి ఉంచిన విషయం తమకు తెలియదని సమాధానం ఇచ్చారు.

## ఇంద్రకరణ్ రెడ్డికి శుభాకాంక్షలు తెల్పిన కామారెడ్డి కాంగ్రెస్ నాయకులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

మండలంలోని రామేశ్వరపల్లి గ్రామానికి చెందిన బద్దం ఇంద్రకరణ్ రెడ్డి టిపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమకమైనందున మర్యాదపూర్వకంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్ తో డిసిసి నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ చంద్రా గౌడ్ లు కలిసి శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. అయన పార్టీకి చేసిన సేవలను గుర్తించి పదవి రావడానికి కృషి చేసిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ సెల్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు దయాకర్ రెడ్డి,బాపూరెడ్డి,మాజీ సర్పంచ్ నర్సింలు, సాజిద్, ఆంజనేయులు,బాబు ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బూరుగుపల్లి విలాసాగర్ అంగన్వాడి కేంద్రాలలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం





నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల శంకరమ్మ ఆధ్వర్యంలో కార్యక్రమాలు రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం బూరుగుపల్లి విలాసాగర్ అనంతపల్లి లో ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య మరియు సూపర్వైజర్ నిర్మల శంకరమ్మ ఆదేశాల మేరకు పదవ తేదీ నుండి 17 వరకు జరిగే బడిబాట కార్యక్రమం అమ్మ మాట అంగన్వాడి బాట ప్రోగ్రాం చేయడం జరిగింది బూరుగుపల్లి లో సూపర్వైజర్ నిర్మల ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం నిర్వహించి నారు అంగన్వాడి టీచర్లు పుష్పలత రాజేశ్వరి స్కూల్ ఉపాధ్యాయుడు శ్రీకాంత్ మరియు విలాసాగర్ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మిడిదొడ్డి శ్రీనివాస్ ప్రభుత్వ స్కూల్ పీఈటి ప్రభాకర్ అంగన్వాడి టీచర్లు వజ్రమ్మ శైలజ కవిత లక్ష్మి రాజేశ్వరి ఆయమ్మలు మిగతా తల్లులు హాజరైనరు ప్రైవేటు వద్దు అంగన్వాడే ముద్దు అనే నినాదాలతో ర్యాలీ తీయడం జరిగింది అని తెలిపారు.

## ప్రభుత్వ వైద్యశాలలో రక్తదాన శిబిరం

### ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా..

### ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు..



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

ప్రపంచ రక్తదాతల దినోత్సవం జూన్ 14 ను పురస్కరించుకుని శనివారం రోజున ప్రభుత్వ వైద్యశాలలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ సేవాదళ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాలలోని పేషంట్ల కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు తెలియజేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ బాలు, జమీల్ లు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా 304.7 మిలియన్ యూనిట్ల రక్తం అవసరం ఉండగా 272.3 మిలియన్ యూనిట్ల రక్తం మాత్రమే అందుబాటులో ఉందని దీని వలన సకాలంలో రక్తం దొరకక చాలా మంది ప్రాణాలను కోల్పోవడం జరుగుతుంది అని అన్నారు. 2025 ప్రపంచ రక్తదాతల దినోత్సవం నినాదంగా రక్తదానం చేద్దాం ఆశను పంచుకుందాం, కలిసి మనం ప్రాణాలను కాపాడుకుందాం అనే నినాదంతో ముందుకు సాగాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనలు చేసింది అని అన్నారు. ఉదయం 09 గంటల నుండి మధ్యాహ్నం 01 గంటల వరకు శిబిరం ప్రభుత్వ వైద్యశాల కామారెడ్డిలో కొనసాగుతుంది అని అన్నారు. రక్తదానం చేసిన ప్రతి రక్త దాతకు ప్రశంస పత్రాలను,కీ చైన్ ను అందజేస్తామని తెలియజేశారు. రక్తదానం చేయాలనుకున్న రక్తదాతలు ఈ నెంబర్లను 9492874006,8897349872 సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కర్షక్ బి.ఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ కె రషీద్,కామారెడ్డి రక్తదాతల సమూహ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్ పాల్గొనడం జరిగింది.

## మూలవాగు పక్కన వంశరాజుల గోత్రాల కుటుంబాలకు స్మశానవాటిక దారికి అడ్డు

### సీపీఐ పార్టీ ఇంచార్జ్ కడారి రాములు





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ఏమ్మెల్యే గెస్ట్ హౌస్ వద్ద మూలవాగు పక్కన వంశరాజుల గోత్రాల కుటుంబాలకు చెందినటువంటి న్యూఅర్బన్ కాలనీ వాసులు గత 50 ఏళ్లుగా పట్వారి సుధాకర్ రావు ఇచ్చినటువంటి 5 ఎకరాల స్థలంలో గత 50 సంవత్సరాలుగా శవాలను పూడ్చుతూ స్థలాన్ని బొందల గడ్డగా వాడుకుంటున్నారు. ఈ మధ్యకాలంలో కొంతమంది ఈ స్థలం మీద కన్నేసి తోవ లేకుండా చేసి న్యూఅర్బన్ కాలనీ వాసులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వేములవాడ నియోజకవర్గ సీపీఐ పార్టీ ఇంచార్జ్ కడారి. రాములు అన్నారు స్మశానవాటిక స్థలంలోకి వెళ్లకుండా కొంతమంది అడ్డుగోడ కట్టి ఇబ్బందులకు గురిచేస్తున్న విషయమై ఎమ్మార్వో ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ స్వయంగా పరిశీలన చేసి స్మశానవాటిక స్థలంకు వెళ్ళడానికి తొవ్వ ఉండేలా చూడాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వావిలాల రాజయ్య, వావిలాల. శంకర్ వావిలాల. పోచయ్య వావిలాల వెంకటి గడ్డల. రాజయ్య వేల్పుల దుర్గయ్యతోట. మల్లయ్య తోట. ఎల్లయ్య రాములయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ మీట్ నిర్వహించిన నూతన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ నాపై నమ్మకంతో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వానికి, రాష్ట్ర నాయకత్వానికి హృదయ పూర్వక కృతజ్ఞతలు.

ఇది నాకు పదవి అని కాకుండా పార్టీ నాపై పెట్టిన బాధ్యతగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి...నాయకులు, కార్యకర్తల తో కలిసి కృషి చేస్తాను, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, అభివృద్ధి కోసం అహోర్నిషలు కృషి చేస్తాను. రాహుల్ గాంధీ ఆలోచనతో ఇప్పటికే రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, బీసీ కులగణన చేసి తెలంగాణ సర్కార్ దేశానికి ఆదర్శంగా నిలిచింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తాను. నాపై నమ్మకంతో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన కాంగ్రెస్ అధిష్టానంకు ధన్యవాదములు. పార్టీ బలోపేతానికి, తెలంగాణ పీసీసీ, ఎఐసీసి ఇచ్చే కార్యక్రమాలు తుచా తప్పకుండ అమలు చేయడంతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ తన వంతు కృషి చేస్తాను. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కి, తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ కి, సీఎం రేవంత్ రెడ్డి కి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణరావ్ కి, రాష్ట్ర, జిల్లా నాయకత్వంకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపుకు ముఖ్యం గా సర్పంచ్ నుంచి మొదలుకొని ఎంపిటిసి, జడ్పిటిసి, మునిసిపల్ ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేస్తాను. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర, జాతీయ నాయకత్వం కు రుణ పడి ఉంటాను. కామారెడ్డి ప్రాంతం అభివృద్ధి కోసం, సమస్యల పరిష్కారం కోసం సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ ల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది. కామారెడ్డి పట్టణ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళిక ద్వారా అభివృద్ధి నిధులు తీసుకొచ్చేలా కృషి చేస్తాను అని తెలిపారు.

## కరాటే ఆత్మ రక్షణకు దోహదం వేములవాడ టౌన్ సీఐ వీరప్రసాద్

### ఓకిన వా కరాటే స్కూల్ ఆధ్వర్యంలో బెల్ట్‌ల గ్రేడింగ్ టెస్ట్ ప్రోగ్రాం





నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

కరాటే ఆత్మ రక్షణకు ఎంతో దోహదపడుతుందని వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ బి. వీరప్రసాద్ అన్నారు. బుధవారం వేములవాడ పట్టణ స్థానిక మహాదేవ్ ఫంక్షన్ హాల్ లో ఓకినవా సీనియర్ కరాటే మాస్టర్ అబ్దుల్ మన్నాన్ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపులో శిక్షణ పొందిన విద్యార్థులకు కరాటే గ్రేడింగ్ టెస్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 80మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని పలు రకాల బెల్ట్స్ సాధించారు. ఈ కార్యక్రమానికి టౌన్ ఇన్స్పెక్టర్ బి. వీరప్రసాద్ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వల్ల పిల్లలు శారీరకంగా మానసికంగా దృఢంగా వుంటారన్నారు. అమ్మాయిలు తమను తాము రక్షించుకోవడానికి కరాటే ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. కరాటే కి ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రుల తో పాటు కరాటే శిక్షణ ఇస్తున్న మాస్టర్ మన్నాన్ ను అభినందించారు. కాంగ్రెస్ నాయకుడు మైలారం రాము మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వల్ల పిల్లలకు ఉద్యోగాల్లో క్రీడ కోటాలో రెండు శాతం రిజర్వేషన్ లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో కరాటే కోచర్ లు లో లోపు రాజు, కనికరపు రాజశేఖర్ అనుగుల వర్షిత్, ప్రతాప రిషిక్ తేజ, గుడిసెసూర్య జయచంద్ర పాల్గొన్నారు.

## టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గడ్డం చంద్ర శేఖర్ రెడ్డి నియామకం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:



తెలంగాణ పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గడ్డం చంద్ర శేఖర్ రెడ్డి నియామకమైన సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తా వద్ద టపాసులు పేల్చి, స్వీట్స్ పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు పాత శివకృష్ణ మూర్తి, పంపరి శ్రీనివాస్, చాట్ల వంశీ కృష్ణ, సలీమ్, సాయిబాబా, మహేష్, రాంమోహన్, జూలూరి సుధాకర్, సుగుణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గ్యార సాయిలు, కాంగ్రెస్ నాయకులు, క్రిడా సభ్యులు, సూర్య బాయ్ యూత్, జీసీఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వృద్ధుని ఆత్మహత్య

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎల్లారెడ్డి మండలం గండి మాసానిపేట్ గ్రామానికి చెందిన తీర్చి బాలయ్యకు భార్య, సంతానం లేకపోవడంతో గత కొన్ని సంవత్సరాల నుండి తన అన్న కొడుకులైనా తీర్చి సాయిలు, తీర్చి శేఖర్ ఇంటి వద్ద ఉంటున్నాడు. గత కొన్ని రోజుల నుండి బాలయ్యకు ఆరోగ్యం సహకరించకపోవడంతో ఇంటి ముందే మలమూత్ర విసర్జనలు చేస్తున్నాడు ఈ విధంగానే ఈ నెల తేదీ 9వ తారీఖు నాడు కూడా సాయిలు ఇంటిముందు బాలయ్య మలమూత్ర విసర్జన చేయగా ఇట్టి విషయంలో సాయిలు మందలించినాడు ఇట్టి విషయం మనసులో పెట్టుకొని బాలయ్య మనస్తాపం చెంది క్షణిక ఆవేశంలో ఇంట్లో ఎవరికి చెప్పకుండా గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ స్కూల్ నందు కొత్తగా నిర్మిస్తున్న భవనం పిల్లర్ కు తాడుతో ఉరి వేసుకొని చనిపోయినాడు అని మృతుని అన్న కొడుకైన శేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## ఎంప్టీ సెక్షన్ ఏఆర్ కానిస్టేబుల్స్‌కు కౌన్సిలింగ్ ద్వారా బదిలి ప్రక్రియ నిర్వహించిన జిల్లా ఎస్పీ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

35 మంది సివిల్ మరియు 07 మంది ఎంప్టీ సెక్షన్ ఏఆర్ కానిస్టేబుల్స్ కు కౌన్సిలింగ్ ద్వారా బదిలి ప్రక్రియ నిర్వహించిన జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర.తేది : 11-06 -2025 నాడు కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్స్ వాడ సబ్ డివిజినల్ పరిధిలోని " సివిల్ కానిస్టేబుల్స్. మరియు ఎంప్టీ సెక్షన్ ఏఆర్ కానిస్టేబుల్స్ లకు జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో అడ్మినిస్ట్రేషన్ గ్రౌండ్స్ క్రింద బదిలీల ప్రక్రియ నిర్వహించడం జరిగింది. 5 సంఎం సర్వీసు పూర్తి చేసిన 35 మంది కానిస్టేబుల్స్ మరియు 07 మంది ఎంప్టీ సెక్షన్ ఏఆర్ కానిస్టేబుల్స్ లకు జిల్లా ఎస్పి వారితో వివరంగా మాట్లాడి వారి విల్లింగ్ స్టేషన్లు, స్పౌస్, సీనియారిటీని, ఆరోగ్య పరిస్థితులను మరియు సర్వీస్ రికార్డును పరిగణలోకి తీసుకొని కౌన్సిలింగ్ పద్ధతిలో పారదర్శకంగా బదిలి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ కానిస్టేబుల్స్ ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో తమకు కేటాయించిన పోలీస్ స్టేషన్‌లలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. విధుల్లో క్రమశిక్షణతో పాటు నిబద్ధత, నిజాయితీ ఉండాలని స్పష్టం చేశారు. పోలీస్ ఉద్యోగంలో క్రమశిక్షణకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ఒక్కరి తప్పు మొత్తం శాఖపై ప్రభావం చూపుతుందని గుర్తు చేశారు. అందువల్ల కానిస్టేబుల్స్ లు జాగ్రత్తగా, నీతి మరియు నిజాయితీతో విధులు నిర్వహించి, ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని, తమకు కేటాయించిన విభాగాల్లో నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాలని ఎస్పి సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి కె. నరసింహారెడ్డి, ఏఆర్ డీఎస్పి యాకూబ్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ తిరుపయ్య, ఆర్ఐ లు నవీన్ కుమార్, కృష్ణ మరియు కానిస్టేబుల్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న గాదె తిరుపతి

### - కళ్ళు లేని అభాగ్యుడుకి గూడు కల్పించి ఆదుకున్న మాజీ కౌన్సిలర్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎల్లారెడ్డి పట్టణంలో ఆ వ్యక్తికి కళ్ళు లేవుకుటుంబ సభ్యులు ఎవరు లేరు... పైగా ఉన్న ఇల్లు ఇటీవల కురిసిన వర్షానికి కూలిపోయింది.. దిక్కుతోచని స్థితిలో ఉన్న అభాగ్యుడికి... నేనున్నానంటూ ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన.. 9వ వార్డు మాజీ కౌన్సిలర్ గాదె విజయలక్ష్మి తిరుపతి ఆదుకున్నాడు. ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన గోపని రాములు అనే 80 ఏళ్లవృద్ధుడు తొమ్మిదవ వార్డు పరిధిలో తన నివాసంలో నివసిస్తున్నాడు. ఈయనకు వారి కుటుంబ సభ్యులు ఎవరూ లేరు. పైగా గత పదేళ్లుగా అతడికి రెండు కళ్ళు కనిపించవు.. ఇలాంటి పరిస్థితుల్లో కాలం వెళ్ళదిస్తున్న ఆయనకు.. ఇటీవల కురిసిన వర్షానికి ఉన్న ఇల్లు కాస్త కొద్ది కొద్దిగా పూర్తిగా కూలిపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న ఆయన్ను... ఆ వార్డు మాజీ కౌన్సిలర్ గాదే విజయలక్ష్మి తిరుపతి... ఆ వృద్ధుడు ని శిథిలావస్థలో ఉన్న ఇంటి నుంచి కిరాయి ఇంట్లోకి తరలించి ఇకపై ప్రతీ నెల కిరాయి సైతం బరిస్తానని చెప్పారు. అలాగే మున్సిపల్ అధికారుల సహాయంతో వృద్ధుడి బాధను చూసి చలించిపోయి కిరాయి ఇంట్లోకి తరలించినట్లు మాజీ కౌన్సిలర్ గాదె విజయలక్ష్మి తిరుపతి తెలిపారు.



## వేములవాడ శాత్రజుపల్లి అనుపురం తేట్టేకుంట చంద్రగిరి అంగన్వాడి సెంటర్లో అమ్మ మాట అంగన్వాడి బాట




నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

10 నుండి 17 వరకు జరిగే బడిబాట కార్యక్రమం అమ్మ మాట అంగన్వాడి బాట రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ వేములవాడ శాత్రజుపల్లి అనుపురం తేట్టేకుంట చంద్రగిరి అంగన్వాడి కార్యాలయంలో ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య మరియు సూపర్వైజర్ అంజమ్మ ఆదేశాల మేరకు పదవ తేదీ నుండి 17 వరకు జరిగే బడిబాట కార్యక్రమం అమ్మ మాట అంగన్వాడి బాట ప్రోగ్రాం చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో అంగన్వాడి టీచర్లు వేములవాడ మార్కండేయ నగర్ బి జ్యోతి శాత్రజుపల్లి అరుణ జ్యోతి లక్ష్మినర్సమ్మ అనుపురం విమల ఉజ్వల చంద్రగిరి పద్మ తేట్టేకుంట మల్లేశ్వరి శాత్రాజపల్లిలో డాక్టర్ స్వప్న ఏఎన్ఎం రెబ్కా శ్రీలత ఆశ వర్కర్ వసంత హెల్త్ సూపర్వైజర్ రాజయ్య పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. ఆయమ్మలు మిగతా తల్లులు హాజరైనరు ప్రైవేటు వద్దు అంగన్వాడే ముద్దు అనే నినాదాలతో ర్యాలీ తీయడం జరిగింది అంగన్వాడి స్కూళ్లలో మూడు సంవత్సరాల దాటిన పిల్లల కు అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని పరిరక్షణ చేస్తూ చిన్నారులను చూసుకుంటామని మరి యు బాలింతలు గర్భిణీ స్త్రీలకుకూడాపౌష్టిఆహారముఇస్తున్నామనిఅంగన్వాడీ టీచర్లు తెలిపారు.

## విద్యాసంస్థల బస్సు డ్రైవర్లు మరియు యాజమాన్యాలకు అవగాహన కార్యక్రమం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

బుధవారం రోజున ఉదయం 11 గంటలకు లిటిల్ స్కాలర్ స్కూల్స్ కామారెడ్డి నందు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి కే.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో స్కూల్ బస్సు ప్రమాదాలు జరగకుండా డ్రైవర్లు యాజమాన్యాలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్కూల్ వద్ద పిల్లలు రోడ్డు దాటునప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఫిట్నెస్ లేని బస్సులను పిల్లలను తరలించడానికి ఉపయోగించే రాదని ఫిట్నెస్ లేని బస్సులు రోడ్ ఎక్కితే జప్తు చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లాలో ఉన్న 256 స్కూల్ బస్సులలో ఒక 176 బస్సులు ఫిట్నెస్ చెక్ చేయించుకోవడం జరిగిందని, ఇంకా 80 స్కూల్ బస్సులు ఫిట్నెస్ పరీక్షలు చేయించుకోవాలి. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది జె.శ్రీనివాస్, ఆర్.నాగలక్ష్మి, కానిస్టేబుల్స్ హెూంగార్డ్స్ మరియు వందమంది స్కూల్ బస్సు డ్రైవర్లు స్కూల్ యాజమాన్యాలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావుని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ని పరామర్శించిన కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్ , పెన్సిల్వార్ శ్రీకాంత్ , బొడ్ల రాజు పిట్లం. ఇటీవలే అనారోగ్యానికి గురై హాస్పిటల్ లో చికిత్స పొంది కోలుకొని విశ్రాంతి తీసుకుంటున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ని బుధవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఎమ్మెల్యే ఆరోగ్యం, క్షేమ, సమాచారాలు అడిగి తెలుసుకున్నారు.. త్వరగా కోలుకోవాలని అన్నారు.

## బహుముఖ ప్రజ్ఞాశాలి శారద ఇకలేరు

### సీనియర్ పాత్రికేయుడి మాతృమూర్తి మృతి..



నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

బహుముఖ ప్రజ్ఞాశాలి శారదమ్మ ఇకలేరు సికింద్రాబాద్ లోని గుండా ఈశ్వరయ్య పాఠశాలలో తన విద్యాభ్యాస్యాన్ని ప్రారంభించింది. వేములవాడ పట్టణంలోని ఉన్నత పాఠశాలలో ఉన్నత విద్యను అభ్యసించింది. ఆమె అలవోకగా వేలాది పద్యాలను చెప్పగలరు శాస్త్రీయ సంగీతం లో ఆమెకు తెలియని రాగాలు, లయలు లేవు.. ఆమె గొంతు లేత మావి చిగురు తిన్న కోకిల గానంలా ఉంటుంది అమ్మ లేని లోటు మిత్రుడు గౌతమ్ బాబుకే కాదు మా అందరికీ లోటు.. వేములవాడ పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు ఇట్టేడు గౌతమ్ బాబు మాతృమూర్తి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఇట్టేడు శారద(85)బుధవారంమృతి చెందారు. పట్టణంలోని వైకుంఠధామంలో ఆమె అంతక్రియలను వారి కుటుంబ సభ్యులు పట్టణ ప్రముఖుల మధ్యలో నిర్వహించారు. వేములవాడ పట్టణానికి చెందిన ప్రముఖులు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పాత్రికేయులు కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం

- సాహసోపేత నిర్ణయాలతో భారతదేశాన్ని ప్రపంచ అగ్రగామిగా ఏర్పాటు
- ఏళ్ల తరబడి నిరక్షణ కి చరమ గీతం పాడి 370 ఆర్టికల్ రద్దు, రామమందిర నిర్మాణం చేసిన వ్యక్తి మోదీ
- ఆర్మూర్ శాసన సభ్యులు రాకేష్ రెడ్డి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త సుందర్:

కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రధానిగా ప్రమాణం చేసి 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. విలేకరుల సమావేశం అనంతరం బీజేపీ జిల్లా కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది.

ఈ సందర్భంగా ఆర్మూర్ శాసన సభ్యులు రాకేష్ రెడ్డి మాట్లాడుతూ అస్తవ్యస్తంగా ఉన్న భారతదేశాన్ని సస్యశ్యామల దేశంగా తీర్చి దిద్దుతున్న వ్యక్తి మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ అని అన్నారు. 11 సంవత్సరాలుగా దేశాన్ని అన్ని రంగాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం అన్ని వర్గాల ప్రజలు కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందుకుంటున్నాయని అన్నారు. దేశ ప్రజలే తన కుటుంబ సభ్యులుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భావిస్తున్నారని అన్నారు. ఆర్టికల్ 370 రద్దు చేయడమే కాకుండా రామజన్మ భూమిని నిర్మించాడని పేర్కొన్నారు. దేశంలోని అన్ని గ్రామాలకు 90% నిధులను మంజూరు చేసి రోడ్లను వేయడం జరిగిందన్నారు. నరేంద్ర మోడీ కాంగ్రెస్ ప్రభుత్వం కి చరమగీతం పాడి దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాడని పేర్కొన్నారు. విదేశాల్లో ఉన్న 22 వేల మంది భారతీయులను మోడీ భారతదేశానికి తీసుకువచ్చారన్నారు. ప్రతి రంగానికి నిధులను మంజూరు చేస్తూ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నాడని పేర్కొన్నారు. ఇలాంటి వ్యక్తి దేశానికి దొరకడం మన అదృష్టంగా భావించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మారెడ్డి, పైలా కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి లు నరేందర్ రెడ్డి, రవీందర్ రావు, నాయకులు నరేందర్, సురేష్, వేణు, సంతోష్, అనిత, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్,బలమని, హారిక, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ సూచించారు. ఈ దిశగా ఇప్పటికే తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో వివిధ శాఖల సమన్వయంతో నిజామాబాద్ జోన్ పరిధిలో చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు సత్ఫలితాలను అందిస్తున్నాయని అన్నారు. మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు వీలుగా యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో రూపొందించిన గోడ ప్రతులు, కరపత్రాలను కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ బుధవారం తన ఛాంబర్లో ఆవిష్కరించారు. వివిధ శాఖల సహకారంతో తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు, నిర్వహించిన దాడులు, స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల గురించి ఆ విభాగం నిజామాబాద్ ఆంటీ నార్కోటిక్ విభాగం ఇంచార్జ్ సోమనాథం కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఇటీవలి కాలంలోనే సుమారు రూ. 42.98 కోట్ల విలువ చేసే ఆల్ప్రాజోలం నిల్వలను సీజ్ చేయడం జరిగిందని అన్నారు. అల్ప్రాజోలం విక్రేతలను పట్టుకుని పకడ్బందీ విచారణ జరపడం ద్వారా పొరుగునే ఉన్న మహారాష్ట్రలోని పలు జిల్లాలలో వాటి మూలాలు ఉన్నట్లు కనుగొని అనేక కంపెనీలపై దాడులు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా కల్తీ కల్లు తయారీ కోసం వినియోగించే అల్ప్రాజోలం నిల్వలు పెద్ద ఎత్తున పట్టుబడ్డాయని అన్నారు. యాంటీ నార్కోటిక్స్ బ్యూరో పనితీరును కలెక్టర్ అభినందిస్తూ, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ప్రజలకు ప్రాణాంతకంగా పరిణమించే అల్ప్రాజోలం, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్, గంజాయి వంటి మత్తు పదార్థాలను పూర్తిగా నిర్మూలించే దిశగా అంకితభావంతో ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు. నిరంతర దాడులు కొనసాగిస్తూనే, వీటి పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ వారిని చైతన్యపర్చాల్సిన అవసరం ఉందని అన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రభుత్వం కూడా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ అనేక చర్యలు చేపడుతోందని కలెక్టర్ గుర్తు చేశారు. ఎక్కడైనా గంజాయి, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్, అల్ప్రాజోలం వంటి వాటి రవాణా, విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే సంబంధిత శాఖల అధికారులకు సమాచారం అందించాలని, టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు కూడా ఫోన్ చేసి సమాచారం తెలియజేయవచ్చని కలెక్టర్ ప్రజలకు సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతారని అన్నారు. పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో డిపిఆర్ఓ బి. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ సంబంధమే పంచాయతీ కార్యదర్శి హత్యకు కారణం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

అక్రమ సంబంధమే పంచాయతీ కార్యదర్శి హత్యకు కారణమని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. బుధవారం ఆయన జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ హత్యకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ నెల 5న ఇంటి నుంచి వెళ్లిన చిన్న కొడప్గల్ పంచాయతీ కార్యదర్శి దారావత్ కృష్ణ తిరిగి రాలేదని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ నెల 7న చిన్న కొడప్గల్ మండల కేంద్రంలోని రెడ్డి చెరువులో కృష్ణ హత్యకు గురయ్యాడన్నారు. బాన్సువాడ డీఎస్పీ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పోలీసుల విచారణలో చిన్న కొడప్గల్ గ్రామానికి చెందిన లింగంపేట మల్కయ్య, అతని భార్య సుజాత, వారి కులస్తులు ఏరా నోళ్ళ బాలరాజు, లింగంపేట మల్కయ్య అనే నలుగురు హత్యకు కారణమని తెలియడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేసినట్లు తెలిపారు. 8 నెలల క్రితం సుజాత భర్త మల్కయ్య బతుకు దెరువు కోసం హైదరాబాద్ వెళ్లి 3 నెలల పాటు కూలి పని చేసి తిరిగి వచ్చి గ్రామంలో ఉంటున్నాడని తెలిపారు. ఇంటికి వచ్చినప్పటి నుంచి భార్య సుజాతకు పంచాయతీ కార్యదర్శి కృష్ణతో అక్రమ సంబంధం ఉందని తెలిసి ఇరువురి మధ్య గొడవలు జరిగేవన్నారు. భార్యాభర్తల కాపురం చక్కదిద్దుకోవడం కోసం కృష్ణను హత్య చేయాలని ఇద్దరు కులస్తులు సహకారంతో పథకంలో భాగంగా ఈ నెల 5న సుజాత ఫోన్ నుంచి కృష్ణకు ఫోన్ చేసి రప్పించారని తెలిపారు. పథకంలో భాగంగా నలుగురు కలిసి కత్తి, గొడ్డలి, ఇనుప రాడ్డు, రోకలితో కొట్టి హత్య చేసి రెడ్డి చెరువులో పారేశారని తెలిపారు. ఈ మేరకు నలుగురిని అరెస్టు చేసి రిమాండుకు తరలిస్తున్నామని, వారి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన కత్తి, గొడ్డలి, ఇనుప రాడ్డు, 2 మోటార్ సైకిళ్ళు, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. కేసు త్వరగా ఛేదించిన బాన్సువాడ డీఎస్పీ విఠల్ రెడ్డి, బాన్సువాడ రూరల్ సీఐ రాజేష్, ఎస్సై రాజు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## అధిష్టానికి కృతజ్ఞతలు తెలిపిన నూతన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:

నూతన పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ మాట్లాడుతూ నాపై నమ్మకంతో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వానికి, రాష్ట్ర నాయకత్వానికి హృదయ పూర్వక కృతజ్ఞతలు. ఇది నాకు పదవి అని కాకుండా పార్టీ నాపై పెట్టిన బాధ్యతగా... కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి... నాయకులు, కార్యకర్తలతో కలిసి కృషి చేస్తాను, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, అభివృద్ధి కోసం ఆహర్నిషలు కృషి చేస్తాను.

రాహుల్ గాంధీ ఆలోచనతో ఇప్పటికే రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, బీసీ కులగణన చేసి తెలంగాణ సర్కార్ దేశానికి ఆదర్శంగా నిలిచింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తాను

నాపై నమ్మకంతో టీ పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన కాంగ్రెస్ అధిష్టానంకు ధన్యవాదములు. పార్టీ బలోపేతానికి, తెలంగాణ పీసీసీ, ఎఐసీసి ఇచ్చే కార్యక్రమాలు తుచా తప్పకుండ అమలు చేయడంతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ తన వంతు కృషి చేస్తాను. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కి, తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ కి, సీఎం రేవంత్ రెడ్డి కి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, రాష్ట్ర నాయకత్వంకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపుకు ముఖ్యం గా సర్పంచ్ నుంచి మొదలుకొని ఎంపీటిసి, జడ్పిటిసి, మునిసిపల్ ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేస్తాను. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర, జాతీయ నాయకత్వం కు రుణ పడి ఉంటాను. హైదరాబాద్ ప్రాంత సమస్యల పరిష్కారం కోసం సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ ల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది. హైదరాబాద్ ప్రాంత ప్రత్యేక ప్రణాళిక ద్వారా అభివృద్ధి నిధులు తీసుకొచ్చేలా కృషి చేస్తాను అని ఉప్పల శ్రీనివాస్ గుప్తా తెలియజేశారు.

## భార్య వివాహేతర సంబంధం.. ఆత్మహత్య చేసుకున్న భర్త..

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

నువ్వు నాకు వద్దు.. చచ్చిపో అన్న భార్య.. అవమానంగా భావించి మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్న భర్త..



బోయినపల్లి మండలం తడగొండలో హరీశ్ (36)కు కరీంనగర్ జిల్లా బద్దిపెల్లి గ్రామానికి చెందిన కావేరితో 2014లో వివాహం జరగగా.. వీరికి కూతురు, కుమారుడు ఉన్నారు హరీశ్ ఉపాధి కోసం దుబాయి వెళ్లగా అతడి భార్య వివాహేతర సంబంధం పెట్టుకోగా ఈ విషయంలో ఫోన్లో భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది దీంతో ఈ నెల 8న హరీశ్ దుబాయి నుంచి తడగొండకు వచ్చిన క్రమంలో 'నువ్వు నాకు వద్దు.. చచ్చిపో.. నేను రక్షణ్ తోనే ఉంటా' అని భర్తతో తేల్చిచెప్పిన కావేరి దీంతో మనస్తాపం చెంది బయటకు వెళ్లి వస్తానని చెప్పి ఓ వ్యవసాయ బావిలో ఆత్మహత్య చేసుకున్న హరీశ్ తల్లి ఫిర్యాదు మేరకు కావేరి రక్షణ్ పై కేసు నమోదు చేసిన పోలీసులు..

## ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావును పరామర్శించిన కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్



నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి:-

ఇటీవలే అనారోగ్యానికి గురై హాస్పిటల్ లో చికిత్స పొంది కోలుకొని విశ్రాంతి తీసుకుంటున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావుని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైలా శ్రీనివాస్ రావు వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు..ఎమ్మెల్యే ఆరోగ్యం, క్షేమ, సమాచారాలు అడిగి తెలుసుకున్నారు.. త్వరగా కోలుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెన్సిల్వార్ శ్రీకాంత్ , బొడ్ల రాజు పిట్లం పాల్గొన్నారు.

## నుతనంగా ఏర్పాటు చేసినటువంటి సహస్ర ఫిల్లింగ్ స్టేషన్

### మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ




నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎల్లారెడ్డి పట్టణంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మారెడ్డీ రజిత వెంకట రామిరెడ్డి, ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ మాజీ కుడుముల సత్య నారాయణ గార్ల చేతుల మీదుగా పెట్రోల్ బంక్ ప్రారంభించడం జరిగింది .వారితోపాటు పెట్రోల్ పంపు ఓనర్ శ్రీనివాస్ నాయక్ ,మాజీ జెడ్పిటిసి సామిల్, మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడుబొండ్ల సాయిలు,తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ విద్య సాగర్,సంజీవ్ రెడ్డి,అడవి లింగాల శ్రీనివాస్ రెడ్డి,ఈశ్వర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట



నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగలక్ష్మి ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రీస్కూల్ పిల్లల్ని అంగన్వాడీ కేంద్రానికి ఆహ్వానించడం ప్రీస్కూల్ తల్లులకు గర్భవతులకు బాలింతలకు ప్రాముఖ్యతను గురించి, బాల్యంలోనే పిల్లలకు ప్రత్యక్ష అనుభవాల ద్వారా పాఠాలు నేర్పించడం పిల్లలకు ఆటపాటలతో విద్యను నేర్పించడం, ప్రతిరోజు అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహారం అందించడం , ప్రీస్కూల్ సెలబస్ గురించి అవగాహన కలిగించడం జరిగింది ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ గంగలక్ష్మి, ప్రైమరీ స్కూల్ టీచర్స్ అంగన్వా టీచర్స్ నర్మద పద్మ అరుణ ఆయాలు తల్లులు తదితరులు పాల్గొనడం జరిగింది.